


STAY UPDATED IN REAL-TIME WITH OUR WHATSAPP CHANNEL

GST NO: 36ACPPF9587L2ZM
TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం - ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి: 12 | సంచిక : 23 | పేజీలు: 12 | ఆదిలాబాద్ | వేలా: రూ.01 | మంగళవారం 25 మార్చి 2025 | ఎడిటర్: ఫైసల్ ఖాన్






మిగతా 2 లో

## ఎస్ఎల్‌బిసి టన్నెల్ వద్ద

# సహాయకచర్యలు

- సీనియర్ ఐఎఎస్‌కు పర్యవేక్షణ బాధ్యతలు
- సిఎస్‌ను ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మార్చి24( సమయజ్యోతి):

ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో జరిగిన ప్రమాద ఘటనలో సహాయక చర్యలను కొనసాగించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎస్-ఎల్‌బీసీ ప్రమాద ఘటనలో ఇప్పటి వరకు జరిగిన సహాయక చర్యల్లో పురోగతిపై సీఎం రేవంత్ సోమవారం మంత్రులు, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా టన్నెల్ వద్ద ఇప్పటివరకు చేపట్టిన చర్యలను అధికారులు సీఎంకు వివరించారు. అనంతరం అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు.

## ఆర్ఎస్ఎస్ నీడలో

# దేశీయ విద్య

న్యూఢిల్లీ,మార్చి 24( సమయజ్యోతి):

భారతీయ విద్యావ్యవస్థను రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ నాశనం చేస్తోందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు.



జంతర్ మంతర్ వద్ద ధర్నాలో రాహుల్

మిగతా 2 లో



## కాంగ్రెస్ పాలనకు

# పరాకాష్ట

- నా సస్పెండ్‌పై ఎందుకు బులెటెన్ విడుదల చేయలేదు
- జగదీశ్‌రెడ్డిని అసెంబ్లీ లోపలకు వెళ్లకుండా అడ్డుకున్న మార్షల్
- ప్రజాధనం వృథా చేస్తున్న మంత్రులు : మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

హైదరాబాద్, మార్చి24( సమయజ్యోతి):

తన సస్పెండ్‌పై ఎలాంటి బులెటిన్ విడుదల ఎందుకు విడుదల చేయలేదని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ దుర్మార్గపు పాలనకు ఇది ఒక నిదర్శనమని ఆయన ఆరోపించారు. సోమవారం ఆయన శాసనసభ సమావేశాలను ఇష్టారీతిన నిర్వహిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి ఆరోపించారు.

మిగతా 2 లో



## మహిళలకు రక్షణ కల్పించలేని

# ప్రభుత్వాలు ఎందుకు

ఎంఎంటీఎస్ ఘటన అత్యంత బాధాకరం : హరీశ్‌రావు

హైదరాబాద్,మార్చి24( సమయజ్యోతి):

మహిళలకు రక్షణ కల్పించలేని ప్రభుత్వాలు ఎందుకని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. రాష్ట్రంలో ఎక్కడో ఒకచోట మహిళలపై దాడులు, అత్యాచారాలు జరగటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. నిన్న ఎంఎంటీఎస్ రైలు యువతిపై అత్యాచారయత్నం జరగటం, యువతి రైలు నుంచి దూకడం అత్యంత విచారించతగ్గ విషయమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర రాజధానిలో ఇలాంటి దారుణాలు జరుగుతుంటే, ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం, రైల్వే సిబ్బంది ఏం చేస్తున్నట్లు? అని ప్రశ్నించారు.



## ఆచరణసాధ్యమైన

# హామీలు ఇవ్వండి

ఖజానా ఖాళీ చేస్తూ పోతే ఎలా

అసెంబ్లీలో

గళమెత్తిన అక్బరుద్దీన్

హైదరాబాద్,మార్చి24( సమయజ్యోతి):

ఆచరణసాధ్యమైన హామీలు ఇవ్వండి..ఖజానా ఖాళీ చేస్తూ పోతే ఎలా అంటూ అసెంబ్లీలో అక్బద్దీన్ గళమెత్తారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కొనసాగుతున్న వేళ, ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ సభలో తన ప్రత్యేక శైలిలో వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వాలు ఇచ్చే హామీలు, అవి అమలయ్యే విధానం, ప్రజలకు అందే ప్రయోజనాలను ఉద్దేశించి ఆయన నేరుగా ప్రభుత్వ తీరును ఉద్దేశించి విమర్శలు గుప్పించారు.

మిగతా 2 లో

## ఎల్ఆర్ఎస్ గడువు పొడిగించేది లేదు

- నెలాఖరు వరకు 25శాతం రాయితీతో అమలు
- త్వరలోనే భూముల విలువ పెంపు - మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,మార్చి24( సమయజ్యోతి):



ఎల్ఆర్ఎస్ గడువు పొడగించే ఆలోచన లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఎల్ఆర్ఎస్ పర్మిషన్ ఇప్పుడు కాకుండా ఇళ్ళు కట్టేటప్పుడు కావాలంటే అప్పుడు వందశాతం ఎల్ఆర్ఎస్ కట్టాల్సి ఉంటుందని అన్నారు. ఎల్ఆర్ఎస్‌కు ఆశించిన మేర స్పందన ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్ స్కీమ్‌పై మంత్రి పొంగులేటి కీలక వ్యాఖ్యలు చేశారు.

# పల్లెల్లో పడకేసిన పాలన

- సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్న గ్రామాలు
- పల్లెల దుస్థితిపై కేసీఆర్ మండిపాటు

హైదరాబాద్, మార్చి24( సమయజ్యోతి):



కాంగ్రెస్ పాలనలో పల్లెన్నీ పట్టించుకునే నాథుడే లేడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. కేటీఆర్. రాష్ట్ర వ్యాప్తంగా పల్లెల్లో నెలకొన్న సమస్యలపై కేటీఆర్ స్పందించారు. అమ్మ పెట్టదు.. అడుక్క తిననివ్వదు.. అన్న చందంగా కాంగ్రెస్ పాలన ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. పల్లెలు నాడు కేసీఆర్ పాలనలో ప్రగతి బాట పడితే.. నేడు 15 నెలల కాంగ్రెస్ పాలనలో అధోగతి బాట పట్టాయని ధ్వజమెత్తారు. 14 నెలలుగా సర్పంచులు లేక కేంద్రం నుంచి నిధులు ఆగిపోయాయని, రాష్ట్ర ప్రభుత్వం కూడా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. 12,754 గ్రామ పంచాయతీల్లో పాలన పడకేసిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకంతో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారిందని.. దీంతో గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఒకవైపు తాగునీరు, మరోవైపు విద్యుత్ కోతలు ప్రజలను వెంటాడుతున్నాయని అన్నారు. హరితహారం మొక్కల హాహాకారాలు.. పంచాయతీల నిర్వహణకు కార్యదర్శుల ఆపసోపాలు పాడుతున్నారని పేర్కొన్నారు. హరితహారంలో మొక్కలు నాటించి గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యం నిర్వహణ, మొక్కల సంరక్షణకు ట్రాక్టర్ల ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. వైకుంఠధామాలు, పల్లెప్రకృతి వనాల ఏర్పాటుతో దేశానికే అదర్శంగా నిలిచి అవార్డులు అందుకున్న తెలంగాణ పల్లెలు.. నేడు కాంగ్రెస్ పాలనలో నిర్లక్ష్యంతో నిధులు లేక వెల వెలబోతున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు.

## దక్షిణా గాజాలో ఇజ్రాయెల్ దాడులు.. 26 మంది మృతి

గాజా స్ట్రిప్‌పై ఇజ్రాయెల్ నిరంతరం దాడులకు తెగబడుతోంది. తాజాగా ఇజ్రాయెల్ సైన్యం (%×ంతీఖవత్రీఱ ఖతీఎం%) దక్షిణ గాజాలోని ప్రముఖ ఆస్పత్రిపై దాడి చేసింది. ఈ దాడిలో ఒకరు మరణించగా, పలువురు గాయపడ్డారు. దాడుల అనంతరం ఆస్పత్రిలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ విషయాన్ని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. అంతకంటే ముందు దక్షిణా గాజాలో ఇజ్రాయెల్ భీకర దాడులకు పాల్పడింది.



## కొండా సురేఖపై పరువు నష్టం, క్రిమినల్ కేసు సమంజసమే..!

నాంపల్లి, క్రిమినల్ కోర్టు, మార్చి 24 :

మంత్రి కొండా సురేఖపై సినీ నటుడు, నిర్మాత అక్కినేని నాగార్జున దాఖలు చేసిన పరువు నష్టం, క్రిమినల్ కేసు సమంజసమేనని నాగార్జున తరఫు న్యాయవాది అశోక్‌రెడ్డి సోమవారం కోర్టుకు వాదనలు వినిపించారు. కొండా సురేఖపై కేసు నమోదు చేస్తూ జారీ చేసిన ఉత్తర్వులపై ఆమె తరఫు న్యాయవాది గురుమీత్‌సింగ్ జిల్లా కోర్టును ఆశ్రయించారు.

2లో.



## ఎస్ఎల్‌బిసి టన్నెల్ వద్ద

# సహాయకచర్యలు

మొదటి పేజీ తరువాయి

టన్నెల్ వద్ద సహాయక చర్యల నిరంతర పర్యవేక్షణకు ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ఆదేశించారు. నిపుణుల కమిటీ సూచనలను తీసుకుంటూ కేంద్రం నుంచి అవసరమైన అనుమతులు తీసుకుని రెస్క్యూ ఆపరేషన్‌లో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న ఆయా విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలో శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ టన్నెల్ దగ్గర ఫిబ్రవరి 22వ తేదీ ఉదయం ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. రిటైనింగ్ వాల్ కడుతుండగా 14వ కిలో మీటర్ వద్ద 3 మీటర్ల మేర పైకప్పు కుంగిపోయింది.. రిటైనింగ్ వాల్ కూలి టన్నెల్‌లో రింగులు విరిగిపడడంతో.. విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ ఘటనలో 8 మంది కార్మికులు టన్నెల్‌లో చిక్కుకుపోయారు. భారీగా బురద, నీరు ఉబకడంతో పాటు–ధ్వంసమైన టన్నెల్ బోరింగ్ మిషన్ పరికరాలు రెస్క్యూ ఆపరేషన్ ఛాలెంజింగ్‌గా మారాయి. అయినప్పటికీ సహాయక బృందాలు తీవ్రంగా కృషి చేసి ఘటన స్థలం వద్దకు చేరుకున్నాయి. టన్నెల్ వద్ద దాదాపు నెల రోజులుగా సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. ఎట్టకేలకు 16వ రోజు ఓ కార్మికుడి డెడ్ బాడీని వెలికితీశాయి. మిగిలిన ఏడుగురి మృతదేహాలను బయటకు తీసేందుకు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది.

మొదటి పేజీ తరువాయి

# ఎల్ఆర్ఎస్ గడువు పొడిగించేది లేదు

ఎల్ఆర్ఎస్ స్కీమ్ గడువు మార్చ్ 31 వరకు ఉందని.. ఆలోపు చేసుకున్న వారికి 25 శాతం డిస్కౌంట్ ఇస్తున్నామని తెలిపారు. సోమవారం మీడియా ప్రతినిధులతో మంత్రి చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్వరలో భూవిలువలను పెంచబోతున్నామని తెలిపారు. త్వరలో భూ సర్వే కోసం ప్రతీ మండలానికి సర్వేయర్, డిప్యూటీ– సర్వేయర్‌ను నియమిస్తామని.. అలాగే లైసెన్డ్ సర్వేయర్‌లకు అవకాశం ఇస్తామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 6 వేల మంది లైసెన్డ్ సర్వేయర్లు ఉన్నారని వీరికి శిక్షణ ఇచ్చి అవకాశం కల్పిస్తామన్నారు. సాదాబైనామాల విషయంలో కొత్త దరఖాస్తు లను స్వీకరించమని తేల్చి చెప్పారు. పాత దరఖాస్తులలో 13 లక్షల అప్లికేషన్లను గత ప్రభుత్వం తరస్కరించిందని దరఖాస్తు తిరస్కరణకు గురైనవారు అప్పిలేట్ ఆథారిటిలో అప్పీల్ చేసుకోవచ్చుని తెలిపారు. కేంద్రం ప్రధాని అవాస్ యోజన కింద అర్బన్ ఏరియాలో 1 లక్ష 13 వేల ఇళ్లను మంజూరు చేశామని చెప్పారు. అర్బన్ ఏరియాలో కట్టే ఇళ్లకు కేంద్రం రూ.1.50 లక్షలు మాత్రమే ఇస్తుందని.. మిగతాది రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోందని తెలిపారు. రూరల్ ఏరియాకు సంబంధించి కేంద్రం ఇంకా ఎలాంటి క్లారిటీ– ఇవ్వలేదని పేర్కొన్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డితో విభేదాలు ఉన్నట్లు జరుగుతోన్న ప్రచారంపై మంత్రి పొంగులేటి స్పష్టత ఇచ్చారు. తనకు, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి మధ్య ఎలాంటి సమస్య లేదని చెప్పారు. అనిరుధ్ రెడ్డితోనే కాకుండా ఇతర ఏ ఎమ్మెల్యేతో కూడా విభేదాలు లేవని వివరణ ఇచ్చారు.

మొదటి పేజీ తరువాయి

# కాంగ్రెస్ పాలనకు పరాకాష్ట

ఈనెల 27 వరకు బడ్జెట్ అసెంబ్లీకి వచ్చారు.. అయితే సభ లోపలికి వెళ్లకుండా చీఫ్ మార్షల్ అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'నన్ను ఏ కారణంతో సస్పెండ్ చేశారు. దీనిపై ఇప్పటివరకు ఎలాంటి బులెటిన్ విడుదల చేయలేదు. సస్పెండ్ చేశారో లేదో కనీసం ఆధారాలు లేవు. బులెటిన్ ఇస్తే నేను రానని తెలిపారు. లేదంటే సభాపతిని కలుస్తానని పేర్కొన్నారు. నేను కోర్టుకు వెళ్తానన్న భయంతో బులెటిన్ ఇవ్వట్లేదని ఆరోపించారు. ఎలాంటి రాజ్యాంగ విలువలు, నిబంధనలు పాటించకుండా సమావేశాలను నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ అరాచకత్వానికి ఇది పరాకాష్ట అన్నారు. మంత్రులు జవాబివ్వలేక ప్రశ్నోత్తరాలు రద్దు చేస్తున్నారు.' అని జగదీశ్ రెడ్డి దుయ్యబట్టారు. నల్లగొండ జిల్లా మంత్రులు దావత్‌లకు కూడా ప్రభుత్వ హెలికాప్టర్లలో వెళ్తున్నారని జగదీశ్‌రెడ్డి విమర్శించారు. ఒక గంట ప్రయాణానికి కూడా హెలికాప్టర్‌లో వెళ్లడం అవసరమా అని ప్రశ్నించారు. నిన్న జాన్‌పాడ్‌లో దావత్‌కు కూడా జానారెడ్డి హెలికాప్టర్‌లో వచ్చారని చెప్పారు. అసెంబ్లీలో ప్రశ్నలకు సమాధానం చెప్పలేక క్వశ్చన్ అవర్ రద్దు చేస్తున్నారని అన్నారు. ప్రజల సమస్యలపై శాసనసభలో లేవనెత్తిన ప్రశ్నలకు జవాబు లేదని ఆరోపించారు. ఈ ప్రభుత్వ దుర్మార్గపు చర్యల వలన చనిపోయిన వారి కుటుంబాలు ఎంతో ఇబ్బందులు పడుతున్నాయని చెప్పారు.

మొదటి పేజీ తరువాయి

## కాంగ్రెస్ అగ్రనేతలతో తెలంగాణ నేతల భేటీ

### మంత్రివర్గ విస్తరణ తదితర అంశాలపై చర్చ

### సిఎం రేవంత్, భట్టి తదితరుల రాక

**న్యూఢిల్లీ,మార్చి 24( సమయజ్యోతి):**

కాంగ్రెస్ అగ్రనేతలతో సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తదితరులు భేటీ అయ్యారు. కాంగ్రెస్ ముఖ్య నేతలు ఢిల్లీలోని ఇందిరాభవన్‌లో ఆ పార్టీ అగ్రనేతలతో భేటీ అయ్యారు. ఢిల్లీకి వెళ్లిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్‌తో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ కూడా ఉన్నారు. తెలంగాణలో ప్రస్తుతం నెలకొన్న తాజా రాజకీయ పరిణామాలు, కేబినెట్ విస్తరణపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించించినట్లు సమాచారం. మరోవైపు, తెలంగాణలో అమలవుతున్న కార్యక్రమాల పైనా ఏఐసీసీ అధిష్ఠానంలోని పెద్దలతో చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు, అమలు చేసినవి, పెండింగ్‌లో ఉన్నవాటిపై ఈ భేటీలో చర్చకు వచ్చినట్లు తెలుసతోంది. కాగం÷–రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేస్తోందని వివరించినట్లు తెలుస్తోంది. ప్రధానంగా మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పదవుల పందేరంపై ఢిల్లీ పెద్దలకు వివరించినట్లు తెలుస్తోంది. ఏడాదికి పైగా ఈ అంశం పెండింగ్‌లో ఉంది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ముగిశాక ఉగాది నాటికి మంత్రివర్గ విస్తరణ పూర్తయ్యే అవకాశాలున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇప్పటికే మీనాక్షి నటరాజన్ రాష్ట్ర వ్యవహారాలను ఆకళింపుచేసుకుని పెద్దలకు నివేదిక అందించారని అంటున్నారుజ

# మహిళలకు రక్షణ కల్పించలేని ప్రభుత్వాలు ఎందుకు

ఆ కీచకుడి నుండి తనను తాను కాపాడుకోవడం కోసం రైలు నుంచి దూకి తీవ్రంగా గాయపడి, గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆ ఆడబిడ్డ దీన స్థితికి ఎవరు బాధ్యులు? ఇందిరమ్మ రాజ్యంలో మహిళల భద్రత ప్రశ్నార్థకంగా మారడం సిగ్గుచేటన్నారు. గతేడాదితో పోలిస్తే, ఈ ఏడాదిలో అత్యాచారం కేసులు 29 శాతం పెరుగుదలతో 2945 కేసులు నమోదైనట్లు సాక్షాత్తు డీజీపీ ప్రకటించారని గుర్తుచేశారు. అంటే సగటున ప్రతి నెలా 250 అత్యాచార కేసులు నమోదవుతున్న దారుణమైన పరిస్థితి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ప్రతీ రోజూ రాష్ట్రంలో మహిళలలు అత్యాచారాలు, హత్య, వేధింపులకు గురవుతుంటే ప్రభుత్వం చేతులు ముడుచుకు చూస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. మహిళలకు భద్రత కల్పించడంలో దారుణంగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలన్నారు. హెూంమంత్రిగా కూడా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో శాంతి భద్రతలు పడిపోవడానికి మీ చేతగాని పాలనే కారణమని ఆరోపించారు. ఇప్పటికైనా మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్‌చేశారు.

మొదటి పేజీ తరువాయి

# దక్షిణా గాజాలో ఇజ్రాయెల్ దాడులు.. 26 మంది మృతి

దక్షిణ గాజా ప్రాంతంలో ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో హమాస్ సీనియర్ నాయకునితో సహా 26 మంది పాలస్తీనియన్లు మృతిచెందారు. ఖాన్ యూనిస్ నగరంలోని నాసర్ ఆసుపత్రిని లక్ష్యంగా చేసుకుని తాజాగా దాడి జరిగిందని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఇటీవల వైమానిక దాడులతో ఇజ్రాయెల్ గాజాలో యుద్ధాన్ని తిరిగి ప్రారంభించింది. ఈ నేపథ్యంలో పెద్ద సంఖ్యలో మృతులు, గాయపడిన వారిని నాసర్ ఆసుపత్రికి తీసుకువచ్చారు.మరోవైపు ఇజ్రాయెల్ సైన్యం ఆసుపత్రిపై దాడిని ధృవీకరించింది. యాక్టివ్‌గా ఉన్న హమాస్ ఉగ్రవాదులపై దాడి జరిగిందని తెలిపింది. కాగా ఇజ్రాయెల్–హమాస్ యుద్ధంలో ఇప్పటివరకు 50 వేల మందికి పైగా పాలస్తీనియన్లు మరణించారని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ యుద్ధంలో ఇప్పటివరకు ఒక లక్షా 13 వేల మందికి పైగా జనం గాయపడ్డారని పేర్కొంది. కాల్పుల విరమణ ముగిసిన తర్వాత ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేసింది. ఈ దాడుల్లో 673 మంది మృతిచెందారు.మొత్తం మృతుల్లో 15,613 మంది చిన్నారులు ఉన్నారు. వీరిలో 872 మంది ఏడాది లోపు వయసు కలిగినవారు. ఇజ్రాయెల్– హమాస్ మధ్య యుద్ధం 2023 అక్టోబర్ 7న ప్రారంభమైంది.

మొదటి పేజీ తరువాయి

# ఆర్ఎస్ఎస్ నీడలో దేశీయ విద్య

ఎన్ఇపి 2020, యుజిసి ముసాయిదా నిబంధనలు, పేపర్ లీక్‌లకు వ్యతిరేకంగా ఎన్ఎస్‌యుఐ సోమవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో చేపట్టిన నిరసనలో రాహుల్‌గాంధీ పాల్గన్నారు. విద్యార్థులనుద్దేశించి రాహుల్‌గాంధీ మాట్లాడారు. మన విద్యావ్యవస్థ ఆర్ఎస్ఎస్ చేతుల్లోకి వెళితే దేశం నాశనమౌతుందని, ఉపాధి అంతరించిపోతుందని అన్నారు. ఆర్ఎస్ఎస్ నామినేట్ చేసిన అభ్యర్థులే ఇప్పుడు దేశమంతటా యూనివర్శిటీ–ల్లో వైస్ ఛాన్సలర్లుగా ఉన్నారని, ప్రస్తుతం రాష్ట్ర యూనివర్శిటీ–ల్లోనూ విసిలను ఆర్ఎస్ఎస్ నామినేట్ చేస్తోందని అన్నారు. దేశంలో ప్రస్తుతం నిరుద్యోగం అతిపెద్ద సమస్యగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని రోజుల క్రితం ప్రధాని కుంభమేళా గురించి ప్రస్తావించారు, కానీ ఉపాధి గురించి మాత్రం మాట్లాడలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశ యువతను నిరుద్యోగులుగా మార్చిందని మండిపడ్డారు. ఉపాధి గురించి మోదీ ప్రభుత్వాన్ని నిలదీయాలని విద్యార్థులకు సూచించారు. దేశంలోని సంపదనంతా అంబానీ, అదానీలకు పంచిపెడుతోందని, అన్ని ప్రభుత్వ సంస్థలను ఆర్ఎస్ఎస్‌కు అప్పగిండచం బిజెపి–ఆర్ఎస్ఎస్ మోడలన లక్ష్యమని అన్నారు. మనమందరం ఐక్యంగా వారిని తిప్పికొట్టాలని అన్నారు.

మొదటి పేజీ తరువాయి

# ఆచరణసాధ్యమైన హామీలు ఇవ్వండి

అసెంబ్లీలో ప్రసంగిస్తున్న అక్బరుద్దీన్ ఓవైసీ, హైదరాబాద్‌లో ఉన్న ఇద్దరు ఫేకులు గురించి ఒక కథను వినిపించారు. ఈ కథ ప్రభుత్వాలు చేసే వాగ్దానాలను నమ్మే పరిస్థితి ఎంత అసాధారణంగా మారిందో చెప్పారు. ప్రభుత్వాలు ప్రజలకు ఎన్నో హామీలు ఇస్తుంటాయి. అయితే, ఆ హామీలను నెరవేర్చడానికి అవసరమైన నిధులు లేవు. 'ఇది చేస్తాం, అది ఇస్తాం' అంటూ ప్రజలను విశ్వసింపజేసేలా హామీలు ఇస్తూ, ఆర్థిక భారం పెంచుకుంటే రాష్ట్ర ఖజానా ఖాళీ అయిపోతోందని ఆయన అన్నారు. కేవలం ప్రచార హామీలతో కాకుండా, నిజంగా అమలు చేయగలిగే విధంగా హామీలు ఇచ్చి, ప్రజలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నేను ఎవరినీ లక్ష్యంగా వ్యాఖ్యలు చేయడం లేదు, కానీ మధ్య తరగతి ప్రజలు నలిగిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు చాలా హామీలు ఇచ్చినా, ప్రయోజనం పొందే స్థాయిలో ప్రజలకు అందడం లేదు. ఈ వ్యాఖ్యల ద్వారా, ప్రభుత్వ విధానాలను పునఃసమీక్షించి, అసలు లబ్దిదారులకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వాలు పరిశీలనాత్మకంగా, ప్రజలకు నిజమైన ప్రయోజనం కలిగేలా నిర్ణయాలు తీసుకోవాలని ఆయన సూచించారు.

# ఇచ్చిన వాగ్దానాలు అడిగితే నిర్బంధాలా..?

### అరెస్టు చేసిన ఆశావర్కర్లను వెంటనే విడుదల చేయాలి : హరీశ్‌రావు

**హైదరాబాద్,మార్చి24( సమయజ్యోతి):**

అక్రమంగా అరెస్టు చేసిన ఆశా కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్‌చేశారు ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం వేతనాలు పెంచాలని డిమాండ్ చేయడమే వారు చేసిన నేరమా? వందల సంఖ్యలో పోలీసులను మోహరించి, బలవంతంగా వాహనాల్లో ఎక్కించి పోలీసు స్టేషన్లకు తరలించడం దుర్మార్గం అని మండిపడ్డారు. ఆశా సోదరీమణుల పట్ల ఈ ప్రభుత్వానికి ఎందుకింత నిర్బందం, ఎందుకింత నిరంకుశత్వం? ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు దక్కుతున్న గౌరవం ఇదేనా? హామీల పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మోసాన్ని 15 నెలల్లోనే అన్ని వర్గాల ప్రజలు గుర్తించారన్నారు. కాంగ్రెస్ చేసిన నయ వంచనపై ఎక్కడిక్కడ నిలదీస్తున్నారని పేర్కొన్నారు. నిలదీత నుంచి తప్పించుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగిస్తూ తప్పించుకుంటుందని ఎద్దేవా చేశారు. గొంతెత్తిన వారిని అక్రమంగా అరెస్టులు చేస్తూ, అప్రజాస్వామిక పాలన కొనసాగిస్తున్నది అని హరీశ్‌రావు తెలిపారు. అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచింది, రెండు పూర్తి స్థాయి బడ్జెట్లను ప్రవేశపెట్టింది. ఇంకా ఎన్నాళ్లు హామీలు అమలు చేయకుండా సాకులు చెబుతారు రేవంత్ రెడ్డి గారూ.. ఎన్నికల హామీ ప్రకారం, ఆశా వర్కర్ల వేతనాలను వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు.

మొదటి పేజీ తరువాయి

# కొండా సురేఖపై పరువు నష్టం, క్రిమినల్ కేసు సమంజసమే..!

సమంత–నాగచైతన్య విడాకుల అంశానికి ఎన్–కన్వెన్షన్ కూల్చివేత గురించి ఆమె చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతర కరంగా ఉన్నాయన్నారు. నాగార్జునతో పాటు యార్లగడ్డ సుప్రియ వాంగ్మూలాలతో పాటు కోర్టుకు సమర్పించిన వీడియో–పత్రికల్లో వచ్చిన క్లిప్లింగ్‌ల సాక్షాధారాల మేరకు కేసు నమోదు చేసిందన్నారు.సురేఖపై క్రిమినల్ పరువు నష్టం కేసు నమోదు చేసేందుకు ప్రజాప్రతినిధుల కోర్టుకు అర్హత లేదని ఆమె తరఫు న్యాయవాది వాదనలో అర్థంలేదన్నారు. సీఆర్పీసీ నియమ నిబంధనల ప్రకారమే కేసు నమోదు చేసినట్టు ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. ఈ కేసుకు సంబంధించి పూర్తి స్థాయి విచారణలో నిజానిజాలు బహిర్గతమువుతాయన్నారు. చట్టం ముందూ అందరూ సమానమేనని, మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నంత మాత్రాన అసభ్యకర పదజాలంతో నాగార్జున కుటుంబం పరువుకు భంగం కల్పించే విధంగా ఉన్నాయన్నారు.కేసు గురించి విచారణ చేపట్టేందుకు అవకాశం కల్పించాలని కోర్టుకు తెలిపారు. రివిజన్ పిటీషన్‌ను కొట్టివేయాలని, విచారణ కొనసాగించేందుకు వీలు కల్పించాలని న్యాయవాది కోరారు. గతేడాది అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎన్–కన్వెన్షన్ కూల్చివేతపై కొండ సురేఖ చేసిన అనుచిత వ్యాఖ్యలపై కోర్టు నమోదు చేసిన పరువు నష్టం కేసు ఉత్తర్వులో పేర్కొన్న అంశాలు సరైనవి కావని ఆమె తరఫు న్యాయవాది వాదించారు. రివిజన్ అప్పీల్‌పై ఇరువైపుల వాదనలు విన్న 1వ అదనపు జిల్లా కోర్టు జడ్జి రమాకాంత్ 8కి తీర్పును రిజర్వు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో రంజాన్ తోఫా బంద్ అయిపోయింది : హరీశ్‌రావు

తెలంగాణలో మైనారిటీల సంక్షేమం కోసం బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ ఎన్నో కార్యక్రమాలు అమలు చేశారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తెలిపారు. కానీ, ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వం 16 నెలల పాలనలో ఏం చేసిందో నాకంటే మీకే బాగా ఎక్కువ తెలుసని అన్నారు. రంజాన్ నెలలో పేద ముస్లిం సోదరుల కుటుంబాలకు కేసీఆర్ రంజాన్ తోఫా ఇచ్చేవారని.. కానీ ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వంలో రంజాన్ తోఫా బంద్ అయిపోయిందని అన్నారు.సిద్దిపేట జిల్లా గజ్వేల్ మదీనా మసీదులో జరిగిన ఇఫ్తార్ విందులో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మైనారిటీ సోదరులకు కేసీఆర్ తరఫున శుభాకాంక్షలు తెలిపారు. తాను మంత్రిగా, ఎమ్మెల్యేగా ఉన్న గత 12–13 ఏండ్లుగా ప్రతి ఏటా ఇక్కడ ఇఫ్తార్ విందులో పాల్గొంటున్నానని చెప్పారు. మీకు, నాకు మధ్య ఉన్నది విడదీయరాని బంధమని వ్యాఖ్యానించారు. మైనారిటీల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్కూళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూళ్లలో విలీనం చేస్తున్నదని హరీశ్‌రావు ఆరోపించారు. ఇప్పటివరకు ఈ స్కూళ్లకు ఉన్న మైనారిటీ గుర్తింపు లేకుండా పోయేలా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో హెూంమంత్రిగా మైనారిటీ వర్గానికి చెందిన మహమూద్ అలీని కేసీఆర్ నియమించి గౌరవం ఇచ్చారని తెలిపారు. ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇద్దరు మంత్రులను నియమించినా అందులో మైనారిటీ మంత్రి ఉన్నారని.. కానీ ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వంలో 12 మంది మంత్రులను నియమించినా అందులో ఒక్క మైనారిటీ మంత్రికి కూడా చోటు లేరని విమర్శించారు. మైనారిటీ వారు మంత్రిగా ఉండాలి కదా. ఆ ప్రజలు తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలె అని ప్రశ్నించారు.కేసీఆర్ పాలనలో ఎక్కడా గొడవలు లేవు, కానీ ఇవాళ చాలాచోట్ల గొడవలు జరుగుతున్నాయని హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ఏడాది బడ్జెట్‌లో మైనారిటీల కోసం 3 వేల కోట్లు పెట్టింది. కానీ, వెయ్యి కోట్లు మాత్రమే విడుదల చేసిందని అన్నారు. అవి కూడా ఖర్చు చేయలేదు, దీనిపై నేను అసెంబ్లీలో ప్రశ్నించానని తెలిపారు. 40 ఏండ్ల నుంచి అడుగుతున్నా ఇక్కడ మదీనా మసీదు మరమ్మత్తులు చేయలేదని.. కేసీఆర్ హయాంలోనే పనులు చేపట్టారని గుర్తుచేశారు. స్థలం సరిపోకపోతే 10 కోట్ల రూపాయలతో సేకరించమని కేసీఆర్ చెప్పారని అన్నారు. 4 కోట్ల రూపాయలతో మదీనా ఫంక్షన్ హాల్ షాదీఖానా నిర్మాణం చేపట్టారని చెప్పారు. ప్రజ్ఞాపూర్, తూప్రాన్ తో పాటు, జిల్లాలో అంతటా ఖబరస్తాన్ పనులు చేపట్టారని అన్నారు. కేసీఆర్ మంజూరు చేసిన పనులను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని.. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ పనులను తిరిగి ప్రారంభించాలని కోరారు.

# రేవంత్ రెడ్డి ఫ్లయిట్ మోడ్ ముఖ్యమంత్రి.. ఎమ్మెల్సీ కవిత ఎద్దేవా

**హైదరాబాద్ :**

రేవంత్ రెడ్డి ఫ్లయిట్ మోడ్ సీఎం అని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. గత 15 నెలల్లో 40 సార్లు ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణకు సాధించుకొచ్చింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో పాలన హైదరాబాద్ కేంద్రంగా నడుస్తోందా లేదా ఢిల్లీ కేంద్రంగా నడుస్తోందా అని నిలదీశారు. ఈ ముఖ్యమంత్రి ఏం చేయాలన్నా, ఏ నిర్ణయం తీసుకోవాలన్న ఢిల్లీకి వెళ్లి పర్మిషన్ తీసుకోవాలని అన్నారు.రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా బాన్సువాడలోని జామా మసీద్‌లో ఏర్పాటు చేసిన దావత్ ఇఫ్తార్ లో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ , బాన్సువాడ వైస్ చైర్మన్ జుబైర్ తో కలిసి ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ%% కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లును బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని తెలిపారు. మైనారిటీలకు వ్యతిరేకంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏ నిర్ణయం తీసుకున్నా కొట్లాడటానికి బీఆర్ఎస్ పార్టీ ముందుంటుందని తేల్చిచెప్పారు. మైనారిటీల అభివృద్ధి, సంక్షేమం బీఆర్ఎస్ పార్టీతో మాత్రమే సాధ్యమని స్పష్టం చేశారు.సీఎం రేవంత్ రెడ్డికి ఆ సోయి లేదు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న పదేళ్లలో ఒక్కటంటే ఒక్క మత ఘర్షణ కూడా జరగలేదని, కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 15 నెలల్లో నెలకు ఒకటి చొప్పున మత ఘర్షణలు చోటు చేసుకున్నాయని ఎమ్మెల్సీ కవిత ఆందోళన వ్యక్తం చేశారు. కానీ ముఖ్యమంత్రి ఏ ఒక్కరోజు ఈ ఘటనలపై సమీక్షించడం లేదని, జైనూర్ లో మూడు నెలలు ఇంటర్నెట్ బంద్ పెట్టారని, అక్కడ హిందూ ముస్లింల ఇండ్లను దహనం చేసినా ముఖ్యమంత్రికి వాటిపై సమీక్షించేంత తీరిక లేదని విమర్శించారు. బాధితులకు కనీసం పరిహారం ఇవ్వలేదని, బాధ్యులపై చర్యలు తీసుకోలేదని ఎండగట్టారు. "తెలంగాణ రాష్ట్రంలోని పేదలందరికి మంచి చేయాలనే సంకల్పంతో కేసీఆర్ పని చేశారు. ఆ సోయి ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేదు. ముస్లింలకు ఇచ్చే రంజాన్ తోఫాను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం బంద్ పెట్టడం దారుణం.

# పీఎం శ్రీ క్రింద 17 లక్షల విలువైన కంప్యూటర్ సామాగ్రి మంజూరు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ జడ్పి ఉన్నత పాఠశాలకు పిఎం శ్రీ క్రింద 17 లక్షల విలువైన10 డెస్క్ టాప్ కంప్యూటర్లు, ఒక ప్రింటర్, పది హెడ్ ఫోన్స్, 22కెవి ఇన్వర్టర్లు మంజూరైనట్లుగా ఎంఈఓ బట్టు రాజేశ్వర్ పేర్కొన్నారు.



# రెడ్డి సహకార పరపతి సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక

**సమయజ్యోతి ప్రతినిధి హన్మకొండ**

ఉమ్మడి వరంగల్ రెడ్డి సహకార పరపతి సంగము సర్వ సభ్య సమావేశంలో(2025-2026 ) మార్చి 24న గోపాల్ పూర్ కే జి రెడ్డి కవెన్షన్ లో జరగగా కొత్త కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులు: పోరెడ్డి గోపాల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి: గోపు రఘుపతి రెడ్డి,కోశాధికారి: బూతుకూరి శ్యాంసుందర్ రెడ్డి,సహాయ కోశాధికారి: కట్టంగూరి వంశీధర్ రెడ్డి, పల్లె దేవేందర్ రెడ్డిఉపాధ్యక్షులు: గట్టు నాగిరెడ్డి, మాసిరెడ్డి రమేష్ రెడ్డి ,నందికొండ రఘునారెడ్డి, కామిడీ సతీష్ రెడ్డి, దేవి రెడ్డి మాలకొండ రెడ్డికార్యదర్శులు: సానికొమ్ము వాసుదేవరెడ్డి, బొమ్మినేని నర్సింహారెడ్డి, పచ్చిక భగవాన్ రెడ్డి, ముదిగంటి వెంకటరెడ్డి, ఆర్. మోహన్ రెడ్డి, ఎలపాటి వెంకట్ రెడ్డిఆడిటర్స్: మంద చంద్రశేఖర్ రెడ్డి, రావుల రాజగోపాల్ రెడ్డి, మారం శ్రీరామ్ రెడ్డి గారు ఎన్నికైనారు.ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారులుగా కామిడి సతీష్ రెడ్డి మిల్కూరి విజేందర్ రెడ్డి వ్యవహరించి కొత్త కమిటీ చేత ప్రమాణ స్వీకారం చేయించారు



# కవి డా జొన్నకూటి ప్రమోద్ కి సన్మానం.

**తాళ్లపూడి, మార్చి 24**

పద్మభూషణ్ డాక్టర్ బోయి భీమన్నరచనలపై పరిశోధనా పత్రం సమర్పించిన డా జొన్న కూటి ప్రమోద్ కుమార్ శ్రీ శ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో సత్కారం అందుకున్నారు. ఆదివారం రాజమండ్రిలో ఏపి ప్రభుత్వ, భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్, భీమన్న సాహితీ నిధి ట్రస్ట్ శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో సీఈఓ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ ఆధ్వర్యంలో జరిగిన బోయి భీమన్న జాతీయ సాహిత్య సదస్సులో మహాకవి భీమన్న రచనలపై డా ప్రమోద్ సమర్పించిన "డా బోయి భీమన్న రచనల్లో సామాజిక స్పృహ" అనే పరిశోధన పత్రానికి పురస్కారం లభించడం పట్ల పలువురు ప్రమోద్ ను అభినందించారు. కార్యక్రమంలో డా బోయి భీమన్న సతీమణి హైమావతి, శ్రీ శ్రీ కళా వేదిక సి ఇ ఓ డా కత్తిమండ ప్రతాప్, జాతీయ కార్యదర్శి, ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ టి. పార్థసారధి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నరసిపల్లి హారిక, శ్రీ శ్రీ కళా వేదిక జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, జి. జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరీ భూషణం, మహిళా విభాగం అధ్యక్షురాలు చెట్టి లలిత, ఆది కవి నన్నయ విశ్వవిద్యాలయ తెలుగు సహాయ ప్రొఫెసర్ డాక్టర్ తరపట్ల సత్యనారాయణ, ఫిలాంత్రోఫీక్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ అద్దంకి రాజయోనా తదితరులు పాల్గొన్నారు.



# నేడు బాల్కొండ వార సంత వేలం పాటలు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మేజర్ పంచాయతీ పరిధిలోని వారసంత వేలం పాట తిరిగి ఈనెల 25న నిర్వహించనున్నట్లుగా పంచాయతీ కార్యదర్శి రజినీకాంత్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రోజువారి సంత 51,200 కు పిప్పర భోజన్న పేరిట ఖరారు చేయనైనది.

# ఉపాధ్యాయ వృత్తిలో ఎల్లంకి బిక్షపతి సేవలు ఎనలేనివి

**సమయజ్యోతి ప్రతినిది భూపాల్ పల్లి**

ఉపాధ్యాయ వృత్తిలో ఎల్లంకి బిక్షపతి సేవలు ఎనలేనివి అని వరంగల్ ఖమ్మం నల్గొండ జిల్లాల శాసనమండలి సభ్యులు పింగిలి శ్రీ పాల్ రెడ్డి అన్నారు రేగొండ మండలం కనిపర్తి ఉన్నత పాఠశాలలో బయాలజీ స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న ఎల్లంకి బిక్షపతి పదవీ విరమణ విరమణ సన్మాన సభ పరకాల పట్టణంలోని ఎమ్మెన్నార్ గార్డెన్స్ లో ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా పాఠశాల ఇంచార్జ ప్రధానో పాధ్యాయులు గోరంట్ల సంతోషము అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ శ్రీ పాల్ రెడ్డి మాట్లాడుతూ అన్ని వృత్తుల్లో కెల్లా ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని ఈ వృత్తిలో ఉన్న గౌరవం మరే వృత్తిలో లేదన్నారు సుదీర్ఘ కాలం పాటు వివిధ పాఠశాలల్లో అంకితభావంతో పనిచేసి ఎందరో మంది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన ఘనత బిక్షపతి గారికి దక్కుతుందని అన్నారు సంఘంలో ఎన్నో పదవులు అనుభవించి రాష్ట్ర అసోసియేటు అధ్యక్షుడిగా పని చేస్తూ ఎల్లంకి బిక్షపతి తన విజయానికి ఇదోదికంగా కృషి చేశారని తెలిపారు ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యల పరిష్కారానికి పిఆర్టియు ముందంజలో ఉంటుందని ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే పిఆర్టియు ధ్యేయం అన్నారు ఈ సందర్భంగా ఎల్లంకి బిక్షపతికి శ్రీపాల్ రెడ్డి పదవి విరమణ శు భాకాంక్షలు తెలిపారు భూపాల్ పల్లి జిల్లా విద్యాధికారీ ముద్ద మల్ల రాజేందర్ మాట్లాడుతూ విద్యారంగము లో వారి సేవలు ఎనలేనివి అన్నారు మరో అతిధి పిఆర్టియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రేగురీ సుబాకర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్ కుమారులు మాట్లాడుతూ సేవా భావమే లక్ష్యంగా పాఠశాల అభివృద్ధి కోసం విద్యార్థుల భవిష్యత్తు కోసం బిక్షపతి ఎన్నో సేవలు చేశారని వారిని స్ఫూర్తిగా తీసుకొని నేటితరం ఉపాధ్యాయులు పనిచేయ లన్నారు పిఆర్టిలో అంకిత భావం గల కార్యకర్తగా పనిచేస్తూ సంఘం బలోపేతానికి ఎనలేని కృషి చేశారని తెలిపారు ఈ పదవి వివరణ కార్యక్రమానికి ఎల్లంకి బిక్షపతి బంధు మిత్రులు ఉపాధ్యాయ మిత్రులు పెద్ద ఎత్తున హాజరై వారిని ఘనంగా సన్మానించి వారి సేవలను కొని యాడారు ఈ కార్యక్రమానికి భాజాపా నియోజక వర్గ ఇంచార్జు డా పగడాల కాళీ ప్రసాద్ రావు అవోపా రాష్ట్ర నాయకులు డా నాగబండి విద్యాసాగర్ బండి సారంగ పాణి పరకాల ఎం పి డి ఓ పెద్ది ఆంజనేయులు వొంటేరూ చంద్ర శేఖర్ న్యాయవాది ఏరు కొండ జయ శంకర్ విద్యా సాగర్ హన్మకొండ జిల్లా పిఆర్టియు జిల్లా అధ్యక్షులు మందల తిరుపతి రెడ్డి ప్రధాన కార్యదర్శి పలీత శ్రీహరి భూపాల్ పల్లి వ్యవసాయ



మార్కెట్ ఛైర్మను గౌటోజు కిష్టయ్య రేగొండ ఘోరీ కొత్తపల్లి మండల విద్యాధికారులు ప్రభాకర్ రాజు మల్హర్ మండల విద్యాధికారి లక్ష్మన్ బాబు మొగుళ్ల పల్లి గెజిటెడ్ ప్రధానో పాధ్యాయులు పింగిలి విజయ పాల్ రెడ్డి మాజీ విద్యాధికారి పగడాల ఐలయ్య సత్యనారాయణ రేగొండ పి ఆర్ టి యు మండల అధ్యక్ష కార్యదర్శులు దుస్స సదాకర్ కొమిరెడ్డి మధుకర్ రెడ్డి చిట్యాల పి ఆర్ టీ యు అధ్యక్ష కార్యదర్శులు బండి శ్రీనివాస్ సూదం సాంబ మూర్తి పిఆర్టియు నాయకులు మంత్రి లింగమూర్తి మోడెం రాజేందర్ బాబు కామిడి సతీష్ రెడ్డి కోరే భిక్షపతి డి సాంబ రెడ్డి, జయశంకర్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ పాకాల శ్రీనివాస్ రెడ్డిగారు, గోవిందు సత్యనారాయణ కలకొండ కృష్ణ మూర్తి కొమ్మిడి రామన్న మాదం శెట్టి శివ కుమార్ గొల్ల రాజ్ కుమార్ కొండ పర్తి హరి ప్రసాద్ అవోపా నాయకులు తమ్మి శెట్టి వెంకన్న సూర్య దేవర సదానందం బోయిని విజయ్ పొగాకుల రాధా కృష్ణ విజయ్ కుమార్ ఆలూరి రమేష్ గుండ రమేష్ ఎల్లంకి సతీష్ పాకాల రాజేశ్వర్ రెడ్డి తీగల జగ్గయ్య తదితరులు హాజరైనారు రేపాక కనిపర్తి గ్రామస్తులు ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున హాజరు అయినారు

# సేవా రత్న పురస్కారం అందుకున్న సత్యరాజ్ ఉపారప్

**సమయజ్యోతి గుడిహత్నూర్**

రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ స్థాపించి వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టిన ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండల వాసి సత్యరాజ్ ఉపారపు సేవా రత్న పురస్కారం వరించింది.సామాజిక సాహిత్య, సాంస్కృతిక సేవా ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో జరిగిన స్వర్ణ నంది సేవా రత్న పురస్కార ప్రాదానోత్సవ కార్యక్రమంలో రిటైర్డ్ హైకోర్టు జడ్జి తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ తొలి చైర్మన్ శ్రీ జస్టిస్ చంద్రయ్య చేతుల మీదుగా సామాజిక సేవకులు సత్యరాజ్ ఉపారపు సేవా రత్న పురస్కారం అందుకున్నారు.వివిధ రంగాలలో సేవల%శీ%దిస్తున్న వారిని ఎంపిక చేసి ఈ అవార్డు లు అందించడం జరిగింది. ఈ సందర్భంగా రెండేళ్ల క్రితం రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ ప్రారంభించి నాటి నుండి నేటి వరకు సామాజిక సేవలో నిమగ్నమై నిరు పేదలకు, విద్యార్థులకు, అవసరమైన వారికి సహాయం అందిస్తూ సామాజిక సేవలో ముందుంటున్నారు. అనేక మంది విద్యార్థులకు సరైన దశ దిశలను నిర్దేశిస్తూ వారిని చైతన్య పరుచుటకు కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలోఆయన అందించిన సామాజిక సేవా కార్యక్రమాలు విశేష కృషిని గుర్తించి... వారు ఈ పురస్కారానికి ఎంపిక



చేశారు.కార్యక్రమంలో జాతీయ వినియోగ దారుల మండలి అధ్యక్షులు మంథాడి కృష్ణ రెడ్డి,మహేందర్ రెడ్డి లయన్స్ క్లబ్ అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

# చికిత్స కోసం 40వేల ఎల్ఓసి అందజేత

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

నిజామాబాద్ రూరల్ పడకల్ గ్రామంలో చమ్మటి సత్యనారాయణ కొడుకు రుత్విక్ రాజ్ చికిత్స కోసం ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి 40వేల ఎల్ఓసిని అందజేశారు. ఆ కుటుంబీకులు, ఎమ్మెల్యే డా.భూపతి రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు ఇర్ల జితేష్, కాంగ్రెస్ మండల బీసీ నాయకుడు కొప్పుల మహిష్, నాయకులు పాల్గొన్నారు.



# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన బోథ్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఆడే గజేందర్

**సమయజ్యోతి న్యూస్ మార్చి 24 బజార్ హత్నూర్ బోథ్**

సోనాల మండలంలో ఎన్ అర్ ఈజీఎస్ నిధుల ద్వారా సోనాల లొ అదేవిధంగా గుర్రాల తండా, ఘన్పూర్ గ్రామాల యందు సిసి రోడ్ పనులను బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ ప్రారంభించడం జరిగింది అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు అని అట్టి గ్రామాల అభివృద్ధి ద్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది అని రానున్న రోజుల్లో మరిన్ని నిధులు నియోజకవర్గనికి తీసుకువచ్చి నియోజకవర్గం లోని గ్రామాలను అభివృద్ధి చేస్తామని తెలియజేసారుఈ కార్యక్రమంలో బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోడ్డు గంగా రెడ్డి సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ బత్తుల , సీనియర్ నాయకులు గాజుల పోతన్న , మాజీ ఉపసర్పంచ్ గంగారెడ్డి, అనిల్ , అమృత రావు పాటిల్ , హరి సింగ్ , శ్రీధర్ ముండే , అంకుష్, రాజేష్, కురుమే మహేందర్ , పాల శంకర్ , లింగన్న, అంకుష్, లాల్ రామ్ , తదితరులు పాల్గొన్నారు



# స్మశాన వాటికకి రోడ్డు పనులకు భూమి పూజ చేసిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్

**సమయజ్యోతి న్యూస్ మార్చి 24 బజార్ హత్నూర్**

ఇచ్చోడ మండల కేంద్రంలోని స్మశాన వాటిక కి 05 లక్షల రూపాయలతో ఎన్ అర్ ఈ జి ఎస్ నిధుల నుంచి కొబ్బరికాయ కొట్టి రోడ్డు పనులను ప్రారంభించారు ఆయన మాట్లాడుతూ ఈ ప్రజా ప్రభుత్వంలో మంత్రి సీతక్క సహాయంతో నియోజకవర్గానికి 12 కోట్ల రూపాయలతో నిధులు తెచ్చామని నియోజకవర్గంలో ప్రతి గూడెంలో రోడ్లు వేసే బాధ్యత తీసుకుంటానని అన్నారు మంత్రి సీతక్కకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఆయన వెంట మండల అధ్యక్షులు కళ్లెం నారాయణరెడ్డి ఇచ్చోడ వ్యవసాయ శాఖ అధ్యక్షులు సత్యవతి కోటేష్ ఉపాధ్యక్షులు శేషరావు మైనార్టీ సెల్ చైర్మన్ ముస్తఫా యువజన మండల అధ్యక్షులు క్రాంతి కిరణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రవీణ్ చౌలె ప్రభాకర్,ఆశన్న ,మజీద్, శివాజీ, వినాయక్, వి డి సి సభ్యులు తుమ్మల రాజేశ్వర్ రెడ్డి,సురేష్ మేస్త్రీ, తుమ్మల వేంకటరమణ రెడ్డి నాయకులు తదితరులున్నారు



సమయజ్యోతి
తెలుగు దినపత్రిక

# ధరలపై నియంత్రణ ఏదీ !

ఓ వైపు రోజురోజుకూ నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. బియ్యం ధరలను నియంత్రించే వారు లేకుండా పోయారు. చౌకబియ్యం మాత్రం 45 ఏళ్ల తరవాత కూడా రూపాయికే లభిస్తున్నాయి. అందుకే తెల్ల రేషన్ కార్డుల కోసం జనం ఎగబడుతున్నారు. తమకు కార్డు రాలేదంటే తమకు రాలేదని దరఖాస్తులు చేస్తున్నారు. దీనికితోడు సన్నబియ్యం ఉగాది నుంచి సరఫరా చేస్తామని ప్రకటించారు. ఇంకేముందు అమ్ముకునే వారికి మరింత ఆదాయం దక్కగలదు. ఇప్పటికే రేషన్ బియ్యం మాఫియా పెద్ద ఎత్తున వ్యాపారం చేస్తున్నా ...ఎక్కడా దాడులు జరడం లేదు. ఇకపోతే నిత్యావసర ధరల్లో క్రమంగా మళ్లీ వంటనూనెల ధరలు పెగుతున్నాయి. ఉల్లిపాయల ధరలు రిటైల్‌లో 30 నుంచి 50 వరకు పలుకుతున్నాయి. శక్కర, పప్పుల ధరలు కూడా సామాన్యలకు అందకుండా పోతున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్వాకం వల్ల ధరలు అదుపు కావడం లేదు. ధరలను అదుపుచేసే వ్యవస్థ తమ చేతుల్లో లేదన్న రీతిలో ప్రభుత్వాలు పాలన కొనసాగిస్తున్నాయి. గృహనిర్మాణ రంగం సామాన్యులకు అందుబాటులో లేకుండా పోయింది. దీనిని అదుపు చేసేలా స్టీల్, సిమెంట్ ఇతర గృహనిర్మాణ రంగ వస్తువుల ధరలను అదుపు చేయలేకపోతున్నారు. ప్రజలు ఎన్నికల సమయంలో ఈ అంశాలను ఎజెండా చేసుకుని నేతలను నిలదీయాల్సిన అవసరంఉంది. నేతల మాటల ప్రలోభాలకు, డబ్బులకు లొంగితే వారు మనపై స్వారీ చేస్తారని తెలిపోయింది. అందువల్ల ఉచిత పథకాలకు లొంగరాదన్న జ్ఞానాన్ని పొందడం లేదు. వారిచ్చే డబ్బులకు లొంగడంతో పాలన కూడా తమ ఇష్టానుసారంగా చేసుకుంటున్నారు. ప్రజలు ఏం కోరుకుంటున్నారో వాటిపై చర్చించడం లేదు. చట్టసభల్లో అవి చర్చకు రావడం లేదు. అన్ని పార్టీలు వ్యూహాత్మకంగా తమ ఎజెండా అంశాలపైనే చర్చిస్తున్నాయి. పార్లమెంట్ కావచ్చు, రాష్ట్రాల అసెంబ్లీలు కావచ్చు జరుగుతున్న తంతు ఇదే. ధరల నియంత్రణ ఎవరి చేతుల్లో ఉందో ప్రజలు తమ దగ్గరికి వ్చేనేతలను అడగాలి. ఎందుకు ధరలను నియంత్రించలేక పోతున్నారో ప్రశ్నించాలి. అచ్ఛేదిన్ మాటలకే పరిమతం అయ్యింది. ధరలు తరచూ పెరగడంతో సామాన్య, మధ్య తరగతి కుటుంబాలను ఆందోళన పరుస్తున్నాయి. నిజానికి ధరలు తగ్గించడమెలా..ఖర్చులు తగ్గించుకోవడమెలా అన్నది పాలకులు ఆలోచన చేయడం లేదు. తమ ఖర్చులను పైసా కూడా తగ్గించుకోకుండా విలాసాలకు అలవాటు పడ్డ పాలకులు ఉన్నంతకాలం గ్యాస్, పెట్రో ధరలు పెరుగుతూనే ఉంటాయి. ఏ మాత్రం భవిష్యత్ ఆలోచన లేని పాలకలు ప్రజలకు గుదిబండగా మారారు. ప్రజల నుంచి వసూలుల చేసిన పన్నులతో విలాసాలు చేస్తున్నారు. దర్పంగా కాలం వెళ్లదీస్తున్నారు. ముందుగా పాలకులు పెడుతున్న ఖర్చులపై చర్చ చేయాలి. మనం కడుతున్న పన్నులతో వారు విమానాలు, ఎసి కార్లలో తిరుతూ పాలన చేస్తున్నారు. విదేశాలతో పోలిస్తే మన దేశంలో పాలకుల విలాసాలు చాలా ఎక్కువ. దీనికి ప్రత్యామ్నాయ మార్గాలపై చర్చించాలి. అందుకే వ్యాపారులు ధరలు పెంచడం, పాలకలు చూసీ చూడనట్లుగా ఉండడం ..సామాన్యులపై ఇది మోయ లేని భారంగా మారింది. రోజురోజుకూ నిత్యావసర సరుకులు, వంటనూనెల ధరలు ఆకాశాన్ని అంటుతుండగా.. మరోవైపు పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరల పెరుగుదల పేదప్రజలను బతకలేని స్థితికి చేర్చింది. సామాన్యుల జీవితాలను గమనంలోకి తీసుకోకుండా కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోంది. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కరెంట్ తదితర ఛార్జీలను పెంచి నడ్డి విరుస్తున్నారు. బెంగుళూరు లాంటి నగరాల్లో మంచినీటి కటకటలను ముందే గుర్తించడం లేదు. నీటి సమస్యలు రాకుండా ఓ పదేళ్ల ప్రణాళికలు రచించడం లేదు. పెరుగుతున్న ధరలతో ప్రజల జీవితాలు దుర్భరంగా మారుతున్నాయి. దీనికితోడు జిఎస్టీ పేరుతో చేస్తున్న పన్ను వసూళు కూడా నడ్డి విరుస్తున్నాయి. ఇప్పటికే నిత్యావసర వస్తువులు, నూనె ధరలు భగ్గుమంటుండగా ప్రభుత్వాలు ప్రజా సంక్షేమంను పట్టించుకోకుండా ధరలు పెంచి పెనుభారం మోపడం తగదు. ధరల అదుపునకు చర్యలు తీసుకోవల్సిందే. ప్రభుత్వాలు తమ ఖర్చులను తగ్గించుకోవాలి. పాలకులు తమ ఖర్చులను తగ్గించుకోవాలి. దుబారాను అదుపు చేయాలి. అప్పుడే దేశంలో ధరలను అదుపు చేయగలం అని గుర్తించాలి. దీనిపై ముందుగా ఎన్నికల్లో చర్చించాలి. పాలకుల జల్సా ఖర్చులపై, వారికి ఇస్తున్న టిఎ,డిఎలపై చర్చించాలి. ఆ దమ్ము పాలకులకు,ప్రతిపక్షాలకు ఉందా లేదా అన్నది చర్చించాలి. దేశంలో గత పదేళ్ల కాలం నాటి ధరలను బేరీజు వేసుకుని చర్చ చేయాలి. స్టీల్, సిమెంట్ ధరలు కూడా అదుపు లేకుండా పోయాయి. సామాన్యులకు గృహం అన్నది ప్రభుత్వ దయాదాక్షిణ్యాలపై ఆధారపడ్డ విషయంగా మారింది. మధ్య తరగతి ప్రజలు ఇల్లు కొనుక్కునే పరిస్థితి లేకుండా చేశారు. పెరుగుతున్న నిర్మాణ రంగం వ్యవయంతో పాటు రిజిస్ట్రేషన్, జిఎస్టీ ఛార్జీలు మోత మోగిస్తున్నాయి.

# జపాన్‌లో కార్చిచ్చుల బీభత్సం..!

పశ్చిమ ప్రాంతంలో రెండు కార్చిచ్చులు బీభత్సం సృష్టిస్తున్నాయి. కార్చిచ్చులు రేపిన దావానలం కారణంగా పదుల సంఖ్యలో ఇళ్లు, వేల సంఖ్యలో చెట్లు కాలి బూడిదయ్యాయి. వందల మంది ఇళ్లను వదిలి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు.ఇవాహరి నగరంలోని ఎహిమ్ ప్రిఫెక్చర్‌లోని కొండవాలుపై ఉన్న చెట్లు.. కార్చిచ్చు కారణంగా కాలిపోతున్నాయి. హెలికాప్టర్ల ద్వారా మంటలను అదుపులోకి తెచ్చేందుకు అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా యత్నిస్తున్నారు. మరోవైపు ఒకాయమా నగరంలో ఆదివారం చెలరేగిన మంటలతో పలు ఇళ్లు కాలి బూడిదయ్యాయి.దాంతో ముందు జాగ్రత్తగా ప్రభావిత ప్రాంతాల్లోని నివాసితులను అధికారులు ఖాళీ చేయించారు. కార్చిచ్చును అదుపు చేసేందుకు రెస్క్యూ టీమ్స్, ఫైర్ ఫైటర్స్ ముమ్మరంగా ప్రయత్నిస్తున్నారు.



## ఫైలేరియా నిర్ధారణ కోసం రక్తపూతల సేకరణ

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండల కేంద్రంలోని కిసాన్ నగర్ సబ్ సెంటర్ ఆధ్వర్యంలో పోచమ్మ గల్లి, అంబేద్కర్ కాలనీ, సలిగంటి టెంపుల్ ఏరియాలో ఫైలేరియా వ్యాధిగ్రస్తుల గుర్తింపు కొరకు రక్తపూతలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ మురళి, హెచ్ఓఇ వేణుగోపాల్, సూపర్వైజర్ మేరమ్మ, లాబ్ టెక్నీషియన్ లు వీరయ్య, చిన్నయ్య, సురేష్, ఏఎన్ఎం లు సుజాత, విమల, ఆశాలు పాల్గొన్నారు.



## పేదింటి వివాహానికి ఆర్థిక సాయం

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి లింగాపూర్**

ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ మండల కేంద్రంలోని నిరుపేద రాథోడ్ అనుషా బాయి నరేందర్ దంపతుల ప్రథమ పుత్రిక నందిని కుషాల్ వివాహానికి రెహమాన్ ఫౌండేషన్ చైర్మన్ అబ్దుల్ రెహమాన్ జిలానీ సహకారంతో డా. షేక్ అబ్దుల్లింగాపూర్ మండల ఇంచార్జి జా దవిత్ కుమార్ పదివేల ఆర్థిక సాయం అందజేసి వివాహా శుభాకాంక్షలు తెలిపారు. లింగాపూర్ రెహమాన్ ఫౌండేషన్ సభ్యులు జాధవ్ కైలాష్, జాధవ్ అజేష్ కుమార్, జాధవ్ రజిత్ కుమార్, ఆడే కేతన్ నాయక్, జాధవ్ వికాస్, రాథోడ్ లఖన్, రాథోడ్ ప్రశాంత్ ఉన్నారు.



## పట్టణ ప్రజలు తాగునీటిని పొదుపుగా వాడుకోవాలి.

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి**
**అమరచింత వనపర్తి జిల్లా.**



అమరచింత పొదుపుగా వాడుకోవాలని అమరచింత మున్సిపాలిటీ కమిషనర్ రవి బాబు అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఏప్రిల్, మే, జూన్ మాసాలలో ఎండలు తీవ్రంగా ఉండటంతో భూగర్భ జలాలు అడుగంటడంతో నీటి కొరత ఏర్పడుతుంది కాబట్టి పట్టణ ప్రజలు డ్రమ్ములలో, సంపులలో,బిందెలలో నీటిని నిలువ చేసుకొని నీటిని పొదుపుగా వాడుకొవడం తో నీటి కోరతను తీర్చవచ్చని అన్నారు.

## క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా ర్యాలీ

**సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్**

ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా టీ బీ నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నుండి చేపట్టిన ఈ ర్యాలీని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. నర్సింగ్ విద్యార్థినులు, వైద్యాధికారులు, సిబ్బందితో కలిసి ఆయన ర్యాలీలో పాల్గొన్నారు. టీ. బీ అంతం మనందరి పంతం.. క్షయ వ్యాధి నిర్మూలనకు పాటుపడదాం అని నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. క్షయ వ్యాధి నిర్మూలనకు చేపడుతున్న చర్యల గురించి, వ్యాధి లక్షణాలు, పాటించాల్సిన జాగ్రత్తలు, చికిత్సా విధానం గురించి టీ బీ నియంత్రణ విభాగం అధికారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ తుకారాం, జిల్లా టీ బీ నియంత్రణ విభాగం కో ఆర్డినేటర్ రవిగౌడ్, నర్సింగ్ కళాశాలలకు చెందిన విద్యార్థినులు, వైద్య సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.




## టీబీ నియంత్రణలో అందరూ పాలు పంచుకోవాలి

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

జిల్లాలో క్షయ నియంత్రణలో అందరూ పాలు పంచుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు నిచ్చారు. ప్రపంచ టీ.బీ దినోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆవరణలో సోమవారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరై ప్రారంభించారు. ముందుగా టీబీ నియంత్రణ ప్రతిజ్ఞను ఉద్యోగుల అందరితో చేయించారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు, నర్సింగ్ కళాశాలలో నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో విజేతలకు కలెక్టర్ ప్రశంస పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. టిబి పైప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని స్పష్టం చేశారు. టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు వైద్యులు, సిబ్బంది కృషి చేయాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలు, జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి టీబీ లక్షణాలు ఉన్నవారిని గుర్తించాలని, వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించాలని పేర్కొన్నారు. టీబీ రోగుల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వైద్యం, మందులు ఇప్పించాలని కలెక్టర్ ఆదేశించారు. టీబీ రహిత గ్రామాలుగా శివంగాలపల్లె, అనంతపల్లి, రామన్నపేట, కంచర్లను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని కలెక్టర్ వెల్లడించారు. ఇందుకు కృషి చేసిన వైద్యులు, సిబ్బందిని అభినందించారు. మిగతా వైద్యులు, సిబ్బంది వీరిని ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని పిలుపు ఇచ్చారు కార్యక్రమంలో డీఎం అండ్ హెచ్ ఓ రజిత, జీజీహెచ్ సూపరింటెండెంట్ లక్ష్మీనారాయణ, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజావాణికి 82 ఫిర్యాదులు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్ బ్యూరో**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 82 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, మెప్మా పీ.డీ రాజేందర్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# కొత్తకోట సమస్యలపై ఎమ్మెల్యే కి వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి కొత్తకోట**

కొత్తకోట పట్టణం అభివృద్ధి కొరకై దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి కి కొత్తకోట పట్టణ కాంగ్రెస్ నాయకులు అభివృద్ధిపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది అని తెలియజేస్తున్నాము. కొత్తకోట ను రెవిన్యూ డివిజంగా ఏర్పాటు చేయుట గురించి. చెనిగే చెరువు కట్ట నిర్మాణం కట్ట వెడల్పు చేయుట దేవాలయం వరకు మినీ ట్యాంక్ బండ్ గా అభివృద్ధి పరచడం గురించి. మున్సిపాలిటీ భవనం నిర్మాణం చేయుట గురించి.డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసి కొత్తకోట ను విద్యాపరంగా అభివృద్ధి చేయుట గురించి. బిసి హాస్టల్ భవనం నిర్మాణం చేయుట కొరకై నిధులు మంజూరు చేయుట గురించి.గెస్ట్ హౌస్ నిర్మాణం చేయుట గురించి. టెక్కలయ్య దర్గా దగ్గర డొంగ నిర్మాణం చేపట్టి రైతులకు సహాయపడటం కొరకై. రిజిస్ట్రేషన్ ఆఫీస్ ఏర్పాటు చేయడం గురించి. కొత్తకోటలో 30 పడకల ఆసుపత్రి నుంచి 50 పడకల ఆసుపత్రిగా మార్చి డయాలసిస్ ఏర్పాటు చేయుట గురించి. ఉర్దూ మీడియం జూనియర్ కళాశాల ఏర్పాటు చేయుట గురించి. ఇతర ప్రాంతాల నుండి వచ్చే పేద విద్యార్థులకు హాస్టల్ ఏర్పాటు చేయుట గురించి. కొత్తకోటలో ఇండోర్ స్టేడియం నిర్మాణం చేయుట గురించి. కొత్తకోట పట్టణంలో అద్దెలో నడుస్తున్న అంగన్ వాడి సెంటర్ల భవనములు నిర్మాణం చేపట్టడం గురించి.మేము తమరితో విజ్ఞప్తి చేసుకున్న పనులను చేయించి కొత్తకోట మున్సిపాలిటీకి, మరియు మండల కేంద్రాన్ని అభివృద్ధి చేయగలరని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి కి వినతిపత్రం అందజేయడం జరిగింది అని తెలియజేస్తున్నాము.ఈ కార్యక్రమంలో



మార్కెట్ కమిటీ చైర్మన్ పి ప్రశాంత్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శులు ఎన్ జె బోయోజ్, పాపయ్య గారి కృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి పి జె బాబు, పట్టణ అధ్యక్షుడు మేస్త్రి శ్రీనివాసులు, మండల కాంగ్రెస్ కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, జెసిపి రాము సాగర్, మాజీ కోఆప్షన్ నెంబర్ ఎం ఏ లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పోలీసుల విధులపై అవగాహన ఎస్సై ఎస్ఎం నవీద్

**సమయజ్యోతి న్యూస్ కృష్ణ... నారాయణ పేట జిల్లా**

కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలోని కున్ని గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పాఠ్యాంశంలో భాగంగా సోమవారం ఉదయం కృష్ణ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ఈ సందర్శనలో భాగంగా కృష్ణ ఎస్సై పోలీస్ స్టేషన్లో పోలీసులు నిర్వహించే విధుల పైన అవగాహన కల్పించారు. పోలీసులు నిర్వర్తించే విధుల పైన, అత్యవసర సమయంలో డయాల్ 100 కాల్స్ పై, పోలీస్ స్టేషన్లో వైర్లెస్ కమ్యూనికేషన్ ద్వారా సమాచారం చేరవేసే విధానం, పోలీస్ స్టేషన్లో (5ఎస్ విధానం) ఆఫీస్ ఫైల్స్ క్రమబద్ధతిగా ఉంచే విధానం, జనరల్ డైరీ, ఎఫ్ఐఆర్ ఏ విధంగా నమోదు చేస్తారని, ఎలాంటి కేసులు ఎక్కువగా వస్తాయి అని, పోలీస్ పెట్రోలింగ్ శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు తీసుకుంటున్న చర్యల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే ప్రస్తుతం సైబర్ నేరాలు పెరిగిపోతున్నందున సైబర్ నేరాలు ఏ విధంగా జరుగుతున్నాయని విద్యార్థులకు వివరించారు సైబర్ నేరానికి గురైతే టోల్ ఫ్రీ నెంబర్ 1930



లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని కోరారు. విద్యార్థులు మీ ఇంటి పక్కల మీ బంధువులు స్నేహితులు సైబర్ క్రైమ్ గురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్లకు సమాచారం ఇవ్వాలని అవగాహన కల్పించారు. అలాగే బాల్య వివాహాలు, అపరిచిత వ్యక్తుల నుండి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలని, సెల్ఫోన్ అధిక వినియోగం వల్ల ఏర్పడే అనార్థాలు, బాల కార్మిక వ్యవస్థ, పోలీస్ చట్టాల పైన విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. విద్యార్థులు చిన్నతనం నుండి చదువుపై శ్రద్ధ పెట్టి బాగా చదువుకోవాలని, ఉన్నత చదువులు చదివడం వల్ల మంచి ఉద్యోగాలు వస్తాయని, తల్లిదండ్రులను బాగా చూసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు డ్రగ్స్ గంజాయి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ మద్యం కన్నా జగన్ మద్యమే అతిపెద్ద స్కామ్

**సమీప బంధువు ద్వారా 2వేల కోట్లు దుబాయ్‌కు తరలింపు**

**లోక్‌సభలో ప్రస్తావించిన ఎంపి శ్రీకృష్ణదేవరాయలు**

**న్యూఢిల్లీ,మార్చి24( సమయజ్యోతి):**

ఢిల్లీ లిక్కర్ కుంభకోణం కన్నా ఎపిలో జగన్ మద్యం కుంభకోణం అతి పెద్దదని తెలుగుదేశం ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు సంచలన ఆరోపణలు చేశారు. లిక్కర్ ఉత్పత్తికి ముందే స్కామ్ చేసిన ఘనత జగన్‌దేనని ఆరోపించారు. జగన్ తన ఆధీనంలోని సంస్థల ద్వారా మద్యం వ్యాపారాన్ని పూర్తిగా నియంత్రించి ప్రజలను మోసం చేశారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి బంధువు సునీల్ రెడ్డి ద్వారా దుబాయ్‌కు రూ. 2వేల కోట్లు మద్యం, డబ్బు తరలించారని ఎంపి సంచలన ఆరోపణలు చేశారు. జగన్ హయాంలో భారీ మద్యం కుంభకోణం జరిగిందని ఆరోపించారు.సోమవారం లోక్‌సభలో సంచలన విషయాలను లావు శ్రీకృష్ణ దేవరాయలు బయటపెట్టారు. రూ. 2,000 కోట్లు ఒక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ పేరుతో సునీల్ రెడ్డి ద్వారా దుబాయ్‌కు జగన్ మళ్లించారని ఆరోపించారు. వైసీపీ హయాంలో 26 కొత్త కంపెనీలు భారీ లాభాలను పొందాయని లావు శ్రీకృష్ణ దేవరాయలు చెప్పారు. రూ. 20,356 కోట్ల విలువైన మద్యం అమ్మకాలను గోప్యంగా నిర్వహించారని ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు అన్నారు.ప్రముఖ మద్యం బ్రాండ్లను పూర్తిగా తొలగించి, నాసిరకంగా ఉన్న కొత్త బ్రాండ్లను ప్రవేశపెట్టారని చెప్పారు. నంద్యాలలోని స్పై ఆగ్రో ఇండస్ట్రీస్ లాంటి ప్రముఖ డిస్టిలరీలను బలవంతంగా తీసుకుని, కొత్త బినామీ డిస్టిలరీలను ఏర్పాటు- చేశారని అన్నారు. తక్కువ నాణ్యత కలిగిన మద్యాన్ని ఉత్పత్తి చేయించి, వేల కోట్ల రూపాయలు అధికార పార్టీ అనుబంధ వ్యాపారస్తుల చేతికి వెళ్లేలా చేశారని ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు ఆరోపించారు

# రాష్ట్రంలో స్కీములు లేవు.. అన్నీ స్కాములే

**మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి**

**అమరావతి,మార్చి 24( సమయజ్యోతి):**

అమరావతి నుంచి హంద్రినీవా దాకా అంతా అవినీతే తాండవిస్తోందని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఏపీ ప్రభుత్వంపై సంచలన కామెంట్స్ చేశారు. రాష్ట్రంలో స్కీములు లేవని.. అన్నీ స్కాములు మాత్రమే ఉన్నాయని అన్నారు. కాంట్రాక్టు సంస్థలు రింగ్ అవుతున్నాయి, దీనివల్ల సమయం, ప్రజాధనం దుర్వినియోగం అవుతోందన్నారు. ప్రశ్నిస్తామని చెప్పిన వాళ్ళు ఎక్కడున్నారో తెలియడం లేదంటు మండిపడ్డారు. దేశంలోనే అత్యుత్తమ కాంట్రాక్టు విధానాన్ని జగన్ తీసుకొచ్చారు. జ్యూడిషియల్ ప్రివ్యూతో పాటు- రివర్స్ -టె-ండరింగ్ విధానాన్ని అమలు చేశారు. దీనిని పక్కనపెట్టి మొబిలైజేషన్ అడ్వాన్సులు ఇస్తున్నారని వెల్లడించారు.అమరావతిని ప్రభుత్వం ప్రకటించక ముందే.. ఆ ప్రాంతంలో తనకు సంబంధించిన వారితో భూములు కొనుగోలు చేయించారు. అమరావతికి భూములు ఇచ్చిన రైతులకు లబ్ధి కలగలేదు. రైతుల నుంచి ముందుగానే భూములను కొనుగోలు చేసిన వారు కుబేరులయ్యారు. 2014 ..19 వరకూ జరిగిన వ్యవస్థీకృత అవినీతి పక్రియను మళ్లీ ప్రారంభించారు. వైకుంఠపురం బ్యారేజీ పనుల అంచనాలను పెంచారు. కాంట్రాక్టర్లను అడ్డుపెట్టి ఖజానాను దోచుకునేందుకు సిద్ధమయ్యారు. -టె-ండర్ల పక్రియలో ప్రస్తుతం పారదర్శకతలేదు. వైసిపి ప్రభుత్వ హయాంలో రివర్స్. -టె-ండెరింగ్ ద్వారా వందలాది కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఆదా చేసాం. నీతి ఆయోగ్ కూడా జగన్ విధానాలను ప్రశంసించింది. అమరావతిలో ఒక కిలోమీటర్ రహదారికి 53 కోట్ల రూపాయలను ప్రస్తుత ప్రభుత్వం నిర్ణయించింది. దీనిని బట్టి ఎంత ధనం దుర్వినియోగం అవుతుందో అర్థం అవుతుంది. తనకు అనుకూలమైన వారికే కాంట్రాక్టులు అప్పగించారని కాకాని తెలిపారు.

# కడప మేయర్ అవినీతిపై విచారణ-షోకాజ్ నోటీసులు జారీచేసిన ప్రభుత్వం

**కడప, మార్చి24( సమయజ్యోతి):**

పలు ఆరోపణల నేపథ్యంలో కడప మేయర్, వైసీపీ నేత సురేశ్ బాబుపై విజిలెన్స్ విచారణ పూర్తయింది. దీంతో ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం సోమవారం షోకాజ్ నోటీసులు జారీ చేసింది.మేయర్ పదవి నుంచి ఎందుకు తొలగించకూడదో 15 రోజుల్లో సమాధానం చెప్పాలని ఆ నోటీసుల్లో మేయర్ సురేశ్ బాబుకు ప్రభుత్వం స్పష్టం చేసింది. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఈ షోకాజ్ నోటీసులపై సమాధానం చెప్పాలంటూ మేయర్ సురేష్ బాబును టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆ క్రమంలో సోమవారం విలేకర్ల సమావేశంలో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. నగరంలో మేయర్ సురేష్ బాబు తన ఇష్టా రీతిగా కాంట్రాక్ట్లు కేటాయించారనే ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా.. తన కుటుంబ సభ్యులకు సైతం కాంట్రాక్ట్లు కేటాయించినట్లు- విమర్శలు వెల్లువెత్తాయి. కార్పొరేషన్‌లో చోటు చేసుకున్న అవినీతిని స్థానిక ఎమ్మెల్యే ఎండగడుతూన్నారు. ఆ క్రమంలో మేయర్ సురేష్ బాబు వ్యవహరిస్తున్న తీరుతోపాటు- ఆయన అవినీతిని సైతం వెలుగులోకి తీసుకు వచ్చారు. . వీటిపై విజిలెన్స్ విచారణ జరపాలంటూ రాష్ట్రప్రభుత్వానికి ఎమ్మెల్యే మాధవి రెడ్డి ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంపై విజిలెన్స్ విచారణకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ విచారణలో మేయర్ అవినీతి వ్యవహారం బట్టబయిలు అంది. ఈ నేపథ్యంలో మేయర్ పదవికి ఎందుకు రాజీనామా చేయకూడదో 15 రోజుల్లో వివరణ ఇవ్వాలంటూ ప్రభుత్వం షోకాజ్ నోటీసులు జారీ చేసింది.

# బోథ్ సమస్యలపై అసెంబ్లీలో గళమెత్తిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

**సమయజ్యోతి న్యూస్ మార్చి 24 బజార్ హత్నూర్**



నేడు జరిగిన అసెంబ్లీ జీరో హావర్స్ లో బోథ్ అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూవడగండ్ల వానతో నష్టపోయిన పంటలకే కాకుండా నీరు లేక ఎండి పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించాలి బోథ్ మండల కేంద్రంలో జనరల్ డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని బోథ్ సి ఎచ్ సి సెంటర్ సివిల్ వర్క్స్ కొరకు గత ప్రభుత్వం మంజూరు చేసిన 18 కోట్ల రూపాయల టెండర్ ప్రక్రియను పూర్తి చేయాలి. నియోజకవర్గంలోని ప్రధానమైన రోడ్లకు అటవీ అను మతులు ఇవ్వాలని కొత్తగా ఏర్పడిన మండలాలు భీంపూర్, సోనాల, సిరికొండ మండలాలకు పక్క ప్రభుత్వ భవనాలతో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు మంజూరు చేయాలని అసెంబ్లీలో శాసనసభ పతి ద్వారా ప్రభుత్వాన్ని కోరారు

# గ్రామాల్లో పాదయాత్రలను విజయవంతం చేయాలి : కాంగ్రెస్ ముఖ్య శ్రేణులు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా కమ్మర్పల్లి, మోర్తాడ్, భీంగల్, ఏర్గట్ల మండలాల్లో మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో సన్నాహక కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, బాల్కొండ కాంగ్రెస్ ఇంచార్జీ ముత్యాల సునీల్ కుమార్, జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, కార్పొరేషన్ ఛైర్మన్ ఈరవత్రి అనిల్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. గత పది సం.లుగా బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తుందని రాజ్యాంగ రచయిత అంబేద్కర్, మహాత్మా గాంధీల పై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ప్రజలు ఉమ్మడిగా మరో సత్యాగ్రహాన్ని చేయాలని రాహుల్ గాంధీ పిలుపు మేరకు, జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రలు నిర్వహించాలని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేస్తుందని అన్నారు. అన్ని మండలాలు కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ 3.48 కోట్లు నిధులతో అభివృద్ధి పనులు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆర్మూర్ టౌన్**

ఆర్మూర్ నియోజకవర్గంలో ఉపాధి హామీ 3.48 కోట్లు నిధులతో అభివృద్ధి పనులు మంజూరైనట్లుగా నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి సోమవారం ప్రకటనలో తెలిపారుఆలూరు మండలంలోని రామస్వామి క్యాంపు గ్రామాన రెండు కోట్ల అభివృద్ధి పనులు, ఆర్మూర్ మండలంలోని హరిపూర్ గ్రామానికి రెండు కోట్ల పది లక్షల అభివృద్ధి పనులు, డొంకేశ్వర్ మండలంలోని గంగాసారం గ్రామానికి 50 లక్షల అభివృద్ధి పనులు, నందిపేట్ మండలంలోని జొర్పూర్ గ్రామానికి 5 లక్షలు, లక్కంపల్లి గ్రామానికి 10 లక్షలు, వెల్మల్ గ్రామానికి 15 లక్షలు, సిద్దాపూర్ గ్రామానికి 5 లక్షలు, రైతు ఫామ్ గ్రామానికి 5 లక్షలు, మల్లారం గ్రామానికి 5 లక్షలు, షాపూర్ గ్రామానికి 10 లక్షలు, వన్నెల కే గ్రామానికి15 లక్షలు, మాయాపూర్ గ్రామానికి 5 లక్షలు, మాక్లూర్ మండలానికి 53 లక్షల ఉపాధి హామీ విధులతో అభివృద్ధి పనులు మంజూరు అయ్యాయి.



# ట్రస్ట్ కేర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం...!

## దరువు అంజన్న- పేద విద్యార్థులకు సైకిల్ల పంపిణి

**కుత్బుల్లాపూర్ సమయజ్యోతి మార్చు 24:**

సామాజిక సేవే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ట్రస్ట్ కేర్ ఫౌండేషన్ కుత్బుల్లాపూర్ మండల్ గాజులరామారంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఓయూ జేఏసీ నేత కాంగ్రెస్ పార్టీ నాయకులు దరువు అంజన్న మాట్లాడుతూ స్వార్థపూరితమైన నేటి సమాజంలో ఇటువంటి ఫౌండేషన్ ఒకటి ఏర్పాటు చేసి సామాజిక సేవ చేస్తున్న ట్రస్ట్ కేర్ ఫౌండేషన్ సభ్యులను అభినందించారు, చదువుకోవాలన్న కోరిక ఉన్న వారి ఆర్థిక ఇబ్బందుల వల్ల చాలామంది విద్యార్థులు మధ్యలోనే చదువు వదిలేస్తున్నారని, గత తెరాస ప్రభుత్వం సైతం సర్కారు బడులను ప్రోత్సాహం చేయకుండా కార్పొరేట్ విద్య సంస్థలను ప్రోత్సహించడం శోచనీయమన్నారు, ఇప్పుడు ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేద విద్యార్థులకు న్యాయం జరిగేలా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఏర్పాటు చేస్తుందని అన్నారు, ట్రస్ట్ కేర్ ఫౌండేషన్ సభ్యులు ఆంజనేయులు మాట్లాడుతూ ఇలాంటి సేవలు భవిష్యత్తులో ఇంకా చేస్తామని అన్నారు, చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యను కష్టమైన ఇష్టంగా చదవాలని అన్నారు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ మాట్లాడుతూ ట్రస్ట్ కేర్ ఫౌండేషన్ వారు మా యొక్క విద్యార్థుల ప్రతిభను గుర్తించడం సంతోషం అన్నారు, అమెరికా లో ఉంటున్న గుడిపాటి హరిప్రసాద్ ఇటువంటి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయం అన్నారు, విద్యలో ముందంజలో రాణిస్తున్నరాధికా, శ్రీజ, ఐశ్వర్యలకు, సైకిళ్ళు పంపిణి చేసారు, ఈ కార్యక్రమం లో ఉపాధ్యయులు రమాదేవి,రాజశేఖర్ ట్రస్ట్ సభ్యులు ఆశలత పాల్గొన్నారు.






# జాతీయపక్షి నెమలి మాంసం అమ్మకం

### -దుప్పిమాంసం తో పాటు రెండు నెమలి కబేలాలు స్వాధీనం.

### -పోలీసులు కేసు నమోదు,పరారిలో నిందితుడు : ఎస్ఐ డి. వెంకటేశర్లు

**వేములపల్లి ( సమయజ్యోతి, 24 మార్చ్) :**

రాష్టంలో బాయిలర్ కోళ్లకు బర్డ్ ఫ్లూ వచ్చిందనే నెపంతో ఏకంగా జాతీయ పక్షి అయిన నెమలినివధించి మాంసం విక్రయిస్తున్న సంఘటన నల్లగొండ జిల్లా వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామంలో చోటుచేసుకుంది. వేములపల్లి ఎస్ఐ డి. వెంకటేశ్వర్లు తెలిపిన ప్రకారం సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మండలం లోని శెట్టిపాలెం గ్రామానికి చెందిన నిమ్మల రమేష్ అనే వ్యక్తి వన్యప్రాణి దుప్పిని వేటాడి వధించి మాంసంవాటాలువేసి విక్రయిస్తున్నాడానే నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామంలోని నిందితుడు నిమ్మల రమేష్ ఇంటిని తనిఖీ చేయగా దుప్పి మాంసం తోపాటు జాతీయ పక్షి నెమలి కి చెందిన రెండు కబేలాలు లభ్యమైనట్లు ఎస్ఐ తెలిపారు.ఈ మేరకు పుణ్య ప్రాణి రక్షణ చట్టం ప్రకారం కేసు నమోదు చేసిన పోలీసులుఎన్ని రోజులుగాజాతీయ పక్షులను వధించి నెమలి మాంసాన్ని అమ్ముతున్నాడు, ఇతనితోపాటు ఎంతమంది కి ప్రమేయం ఉంది అనే కోణంలో కేసు దర్యాప్తు చేస్తున్నారు, కాగా నిందితుడు నిమ్మల రమేష్ పరారిలో ఉన్నట్లు ఎస్ఐ తెలిపారు.



# రైతులను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

### బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేశ్

**జూలూరుపాడు మార్చి 22 సమయజ్యోతి**

తెలంగాణ రైతులను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేశ్ అన్నారుకాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో రూ.2 లక్షల వరకు ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి అధికారం చేపట్టిన తర్వాత రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేసిందని ,జూలూరుపాడు మండల కేంద్రంలో సోమవారం జరిగిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మొత్తం 65 లక్షల మంది రైతులు ఉంటే 20 లక్షల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేసి రైతులందరికి రుణమాఫీ చేసినట్టుగా ప్రభుత్వం పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు..2 లక్షల పైన ఉన్న రైతులందరూ కూడా పైన ఉన్న డబ్బులు కట్టండి వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి , మంత్రులు పదే పదే చెప్పడంతో వారి మాటలు నమ్మి చాలా మంది రైతులు రెండు లక్షల పైనున్న డబ్బులు బ్యాంకుల్లో కట్టి మరింత ఆర్థికంగా నష్టపోయారన్నారు. పహాని నకల్ తో రుణాలు తీసుకున్న రైతులకు మాఫీ కాలేదు, రైతు భరోసా వానాకాలంలో ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వలేదు, రబీలో ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు రెండు మూడు ఎకరాలకు మాత్రమే డబ్బులు రైతుల ఖాతాలో వేసి ప్రభుత్వం చేతులు దులుపుకుందని తెలిపారు.వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు ఇస్తామని చెప్పి కొద్దిమందికి మాత్రమే రూ.6 వేలు ఇచ్చారని, పంటలన్నింటికీ కూడా బోనస్ 500 రూపాయలు ఇస్తానని చెప్పి సన్న వడ్లకు మాత్రమే ఇస్తున్నారని విమర్శించారు. పంటల బీమా, రైతు బీమా అమలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ రైతులను, వ్యవసాయ కూలీలను, నిరుద్యోగులను, మహిళలను, వృద్ధులను, దివ్యాంగులను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకుడు నున్నా రమేశ్, మండల అధ్యక్షుడు సిరిపురపు ప్రసాద్, తెల్లం నరసింహారావు, భూక్య రమేశ్, భూక్య రవి, నిమ్మటూరి రామారావు, సిరిపురపు గోపాలరావు, నర్వనేని కృష్ణ పాల్గొన్నారు.



# భద్రాద్రి జిల్లా కు సీతారామ నీళ్లనియ్యారు

**జూలూరుపాడు ,మార్చి 22, సమయజ్యోతి**

> ఏజెన్సీ ప్రాంత రైతుల భూములను ఎండబెడుతూ సొంత ప్రయోజనాల కోసం నీటిని తరలించుకుపోయారు
> జిల్లా రైతుల ఆశలపై నీళ్లు చల్లిన కాంగ్రెస్ ప్రభుత్వం
> హడావుడిగా ప్రారంభం దేనికి సంకేతం?
> భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతాంగానికి న్యాయం చేయాలి.
> సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు.

మండలంలోని సీతారామ ప్రాజెక్టు పనులను సోమవారం సిపిఎం పార్టీ నాయకులు పరిశీలించారు.ఈ జిల్లాకు అన్యాయం జరిగిన తీరును ప్రత్యక్షంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతాంగానికి కళ్ళల్లో కారం కొట్టి సీతారామ ప్రాజెక్టు నీళ్లను తమ స్వార్థ ప్రయోజనాల కోసం జిల్లా మంత్రులు తమ నియోజకవర్గాల అభివృద్ధి కోసం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతాంగానికి అన్యాయం చేస్తూ సీతారామ ప్రాజెక్టు నీటిని ఖమ్మం జిల్లాకు తీసుకువెళ్లారని , దుమ్ముగూడెం ప్రాజెక్టు మొదలుకొని నేటి సీతారామ ప్రాజెక్టు దాకా ఈ జిల్లా రైతాంగానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కానీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో కానీ తీవ్రమైన అన్యాయం జరిగిందని తెలియజేశారు. ఎందుకు ఈ మాట అంటున్నామంటే ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో కొంతమంది ఈనాటి మంత్రులు ఉన్నారు నేటి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో మంత్రులుగా కొనసాగుతున్న వారు ఉన్నారు కానీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతాంగానికి ఒరిగిందేమీ లేదు తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత నాటి ముఖ్యమంత్రి పేర్లు మార్చి డిజైన్లు మార్చి సీతారామ ప్రాజెక్టుగా నామకరణం చేసి ఈ జిల్లాలోని నాలుగు లక్షల ఎకరాల భూమికి సాగునీరు అందిస్తానని చెప్పి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతాంగం దగ్గర భూసేకరణ చేసి 10 ఏళ్లుగా సాగదీస్తూ దారనితో ప్రాజెక్టు పూర్తి చేయకుండా ఉండటం ద్వారా నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తుమ్మల నాగేశ్వరరావు మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే సాగర్ ఆయకట్టు స్థిరీకరణ పేరుతో ఈ జిల్లా రైతులకు అన్యాయం చేస్తూ తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఈ జిల్లా నేలను తరలించి వెళ్తా ఉన్నారని సిపిఎం పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బృందం ఆధ్వర్యంలో నేటి ఉదయం నుండి సీతారామ ప్రాజెక్టు ప్రారంభమైన అశ్వాపురం మొదలుకొని ఈ జిల్లా ఆఖరి ప్రాంతమైనటువంటి జూలూరుపాడు వరకు పర్యటించి మాట్లాడారు. ముందుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతాంగానికి వాస్తవాలు తెలియజేసి ఈ జిల్లాలో రైతాంగానికి సాగునీరు అందించిన తరువాతనే మిగులు జలాలను మాత్రమే సాగరాయకట్టు స్థిరీకరణకు ఉపయోగించాలని ఆయన అన్నారు. అలా కాకుండా రాష్ట్ర ప్రభుత్వం సీతారామ ప్రాజెక్ట్ పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంచి అటాసంగా ఆర్భాటంగా మరి ఎందుకు ప్రారంభించవలసి వచ్చిందో తెలియదు గానీ, 2023 ఆగస్టు 15న రాష్ట్ర ముఖ్యమంత్రి అశ్వరావుపేట దగ్గర కెనాలను ప్రారంభం చేశారు. 2024 ఫిబ్రవరిలో సాగరాయకట్టు స్థిరీకరణ పేరుతో రాష్ట్ర వ్యవసాయ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభం చేశారు కానీ భూసేకరణ చేసినటువంటి రైతాంగానికి నేటికి నష్టపరిహారం ఇవ్వలేదు ఈ జిల్లాకు ఉపయోగించాల్సిన నీళ్లను ఉపయోగం లోకి తీసుకురాకుండా ఎక్కడా పిల్ల కాలువలు తీయకుండా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు జూలూరుపాడు మండలానికి అన్యాయం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టుల ప్రారంభం పేరుతో కాలయాపన చేస్తా ఉంది కానీ నూతనంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వ్యవసాయ బడ్జెట్లో ఈ ప్రాజెక్టు ఇప్పుడప్పుడే పూర్తయ్యాఅవకాశం లేదు , అనేటువంటిది అర్థమవుతా ఉందని ఆయన అన్నారు.ఏజెన్సీ ప్రాంత రైతుల భూములను ఎండబెడుతూ సొంత ప్రయోజనాల కోసం నీటిని తరలించుకుపోయాని తీవ్రంగా మండిపడ్డారు.జిల్లా రైతుల ఆశలపై కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లు చల్లిందన్నారు. ఎప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మరియు రాజీవ్ కెనాల్ ని ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతాంగానికి వాస్తవాలు తెలియజేయాలని వాస్తవాలు తెలియజేసి ఈ జిల్లా రైతాంగానికి మీరు ఇచ్చిన తర్వాతనే ఈ మండల రైతాంగానికి నీరు ఇచ్చిన తర్వాతనే మిగులు జలాలు మాత్రమే సాగరాయకట్టు తిరీకరణకు తీసుకువెళ్లాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్, అన్నవరపు కనకయ్య జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే బ్రహ్మచారి, రేపాకుల శ్రీనివాసరావు, అన్నవరపు సత్యనారాయణ, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యాస నరేష్ పార్టీ మండల కమిటీ సభ్యులు గార్లపాటి వెంకటి,గడిదేసి కనకరత్నం, రాచబంటి కోటేశ్వరరావు జల్లిక రాధాకృష్ణ శాఖ కార్యదర్శి బొల్లి లక్ష్మయ్య బోడ అభిమిత్ర దారావత్ రమేష్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.





# క్షయ వ్యాధి నివారణ అందరి భాధ్యత

### జూలూరుపాడు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వెంకటేశ్వర్లు

**జూలూరుపాడు మార్చి 24 సమయజ్యోతి**

క్షయ వ్యాధి పట్ల జాగ్రత్తలు పాటిస్తే పూర్తిగా నయం చేయవచ్చని పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం క్షయ వ్యాధి నిర్మూలనా కార్యక్రమంలో భాగంగా డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ క్షయ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. టీబీ బ్యాక్టీరియా సాధారణంగా దగ్గు, తుమ్ముల సమయంలో గాల్లోకి విడుదలయ్యే చిన్న బిందువుల ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుందన్నారు. టీబీ వ్యాధి ఉన్న వ్యక్తి దగ్గినప్పుడు, మాట్లాడినప్పుడు, తుమ్మినప్పుడు పాడినప్పుడు, నవ్వినప్పుడు, వారు టీబీ ని వ్యాప్తి చేస్తారు. తద్వారా బరువు తగ్గడం, నిరంతర దగ్గు, రాత్రిపూట చెమటలు పట్టడం విపరీతమైన జ్వరం ఉన్నట్లయితే వైద్యుల్ని సంప్రదించాల్సి ఉంటుందన్నారు. అనంతరం ప్రజలకు అవగాహన కోసం మండల కేంద్రం లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రామకృష్ణ, ఏఎన్ఎంఎస్ లు పాల్గొన్నారు.




# సగం సగం పనులతోని కాలం ఎల్లతిస్తున్న కాంట్రాక్టర్లు..

### -కంకర రోడ్లతో వాహనాదరులకు చుక్కలు.

### -కాంట్రాక్టర్ కు 10 కోట్ల బిల్లులు పెండింగ్ లో వున్నాయి : ఏఈ శ్రీనివాసరెడ్డి.

**నల్గొండ జిల్లా, నాగార్జున సాగర్ నియోజకవర్గం ( సమయజ్యోతి, 24 మార్చ్) :**

నిత్యం రద్దీగా ఉండే రోడ్లను ఆర్ అండ్ బి ప్రాజెక్టు కింద తీసుకుని వాటిని డబుల్ రోడ్డులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నది,కానీ ప్రభుత్వం చేస్తున్న దానికి కాంట్రాక్టర్లు మాత్రం ప్రభుత్వ నియమ నిబంధనలు తుంగలో తొక్కి ప్రజలను నానా విధాల ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అందులో భాగంగానే నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం లోని వెల్మగూడెం నుండి గుర్రంపోడు మండలంలోని చెపూరు ఎక్స్ రోడ్డు వరకు డబుల్ రోడ్డు విస్తరణ పనులను స్థానిక ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి గత సంవత్సరం ఆగస్టులో ప్రారంభించారు.అప్పటి నుండి ఇప్పటి వరకు స్థానిక ప్రజలు రోడ్డు పనులు నత్త నడకన సాగుతుండడంతో నరకం అనుభవిస్తున్నారు.కంకర రోడ్డుపై కనీసం నీళ్ళు కొట్టి రోలర్ తో చదును చేయకపోవడంతో దుమ్ము పడి ప్రయాణీకులు అవస్థలు పడుతున్నారు.కాంట్రాక్టర్ స్థానిక ప్రజల అవస్థలు పట్టించుకోకుండా నెలల తరబడి పనులు నత్త నడకన చేస్తుండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు.ఆరు నెలలుగా రోడ్డు పనులు ప్రారంభించి పూర్తి చేయక పోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, దుమ్ము ధూళితో నరక యాతన పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం మేలుకొని స్థానిక ప్రజాప్రతిని కోరుకున్న విధంగా రోడ్డు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా పనులు పూర్తి చేయాలని లేనియెడల స్థానిక గ్రామాల ప్రజలంతా కలిసి స్థానిక ఎమ్మెల్యే జేవిరెడ్డిని కలిసి ఈ కాంట్రాక్టర్ ని తొలగించి వేరే కాంట్రాక్టు పనులు అప్పగించాలని వినతిపత్రం అందించే యోచన లో ఉన్నట్లు సమాచారం.ఇదే విషయమే ఆర్ అండ్ బి ఏ ఈ శ్రీనివాస్ రెడ్డిని వివరణ కోరగా కాంట్రాక్టర్ కి 10 కోట్ల బిల్లులు పెండింగ్ ఉన్నాయి, కూలీలు హోలీ పండుగ సందర్భంగా సెలవులో ఉన్నారన్నారు.



# ఎలక్ట్రిక్ వాహనాలకు భారీగా ప్రోత్సాహకాలు

## విద్యుత్ ఛార్జింగ్ సెంటర్ల ఏర్పాటుపై దృష్టి

**న్యూఢిల్లీ,మార్చి24( సమయజ్యోతి):**

ప్రస్తుతం అడ్డూ అదుపు లేకుండా పెరిగిపోతున్నపెట్రోల్, డీజిల్ ధరలతో వాహనదారులకు మరింత భారంగా మారుతోంది. ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై దృష్టి సారించాల్సిన ఆగత్యం ఏర్పడింది. ఎలక్ట్రిక్ వాహనాల ఆవశ్యకత పెరిగింది. ముఖ్యంగా వాహనాల ఇంధన ధరలు పెరుగుతున్న నేపథ్యంలో పలు వాహనాల తయారీ కంపెనీలు ఎలక్ట్రిక్ వాహనాలను అందుబాటులోకి తీసుకువస్తున్నాయి. దీంతో వాహనదారులు కూడా ఎలక్ట్రిక్ వాహనాల వైపు మొగ్గు చూపుతున్నారు. తయారీదారులను ప్రోత్సాహించాని కేంద్రం కూడా ఆలోచిస్తోంది. రిజిస్ట్రేషన్ ఛార్జీలను గణనీయంగా తగ్గిస్తున్నాయి. ఇది అమల్లోకి వస్తే రానున్న రెండు మూడేళ్లలో ఈ తరహా వాహనాలకు గిరాకీ పెరగ గనుంది. కేంద్ర ప్రభుత్వం కాలుష్యానికి కారణమవుతున్న పెట్రోల్, డీజిల్ వాహనాలను తగ్గించి కేవలం ఎలక్ట్రిక్ వాహనాలనే నడపాలని భావిస్తోంది. ఇందుకోసం ఓ భారీ ప్రణాళిక సైతం రచించింది. ఇప్పటికే చాలా మంది పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతుండటంతో ఎలక్ట్రిక్ వాహనాలను కొనుగోలు చేస్తున్నారు. ముందుగా ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు అందుబాటులోకి రాగా, కార్లు కూడా వచ్చేస్తున్నాయి. ఇక రానున్న రోజుల్లో ఎలక్ట్రిక్ వాహనాలు ధరలు తగ్గనున్నాయని కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. అలాగే ఛార్జింగ్ స్టేషన్లు కూడా అధిక మొత్తంలో ఏర్పాటు అయ్యేందుకు అనుమతులు కూడా మంజూరు చేసినట్లు తెలిపారు. వచ్చే రెండేళ్లలో పెట్రోల్, డీజిల్ వాహనాలకు సమానంగా ఎలక్ట్రిక్ వాహనాల ధరలు ఉంటాయని పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోళ్లు పెద్దగా లేవు. ధరల విషయంలో పలు డిస్కౌంట్లు, ఆఫర్లు చేస్తోంది ప్రభుత్వం. భారత్‌లో భారీ మొత్తంలో ఎలక్ట్రిక్ వాహనాలను తీసుకువచ్చేందుకు అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నాయి. దీంతో వాహనాల ధరలు దిగి వస్తాయని మంత్రి తెలిపారు. ఇక ఎలక్ట్రిక్ వాహనాలు అందుబాటులోకి వస్తుండటంతో ఛార్జింగ్ స్టేషన్లు కూడా భారీగా ఏర్పాటు కానున్నాయి. ఫేమ్ ఇండియా స్కీమ్ ఫేస్ 2 కింద 16 జాతీయ రహదారులు, 9 ఎక్స్‌ప్రెస్‌వేలపై 1576 ఎలక్ట్రిక్ ఛార్జింగ్ స్టేషన్‌లను మంజూరు చేసింది కేంద్ర మంత్రిత్వశాఖ. జాతీయ రహదారుల వెంట ఇరు వైపులా ప్రతి 25 కిలోమీటర్ల దూరంలో ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటు కానుంది. అలాగే హేవీ డ్యూటీ వెహికిల్స్ కోసం జాతీయ రహదారులపై ప్రతి 100 కి.మీలకు ఇరు ఒక ఛార్జింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తోంది. వీటిలో 266 ఎలక్ట్రిక్ ఛార్జింగ్ స్టేషన్లను ఏపీలోని రహదారులపై, తెలంగాణలో 138 స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నట్టు భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ గతంలోనే ప్రకటించింది. ఇందులో భాగంగా 25 రాష్ట్రాల్లో, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 68 నగరాలలో 2,877 ఛార్జింగ్ స్టేషన్‌లు మంజూరు చేసింది. ఇవి పక్కాగా అమలు చేస్తే ఇంధనల ధరలపై పెట్టుబడులు పెట్టాల్సిన ఆగత్యం ఉండదు. అలాగే ధరల భయం కూడా ఉండదు.

# ఉత్తర తెలంగాణలో ఎండల తీవ్రత

## అడుగంటుతున్న భూగర్భ జలాలు-వడగళ్ల వానలతో స్వల్ప ఊరట

**ఆదిలాబాద్,మార్చి23( సమయజ్యోతి):**



ఎండల తీవ్రత పెరుగుతుండటంతో... ఉత్తర తెలంగాణ ప్రాంత వాసులు ఎండలకు భయపడుతున్నారు. పలు ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో ప్రజలు వడదెబ్బ తగలకుండా అప్రమత్తంగా ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరిస్తున్నారు. ఇటీవల పలు ప్రాంతాల్లో వడగళ్ల వానలతో కొంత ఉపశమనం దక్కింది. వడగమరోవైపు ఎండలు మండుతుండడంతో భూగర్భ జలాలు ఆవిరవుతున్నాయి. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో గతేడాది సమృద్ధిగా వర్షాలు కురవడం, కాళేశ్వరం జలాలతో మిడ్ మానేరు ప్రాజెక్ట్, అనంతగిరి ప్రాజెక్ట్‌లోకి నీటిని ఎత్తిపోయడం వంటివాటితో జలకళను సంతరించుకున్నాయి. వీటితోపాటు చెరువుల్లోకి నీరు చేరింది. ఎటుచూసినా నీటి సవ్వడితో రైతులు సంబరపడ్డారు. ఈసారి ఏప్రిల్, మేలో తీవ్రం కావాల్సిన ఎండల ప్రతాపం మార్చి ప్రారంభంలోనే మొదలు కావడంతో భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయి. మరోవైపు కరీంనగర్ జిల్లాలోని శ్రీరాజరాజేశ్వర మిడ్ మానేరు ప్రాజెక్ట్, అన్నపూర్ణ ప్రాజెక్ట్‌లో కూడా నీటి మట్టం తగ్గింది. చెరువులు, కుంటల్లోనూ నీటి మట్టాలు తగ్గడంతో పాటు జిల్లాలో కొన్ని చోట్ల బోరు బావుల్లో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. దీంతో కొన్ని చోట్ల రైతులు పంటలు రక్షించుకోవడానికి ట్యాంకర్ల ద్వారా నీటిని పోస్తున్నారు.. ఎండల తీవ్రత పెరగకముందే భూగర్భ జలాలు తగ్గుతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే పలుచోట్ల రైతులు ట్యాంకర్ల ద్వారా నీటిని పోస్తూ పొలాలను కాపాడుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. మొక్కజొన్న, వరి ఇతర పంటలకు నీరు అందక, ఎండ తీవ్రతకు పంటలు వాడిపోతున్నాయి. ఎండలు ముదిరితే పంటల పరిస్థితి ఎలా ఉంటుందోననే రైతులు ఆందోళన చెందుతున్నారు. పంటలకు నీటి అవసరం పెరుగుతున్న క్రమంలో భూగర్భ జలాలు తగ్గడం ఆందోళన కలిగిస్తోంది.

# ఆధార్ అడ్రస్ మారితే అన్నింట్లోనూ మార్పు

## డిజిలాకర్‌లో మార్పులపై కేంద్రం ఆలోచన

**న్యూఢిల్లీ,మార్చి24( సమయజ్యోతి):**

ఆధార్‌లో చిరునామాను మారిస్తే అన్ని పత్రాల్లోనూ ఆటోమేటిక్‌గా మారిపోయే వెసులుబాటును కేంద్రం అందుబాటులోకి తీసుకువచ్చే ఆలోచనలో ఉంది. ఇందుకు అనుగుణంగా డిజిలాకర్‌లో మార్పులకు శ్రీకారం చుట్టబోతోంది. ఇది అందుబాటులోకి వస్తే ఒక్క ఆధార్‌లో మార్చుకుంటే సరిపోతుందని చెబుతున్నారు. మారిన చిరునామాను ఆధార్‌లో అప్‌డేట్ చేస్తే సరిపోతుంది. దీంతో పాన్‌కార్డు, ఆర్‌సీ, డ్రైవింగ్ లైసెన్స్, బీమా పత్రాలు, ధ్రువీకరణ పత్రాలు వంటి అన్ని పత్రాల్లోనూ చిరునామా దానంతట అదే మారేలా డిజిలాకర్‌ను సులభతరం చేసేందుకు యుఐడిఎఐ యత్నిస్తోంది. ఆయా ప్రభుత్వ విభాగాల సహకారంతో దీన్ని సాకారం చేయనుంది. ఆధార్ కార్డులో చిరునామా మారితే డిజిలాకర్‌లో స్టోర్ అయిన డ్రైవింగ్ లైసెన్స్‌లోనూ చిరునామా మారేలా ఇప్పటికే కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖతో చర్చలు ఆరంభించింది. ఆదాయ పన్ను శాఖ సహకారంతో పాన్ కార్డులోనూ ఇలాంటి మార్పులకు వీలు కల్పించటంపై దృష్టి సారించింది. ప్రస్తుతం ఆధార్‌కార్డులో చిరునామా మారితే మిగతా పత్రాల్లో వివరాలను విడివిడిగా అప్‌డేట్ చేసుకోవాల్సి వస్తోంది. ఉదాహరణకు- డ్రైవింగ్ లైసెన్స్‌లో చిరునామాను మార్చుకోవాలంటే కేంద్రీకృత పోర్టల్‌లో విడిగా ఆన్‌లైన్‌లో దరఖాస్తును నింపి, రవాణా శాఖ కార్యాలయ అధికారులకు సమర్పించాల్సి వుంటుంది. అయితే ఈ కొత్త విధానం అందుబాటులోకి వస్తే ఇటువంటి ఇబ్బందులు వుండవని యుఐడిఎఐ వెల్లడిస్తోంది. దీంతో అన్ని పత్రాల్లోనూ మార్చేందుకు వేర్వేరు కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం తప్పుతుంది.

# తిరుమలలో నేడు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

## విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు చేసిన టిటిడి

**తిరుమల,మార్చి24( సమయజ్యోతి):**

తిరుమల శ్రీవారి ఆలయంలో మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిస్తారు. పర్వదినాలు, ఉత్సవలకు ముందు వచ్చే మంగళవారం నాడు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోది. ఈ క్రమంలో ఉగాదికి ముందు మంగళవారం నాడు ఆలయశుద్ధ ఇచేపడతారు. సుగంధ ద్రవ్యాలతో స్వామి ఆలయాన్ని శుభ్రం చేస్తారు. స్వామివారి ఆలయంలో ఈ నెల 30న ఉగాది ఆస్థానాన్ని నిర్వహిస్తారు. దీనిని పురస్కరించుకుని మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించబోతున్నారు. మంగళవారంఉదయం 6 నుంచి11 గంటల వరకు ఆనంద నిలయం, బంగారు వాకిలి, ఆలయం లోపల ఉప ఆలయాలు, ఆలయ ప్రాంగణం, పోటు, గోడలు, పైకప్పు, పూజా సామగ్రి, సుగంధ ద్రవ్యాలు తదితరాలను నీటితో శుద్ధి చేస్తారు. శుద్ధి అనంతరం భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. ఇందులో ఆలయ అధికారులు, పూజారులు పాల్గొంటారు. కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కారణంగా 25న మంగళవారం వీఐపీ బ్రేక్ దర్శనాలు, అష్టదళ పాదపద్మారాధన సేవను టిటిడి రద్దు చేసింది. 24న ప్రొటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించబోమని తెలియచేసింది. ఆలయశుద్ధి తరవాతనే భక్తుకు దర్శనం కల్పిస్తారు. ఈ మేరకు టిటిడి వెల్లడించింది.

# ఎస్సారెస్పీ స్థిరీకరణతో పంటలకు భరోసా

## ఆ దిశగా చర్యలు అవసరమన్న ఎమ్మెల్యే

**నిజామాబాద్,మార్చి24( సమయజ్యోతి):**

శ్రీరాంసాగర్ స్థిరీకరణతో రైతులకు మేలు జరుగనుందని మాజీమంత్రి బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి తెలిపారు. దీంతో ఆయకట్టు పెరగడంతో పాటు అనుకున్న పంటలు వేసుకునే వెసలుబాటు రానుందన్నారు. గతంలో కెసిఆర్ ప్రభుత్వం ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు అనేక చర్యలు తీసుకున్నదని అన్నారు.గత ప్రభుత్వాలు ప్రాజెక్టులు నిర్మించక పోవడంతోనే రైతులు ఆత్మహత్య లు చేసుకున్నారని, ఆ పాపం వారిదేనన్నారు. ఆనాడు అక్రమంగా పులిచింతల, పోతిరెడ్డిపాడు లాంటి ప్రాజెక్టులను కట్టి ఆంధ్రాకు అక్రమంగా నీళ్లు తరలిస్తుంటే మీ పౌరుషం ఏమైందని నిలదీశారు. తెలంగాణ ప్రాజెక్టులను పండబెట్టి ఆంధ్ర ప్రాజెక్టులను కడుతున్నప్పుడు ఎక్కడ పోయింది ఈ ఆవేశం అని ప్రశ్నించారు. తెలంగాణలో పెట్టాల్సిన విద్యుత్ ప్రాజెక్టులను విజయవాడ, కడపల్లో పెడుతున్నప్పుడు ఎందుకు మూగబోయింది నిలదీశారు. పాలకులను ఆనాడే నిలదీసి ఉంటే ఇప్పటికే మన ప్రాజెక్టులు పూర్తయ్యేవన్నారు. అరవై ఏండ్లలో సాధించని ఎన్నో విజయాలు నాటి సిఎం కెసిఆర్ సాధించారన్నారు. చిల్లర రాజకీయ విమర్శలు ప్రజలు కోరుకోవడం లేదని, కాంగ్రెస్ పాలకులు హుందాగా వ్యవహరించాలని అన్నారు. కాంగ్రెస్ పాలనపట్ల ప్రజల్లో భ్రమలు తొలిగాయని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ఇప్పుడు మాజీ సిఎం కేసీఆర్ పాలన గుర్తొస్తున్నదని అన్నారు. పదేళ్లపాటు బిఆర్‌ఎస్ పాలనలో తెలంగాణ అభివృద్ధికి కెసిఆర్ పాటుపడ్డారని, 16 నెలలుగా ప్రతిపక్ష పాత్రలో కాంగ్రెస్ ప్రభుత్వానికి హెచ్చరికలు చేస్తున్నా మార్పు కనిపించడం లేదన్నారు. భాజపా, కాంగ్రెస్ పార్టీలు దొందూ దొందేనని విమర్శించారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలని మోదీ, ఆరు గ్యారంటీలు, 420 హామీలతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేశాయని వేముల ఆరోపించారు. రాష్ట్రంలో ఇప్పుడు ఎవరిని అడిగినా కేసీఆర్ సీఎంగా ఉంటే బాగుండేదని అంటున్నారని చెప్పారు. వచ్చే నెలలో వరంగల్‌లో నిర్వహించే పార్టీ రజతోత్సవ సభ విజయవంత్ కోసం బిఆర్‌ఎస్ కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు.

# కత్తులు నూరుతున్న పార్టీలు

## పరస్పర విమర్శలతో వేడెక్కిన తెలంగాణ

**హైదరాబాద్,మార్చి24( సమయజ్యోతి):**

తెలంగాణలో టీఆర్‌ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు దూకుడుగా తమ రాజకీయాలకు పదును పెడుతున్నాయి. ఎవరికి వారు పరస్పర విమర్శలతో వ్యూహ రచనలకు పూను కుంటున్నారు. ప్రత్యర్థులకు ఆలోచనలకు అందకుండా వ్యూహాలు రచించేస్తున్నారు. బిఆర్‌ఎస్ లక్ష్యంగా బిజెపి, కాంగ్రెస్ విమర్శలకు దిగుతున్నారు. గతంలో పదేళ్ల బిఆర్‌ఎస్ పాలనా పాపాలను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ముఖ్యంగా సిఎం రేవంత్ రెడ్డి పాలనాతీరుపై ప్రజల్లో చర్చ చేస్తున్నారు. ఆయన పట్ల ప్రజల్లో ఆరాధనా భావం పోయిందని, అసలు రంగు బయటపడుతోందని బిఆర్‌ఎస్, బిజెపలు విమర్శకు పదను పెడుతున్నాయి. ఆరు గ్యారెంటీలు మాయమయ్యాయని, ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని ఎదురుదాడి చేస్తున్నాయి. ఏదైనా చేయగలడన్న నమ్మకం ఇప్పుడు కెసిఆర్‌పై బలపడిందని బిఆర్‌ఎస్ చెబుతోంది. మరోవైపు పాలనా వైఫల్యాలను కూడా ఎండగడుతున్నది. మరోవైపు రానున్న రోజుల్లో కెసిఆర్ వ్యూహం ఎలా ఉంటుందో చెప్పడం కష్టం. ప్రజల్లో ఆదరణ కోల్పోవడంతో ఆ పార్టీకి గడ్డుపరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే బిజెపి, కాంగ్రెస్ లక్ష్యంగా కెటిఆర్ విమర్శలకు దిగుతున్నారు. డీలిమిటేషన్ పై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. స్థానిక ఎన్నికల్లో గెలవడం ఈ మూడు పార్టీలకు అవసరం. అందుకే ఆచితూచి అడుగులు వేస్తున్నారు. బీజేపీ నేతలు సైతం తమ సర్వే ఫలితాల్లో పార్టీ ఏ చోట బలహీనంగా ఉంది.. ప్రజలు దృష్టిని ఆకర్షించేందుకు వేయాల్సిన ఎత్తుగడలేంటని కసరత్తు మొదలెట్టారు. మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో బిఆర్‌ఎస్‌కు ప్రత్యమ్నాయంగా నిలిచింది. సిఎంగా బాధ్యతలు చేపట్టాక అందరినీ కలుపుకోని వెళ్తున్న రేవంత్ రెడ్డికి అంతర్గత సమస్యలు చికాకు పెడుతున్నాయి. కాంగ్రెస్‌పై ప్రజల్లో నమ్మకం సడలుతోంది. అందుకు స్థానిక ఎన్నికల కోసం బిసి రిజర్వేషన్లు, కులగణన, వంటి అంశాలను అన్ని పార్టీలు బలంగా చటుతున్నాయి. ఎన్నికల నాటికి సిద్ధమయ్యేందుకు అన్ని పార్టీలు వ్యూహాలు పన్నుతున్నాయి.

# డ్రెయిన్ల ఆధునీకరణ పనులు చేపట్టాలి

## ఎండాకాలంలోనే పూర్తి చేయాలన్న రైతులు

**ఏలూరు,మార్చి24( సమయజ్యోతి):**

డ్రెయిన్ల ఆధునీకరణలో ఏ ప్రభుత్వం కూడా గట్టి చర్యలు తీసుకోవడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. వీటిలో తూడు పెరగడం వల్ల నీటి సరఫరా ఆగిపోతోందని అన్నారు. ఆచంట నియోజకవర్గంలోని ఆచంట, పోడూరు, పెనుగొండ మండలాల పరిధిలో నక్కల డ్రెయిన్ విస్తరించి ఉండడంతో వర్షాకాలం వచ్చిందంటే రైతులకు కంటిమీద కునుకు ఉండడం లేదు. డ్రెయిన్ ఆధునికీకరించిన అనతికాలంలోనే ఆక్రమణలు, పూడుకతో పరిస్థితి మరలా మొదటికి వచ్చింది. ఈ నేపథ్యంలో కొద్దిపాటి వర్షం వచ్చిందంటే సమీపంలోని పంట పొలాలు ముంపుబారిన పడడం ఆనవాయితీగా మారింది. ఈ ఒక్క డ్రెయిన్ పరిధిలో మూడు మండలాల్లో సుమారు 25 వేల ఎకరాల పంట భూములు ముంపుబారిన పడే ప్రమాదం ఉంది. కొరాలపర్రు, తాడేరు, వల్లూరు డ్రెయిన్ పరిధిలో మరో 10 వేల ఎకరాలకు ప్రమాదం పొంచి ఉంది. అనేక గ్రామాల్లో డ్రెయిన్‌లో పలుచోట్ల గుర్రపుడెక్క విపరీతంగా పెరిగిపోయింది. పెనుమంచిలి, ఆచంట, వల్లూరు వంతెన వద్ద ఇదే రీతిలో ఎగువ నుంచి వచ్చిన చెత్తా చెదారం భారీగా రాడడంతో నీరు కిందకు వెళ్లే మార్గం లేక పంట పొలాలను ముంచెత్తుతోంది. ప్రస్తుతం ఇదే పరిస్థితి తలెత్తడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వచ్చే రెండు నెలల్లో వర్షాలు అధికంగా కురిసే అవకాశం ఉండడంతో రైతుల్లో ఆందోళన మరింత పెరిగింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రెయిన్‌లో గుర్రపుడెక్క తొలగించాలని మండల రైతులు కోరుతున్నారు. నీరు లేకుండా నారుమడులు ఏ విధంగా వేయాలంటూ రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆచంట, వేమవరం, వల్లూరు, పెనుమంచిలి పరిసరాల శివారు భూములకు పంట కాలువ గుర్రపుడెక్కతో పూడుకుపోవడంతో నీరు ఆలస్యంగా అందింది.

# వడగళ్ల రైతులను ఆదుకోవాలి

## నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలి

### మక్క కంకులు, మామిడి పిందెలతో బిజెపి ఆందోళన

**హైదరాబాద్,మార్చి24( సమయజ్యోతి):**

అసెంబ్లీకి బిజెపి సభ్యులు మక్క, జొన్న కంకులతో ర్యాలీగా వచ్చారు. రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అకాలవర్షాలతో నష్టపోయని రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలోని పలు జిల్లాలో కురిసిన అకాల వర్షాలకు భారీగా పంట నష్టం వాటిల్లిందని, రైతులకు పరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా వడగండ్లు ,ఈదురు గాలుల కారణంగా వరి, మామిడి, మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోయారు. అకాల వర్షాల, వడగండ్ల కారణంగా కరీంనగర్, నిజామాబాద్ నష్టం వాట్టిందని ఆరోపించారు. అయితే వరి, మక్క కంకులతో రావడాన్ని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో బిజెపి సభ్యులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ముఖ్యంగా వరి, మక్కజొన్న పంటలు నేలకొరిగాయి. పంట చేతికొచ్చే సమయంలో కురిసిన అకాల వర్షాలు అన్నదాతకు తీరని నష్టాన్ని మిగిల్చాయి. ఇటీవల కురిసిన వడగండ్ల వానతో పంటలు దెబ్బ తిన్నాయి. వారం, పది రోజుల్లో కోతకొచ్చే పైర్లు నేలవాలాయి. మక్కజొన్నతో పాటు మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారు. సాగునీటి కష్టాలను అధిగమించి పంటలను కాపాడుకున్న రైతులను అకాల వర్షాలు తీవ్రంగా దెబ్బ కొట్టాయి. చేతికొచ్చిన పంట ఎటూ కాకుండా పోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షాలు...వడగండ్లు, ఈదురుగాలుల వంటి ప్రకృతి వైపరిత్యం రైతన్నలకు గుండెకోతను మిగిల్చింది. గత రెండు రోజులుగా ఈదురుగాలులు, అకాల వర్షాలు, వడగళ్ల వానలకు అనేక జిల్లాల్లో విపరీతంగా పంట నష్టం వాటిల్లింది. గ్రామీణ ప్రాంతాల్లో ఈదురుగాలులకు విద్యుత్ లైన్లు నేతలకొరిగాయి. మరికొద్ది రోజుల్లో కోతలకు వచ్చే వరిపంట దెబ్బతింది. మామిడి పిందెలు,కాయలు నేలరాలాయి. మొక్కజొన్న, కర్బూజ పంటలకు నష్టం వాటిల్లినట్లు- తెలిపారు. జిల్లాల్లో పంటలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తున్న రైతులకు అకాల వర్షాలకు కనీటిపర్యంతం అవుతున్నారు. జరిగిన పంటనష్టాన్ని అంచనా వేసేందుకు వ్యవసాయ, రెవెన్యూ, విద్యుత్ యంత్రంగం రంగంలోకి దిగింది. ప్రధానంగా మామిడి, వరి, మొక్కజొన్న పంటలకు తీవ్ర నష్టం వాటిల్లినట్లుగా గుర్తించారు.

# వడగళ్లతో ఉత్తర తెలంగాణ అతలాకుతలం

## పలు జిల్లాల్లో దెబ్బతిన్న మక్క,మామిడి పంటలు

### ఆందోళనలో పంటనష్టపోయిన రైతులు

**నిజామాబాద్,మార్చి24( సమయజ్యోతి):**

వడగళ్లతో నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల్లో భారీగా నష్టం జరిగినట్లు తెలుస్తోంది. పలుచోట్ల వరి, మక్క పంటలు దెబ్బతినగా చేతికొచ్చిన మామిడి పంటలు దెబ్బ తిన్నాయి. అధికారుల ప్రాథమిక అంచనాల మేరకు 13 జిల్లాల్లో 11వేల ఎకరాల్లో పంటనష్టం జరిగినట్లుగా వ్యవసాయశాఖ ఉన్నతాధికారులు నిర్ధారణకు వచ్చారు. మరో రెండు మూడు రోజుల పాటు పంట నష్టం సర్వే పనులు కొనసాగించనున్నారు. అకాల వర్షాలతో జరిగిన పంట నష్టంపై గ్రామాల వారీగా సమగ్రంగా సర్వే చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఇప్పటికే ఆదేశించారు. రైతుకు నష్టం జరిగిన నివేదికలో సమగ్రంగా పొందుపరచాలని సూచించారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో పంట నష్టం వాటిల్లినట్లు చెబుతున్నారు. ఈ జిల్లాలో 519 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లోని కొన్ని మండలాల్లో పంట నష్ట తీవ్రత ఎక్కువగా ఉంది. నిజామాబాద్ జిల్లాలో బోధన్, రూరల్ నియోజకవర్గాల్లో వడగండ్లు, ఈదురుగాలులతో పంటలకు నష్టం జరిగింది. బలమైన గాలులకు ధాన్యం గింజలు నేలరాలాయి. నిన్నమొన్నటి వరకూ సాగునీటి కష్టాలను తట్టుకుని పంటలను కాపాడుకున్న రైతుల ఆశలపై ఆకాల వర్షం దెబ్బతీసింది. అకాల వర్షం ఊహించని రీతిలో దెబ్బ కొట్టింది. బోధన్, కోటగిరి, పోతంగల్, నిజామాబాద్ రూరల్, సిరికొండ, ధర్పల్లి, ఇందల్వాయి మండలాల్లో పంట నష్టం సంభవించింది. కామారెడ్డి జిల్లాలో 25 ఎకరాల్లో మక్క దెబ్బతిన్నట్లు గుర్తించారు. గాంధారి మండలం రాంలక్ష్మన్పల్లి, మాత్సంగెం, భిక్కనూరు మండలం అంతంపల్లి, రామేశ్వరపల్లి శివారు, సదాశివనగర్ మండలం, అడ్లూర్ ఎల్లారెడ్డి శివార్లలో మక్క పంట నెలకొరిగింది. దోమకొండ, భిక్కనూరు, కామారెడ్డి, సదాశివనగర్, గాంధారి మండలాల్లో కొద్ది పాటి వర్షం పడగా, రాజంపేటలో వడగండ్లు పడ్డాయి. ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో 350 ఎకరాల్లో పంటనష్టంతో రైతులు ఆర్థికంగా దెబ్బతిన్నారు. ఆసిఫాబాద్ జిల్లాలో 598 ఎకరాల్లో జరిగిన నష్టం వల్ల 279 మంది రైతులకు నష్టం వాటిల్లినట్లు వెల్లడించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని దాదాపు 336 ఎకరాల్లో జరిగిన పంట నష్టం వాటిల్లినట్లు చెబుతున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో సంగారెడ్డి జిల్లాలో ఎక్కువ నష్టం వాటిల్లినట్లు- అధికారులు తెలిపారు. జిల్లాలో దాదాపు 135 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని, 78 ఎకరాల్లో జొన్న, 28.2 ఎకరాల్లో మామిడి, 18 ఎకరాల మొక్కజొన్న దెబ్బతిన్నట్లు అధికారులు తెలిపారు. వికారాబాద్ జిల్లాలో జరిగిన పంటనష్టం వివరాలపై అధికారులు సర్వే కొనసాగిస్తున్నారు.



# పోలీసుల విచారణకు హాజరైన యాంకర్ శ్యామల

**హైదరాబాద్,మార్చి24( సమయజ్యోతి):**

బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్‌చేసినందుకు పలువురి యూట్యూబర్లపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో యాంకర్ శ్యామల న్యాయవాదితో కలిసి విచారణకు వచ్చారు శ్యామల. అయితే విచారణకు వచ్చిన యాంకర్ నుంచి పోలీసులు స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. ఒక సామాజిక కార్యకర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు యాంకర్ శ్యామలపై పంజాగుట్ట పోలీసులు ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. అయితే ఎఫ్‌ఐఆర్ నమోదు చేసిన తర్వాత విచారణకు రావాల్సిందిగా గతంలో పోలీసులు ఒకసారి నోటీసులు ఇచ్చారు. ఆ నోటీసులకు ఆమె స్పందించలేదు. ఈ కేసులో అరెస్ట్ చేయకుండా ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ హైకోర్టులో పిటిషన్ వేశారు. అలాగే క్వాష్ పిటిషన్‌ను కూడా దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు.. ఆమెకు ముందస్తు బెయిల్ ఇచ్చారు. శ్యామలను అరెస్టు చేయవద్దని, నోటీసులు ఇచ్చి విచారించాలని పోలీసులకు హైకోర్టు ఆదేశించింది. అలాగే సోమవారం పోలీసుల ఎదుట విచారణకు హాజరుకావాలని హైకోర్టు చెప్పిన నేపథ్యంలో ఉదయమే శ్యామల విచారణకు వచ్చారు.

# ఇండిగో విమానం ఆలస్యం..

## సెటైర్లు వేసిన హర్షాభోగ్లే

**న్యూఢిల్లీ,మార్చి24( సమయజ్యోతి):**

ఇండిగో విమానయాన సంస్థ మరోసారి విమర్శలు ఎదుర్కొంది. ప్రముఖ క్రికెట్ వ్యాఖ్యాత హర్ష భోగ్లే ఆ సంస్థపై తనదైన శైలీలో సెటైర్లు వేశారు. ఆయన ఎక్కాల్సిన విమానం ఆలస్యం కావడమే అందుకు కారణం. ఏదో ఒక రోజు ఇండిగో సిబ్బందిని భోజనానికి పిలుస్తాను.. ఆహారం సిద్ధమయ్యే వరకూ, టేబుల్ రెడీ చేసే వరకూ బయటే ఎదురుచూడమని చెబుతాను అంటూ హర్ష ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దీనిపై ఇండిగో స్పందించింది. వీల్‌చైర్ వినియోగదారులు విమానం ఎక్కేందుకు ప్రాధాన్యత ఇవ్వడమే ఆలస్యానికి కారణమని తెలిపింది. ఆలస్యానికి చింతిస్తున్నామని.. ఈ విషయానికి తమ వద్దకు తీసుకువచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపింది.

# పార్లమెంట్ క్యాంటీన్‌లో అరకు కాఫీస్టాల్

## ప్రారంభించిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు-హాజరైన మంత్రి పీయూష్ గోయల్ జువల్ ఓరం

న్యూఢిల్లీ,మార్చి24( సమయజ్యోతి):

ఇకపై పార్లమెంట్‌లో ఎంపీలంతా అరకు కాఫీని రుచిచూసేలా స్టాల్‌ను ప్రారంబించారు. ఇందుకోసం సోమవారం క్యాంటీన్ సంగం-1లో అరకు కాఫీ స్టాల్‌ను పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ప్రారంభించారు.. కేంద్ర గిరిజన శాఖ మంత్రి జువల్ ఓరం, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితోపాటు కూటమి ఎంపీలంతా అరకు కాఫీ స్టాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అరకు కాఫీకి విస్తృత ప్రచారం కల్పించేందుకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అవకాశం ఇవ్వడంతో... పార్లమెంట్ ఆవరణలో అరకు కాఫీ స్టాల్ అందుబాటులోకి వచ్చింది. 2 కాఫీ స్టాల్స్ ఏర్పాటు చేసుకోవడానికి అనుమతి ఇవ్వడంతో సంగం 1, 2 కోర్ట్ యార్డ్ వద్ద ఈ స్టాల్స్ ఏర్పాటు చేశారు.. దీనికి సంబంధించి సోమరవారం నుంచి కాఫీ స్టాల్స్ అందుబాటులోకి వచ్చాయి..కాఫీ స్టాల్స్ ప్రారంభం కోసం రెండ్రోజుల ముందే గిరిజన కోఆపరేటివ్ సొసైటీ అధికారులు ఢిల్లీకి వెళ్లారు. ఏపీ మంత్రి గుమ్మడి సంధ్యారాణి కూడా అక్కడే ఉన్నారు. అరకు కాఫీకి ఈ స్థాయి గుర్తింపు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఏపీ గిరిజనుల కష్టాన్ని ప్రపంచం గుర్తించబోతున్నందుకు గర్వంగా కూడా ఉందని తెలిపారు. గిరిజనలుకు ఉపాధి కల్పించి, వారి కాఫీని ప్రమోట్ చేయడానికి చంద్రబాబు నిర్ణయం మేరకు ఇక్కడ కాఫీ స్టాల్ ఏర్పాటు చేశామని మంత్రి రమ్మోమన్ నాయుడు తెలిపారు. ఈ కాఫీ రుచి చాలా బాగుందని కేంద్రమంత్రి కిరణ్ రిజు తెలిపారు. మంత్రి పీయూష్ గోయల్ కూడా అరకు కాఫీని అభినందించారు. మనమంతా ఈ కాఫీని ప్రమోట్ చేయాలన్నారు. అరకు కాఫీ కోసం చంద్రబాబు ఇప్పటికే ఎక్కడికి వెళ్లినా ప్రమోట్ చేస్తున్నారు.



# ఎస్ఆర్‌నగర్‌లో భారీపేలుడు

## క్రిసెంట్‌కేఫ్ అండ్ బేకర్స్‌లో పేలిన సిలిండర్

## ఐదుగురికి గాయాలు

హైదరాబాద్,మార్చి24( సమయజ్యోతి):

ఎస్ఆర్‌నగర్ వద్ద భారీ పేలుడు సంభవించింది. ఈ పేలుడు ధాటికి చుట్టూపక్కల ఉన్న వారు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. సోమవారం ఉదయం క్రిసెంట్ కేఫ్ అండ్ బేకర్స్‌లో సిలిండర్ భారీ శబ్దంతో పేలింది. పేలుడు ధాటికి షాప్‌లోని సామాగ్రి పూర్తిగా ఛిద్రమవ్వగా, ఐదుగురికి గాయాలయ్యాయి. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వారిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అయితే ప్రమాద సమయంలో కేఫ్‌లో కస్టమర్లు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.



# నగరంలో వరుస హత్యలపై హడల్

## పట్టపగలే లాయర్ హత్య

హైదరాబాద్,మార్చి24( సమయజ్యోతి):

నగరంలో వరుస హత్యలు కలకలం రేపుతున్నాయి. ఆదివారం ఓ వ్యక్తిని పాత కక్షల నేపథ్యంతో దారుణంగా నరికి చంపిన సంగతి తెలిసిందే. ఈ ఘటన మరువక ముందే సోమవారం ఉదయం పట్టపగలు మరో దారుణం చోటు చేసుకుంది. అందరూ చూస్తుండగా ఓ లాయర్ దారుణ హత్యకు గురయ్యాడు. వివరాల్లోకెళ్తే.. చంపాపేట డివిజన్ ఐఎస్ సదన్‌లో సోమవారం ఉదయం ఓ లాయర్ దారణహత్యకు గురయ్యాడు. అంబేద్కర్‌వాడలో న్యాయవాది ఇజ్రాయెల్‌ను దస్తగిరి అనే వ్యక్తి కత్తితో పొడిచాడు. తీవ్రగాయాల పాలైన అతడిని వెంటనే అపోలో ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ లాయర్ ఇజ్రాయెల్ మృతి చెందాడు. అడ్వకేట్ ఇజ్రాయెల్ ఇంట్లో ఓ మహిళ కిరాయికి ఉంటున్నది. ఆమెను దస్తగిరి అనే ప్రైవేటు ఎలక్ట్రీషియన్ గతకొంతకాలంగా వేధిస్తున్నాడని ఇజ్రాయెల్‌ను ఆశ్రయించింది. దీంతో బాధితురాలి తరఫున ఇజ్రాయెల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ విషయం తెలుసుకున్న దస్తగిరి లాయర్ ఇజ్రాయెల్‌పై కక్షపెంచుకున్నాడు. నాపైనే పోలీసులకు ఫిర్యాదు చేస్తావా? అంటూ దస్తగిరి సోమవారం ఉదయం అడ్వకేట్‌పై దాడిచేసి హత్య చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. కేసు నమోదుచేసి నిందితుడిన అదుపులోకి తీసుకున్నారు. పట్టపగలు అందరూ చూస్తుండగా ఈ దారుణం చోటు చేసుకోవడంతో స్థానికులు భయంతో హడలెత్తిపోయారు.




# రోజురోజుకూ మహిళలకు రక్షణ కరువు

## ఎంఎంటీఎస్ ఘటనపై బాధిత కుటుంబాన్ని

## పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల

## వైఫల్యంతోనే ఘటనలని మండిపాటు

హైదరాబాద్,మార్చి24( సమయజ్యోతి):

మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. మహిళలకు రోజురోజుకూ రక్షణ లేకుండాపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఎంటీఎస్ రైలులో యువతిపై అత్యాచారయత్నం ఘటన పట్ల ఆమె తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రైల్వే ఎస్పీ చందన దీప్తితో ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. తనను రక్షించుకునేందుకు రైలు నుంచి దూకిన యువతి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని రైల్వే ఎస్పీ వద్ద ఎమ్మెల్సీ కవిత ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. రాష్ట్రంలో మహిళలపై అత్యాచార ఘటనలు రోజురోజుకూ ఎక్కువ అవుతున్నాయని, ఎక్కడా భద్రత లేకుండాపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఎంఎంటీఎస్, మెట్రో రైలులో కూడా వేధింపులు జరగటం బాధాకరమని, ఇప్పటికైనా లోకల్ రైల్‌ల్లోనూ భద్రతను పెంచాలని ఆమె డిమాండ్‌చేశారు. మహిళలకు భద్రత కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలం చెందాయని ఆమె ఆరోపించారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని తాము పదేపదే చెబుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళల భద్రతపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలని కవిత డిమాండ్ చేశారు.



# ఆరోగ్య సమస్యలు ఉన్నా పట్టించుకోలేదు

## ఒకే ఏడాదిలో ఐదుసార్లు గుండెపోటు

## తీవ్ర మనోవేదనకు గురైన తహసీల్దార్ గుండెపోటుతో మృతి

కామారెడ్డి, మార్చి24( సమయజ్యోతి):

ఆ దంపతులిద్దరు ప్రభుత్వ ఉద్యోగులు. దంపతులిద్దరూ ఒకేచోట పనిచేసే అవకాశం ఉన్నా ఉన్నతాధికారుల నిర్లక్ష్యం వల్ల ఏడాదిన్నర కాలంలో వరుసగా ఐదుసార్లు బదిలీ చేశారు. దీంతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురైన ఆయన గుండెపోటుతో మృతి చెందాడు. కామారెడ్డి జిల్లా బాన్సువాడలో ఓ ప్రభుత్వాధికారి అధికారుల వేదనతో తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. తోటి ఉద్యోగులు తెలిపిన ప్రకారం.. నాలుగు రోజుల క్రితం తహసీల్దార్ల బదిలీల జాబితా వెలువడింది. ఇందులో బాన్సువాడ ఆర్టీవో కార్యాలయంలో తహసీల్దార్‌గా పనిచేస్తున్న విజయ్‌కుమార్ (59)ని ఎల్లారెడ్డి ఆర్డీవో ఆఫీస్‌కు బదిలీ చేశారు. సర్కార్ ఉత్తర్వుల మేరకు ఆయన ఈ నెల 24న విధుల్లో చేరాల్సి ఉంది. అయితే మార్చి 22న అర్ధరాత్రి విజయ్ కుమార్ గుండెపోటుకు గురయ్యారు. దీంతో ఆయన ఆదే రోజు మృతి చెందారు. విజయ్‌కుమార్ స్వగ్రామం ఆర్మూర్. ఆయన భార్య ప్రభుత్వ ఉపాధ్యాయురాలు. వీరి దంపతులకు ఇద్దరు కూతుళ్లు. భార్యాభర్తలు ఒకే దగ్గర పనిచేసేందుకు అవకాశమున్నా, ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడంతో ఏడాదిన్నరలో ఐదుసార్లు బదిలీ చేశారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా నిర్మల్ జిల్లాకు బదిలీ చేశారు. ఆ తర్వాత మళ్లీ నిబంధనలకు విరుద్ధంగా ఆదిలాబాద్ జిల్లాలో పోస్టింగ్ ఇచ్చారు. స్పౌస్ కోటాలో నిజామాబాద్‌కు బదిలీకి ప్రయత్నం చేయగా అతడి విజ్ఞప్తిని అధికారులు పట్టించుకోకుండా కామారెడ్డికి బదిలీ చేశారు. అనారోగ్య సమస్యలు ఉన్నాయని ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా కామారెడ్డి జిల్లాలో మరో మూడు సార్లు బదిలీ చేశారు. ఇలా తరచూ బదిలీలతో విసిగెత్తి తీవ్ర మానసిక ఒత్తిడికి గురైన విజయ్ కుమార్‌కు గుండెపోటు వచ్చింది. దీంతో కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. అయితే అక్కడ చికిత్స పొందుతూ ఆయన శనివారం అర్ధరాత్రి మృతి చెందారు.

# బీఆర్ఎస్ వేడుకలకు రూ. 1,02,003 విరాళం

ఆదిలాబాద్, మార్చి24( సమయజ్యోతి):

ఆ గ్రామంల బీఆర్ఎస్ పాలనలో జరిగిన మేలు మరువలేదు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓడిపోయినా.. ఆ పార్టీ చేసిన మంచిని మరువలేదు. దీంతో ఆ పార్టీ నిర్వహించే రజతోత్సవ వేడుకులకు తమవంతు సాయాన్ని ప్రకటించి పార్టీకి ఆదర్శంగా నిలిచారు. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం ముక్రా (కే) గ్రామస్థులు ఏప్రిల్ 27న వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు రూ.1,02,003 విరాళాన్ని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అందజేయాలని నిర్ణయించారు సోమవారం మాజీ సర్పంచ్ మీనాక్షి ఆధ్వర్యంలో గ్రామస్థులు ఇంటింటికి విరాళాలు సేకరించారు. బీఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో గ్రామంలోని ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని గ్రామస్తులు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాల ఫలితంగా తమకు ఉపాధి ఎంతో మెరుగుపడిందని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీకి రుణపడి ఉన్న తాము వరంగల్ సభకు అందరం వెళ్తామని నిర్ణయించారు.



# హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికకు షెడ్యూల్ విడుదల

## ఏప్రిల్ 23న పోలింగ్..

## 25న ఫలితాలు

హైదరాబాద్,మార్చి24( సమయజ్యోతి):

హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు షెడ్యూల్ విడుదలైంది. ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్ పదవీ కాలం మే 1తో ముగియనున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. మార్చి 28న నోటిఫికేషన్ విడుదలకానుంది. ఏప్రిల్ 4 వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. అదే నెల 7న నామినేషన్లను పరిశీలించనున్నారు. నామి నేషన్ల ఉపసంహరణకు ఏప్రిల్ 9 వరకు గడువు ఉంటుంది. అదే నెల 23న పొలింగ్ నిర్వహించనున్నారు. 25న ఫలితాలు ప్రకటిస్తారు.

# పదో తరగతి ప్రశ్నాపత్రం లీకేజీపై అధికారుల విచారణ

## పరీక్షా కేంద్రం చీఫ్ గోపాల్,

## డిపార్ట్‌మెంట్ అధికారి సస్పెండ్

హైదరాబాద్,మార్చి24( సమయజ్యోతి):

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 21 నుంచి ప్రారంభమైన సంగతి తెలిసిందే. అయితే తొలి పరీక్ష రోజే.. ఎగ్జాం ప్రారంభమైన 10 నిమిషాలకే తెలుగు ప్రశ్నపత్రం సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడం రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ లీకేజ్ వ్యవహారంపై పోలీసులు ముమ్మర దర్యాప్తు చేపట్టారు. నకిరేకల్ గురుకుల పాఠశాలలో తెలుగు ప్రశ్నపత్రం లీకైనట్లు అధికారులు ఇప్పటికే గుర్తించారు కూడా. అధికారుల నిర్లక్ష్యమే ఇందుకు కారణమని తొలుత తేల్చినా.. పోలీసులు విద్యాశాఖ అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకున్నప్పటికీ పరీక్ష సెంటర్లోకి ఫోన్ ఎలా వచ్చిందనే దానిపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనలో ఇద్దరు అధికారులను విధుల నుంచి తొలగించారు. పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ గోపాల్‌ను, డిపార్ట్‌మెంటల్ అధికారి రామ్మోహన్‌రెడ్డిని సస్పెండ్ చేశారు. పరీక్ష కేంద్రం ఇన్విజిలేటర్‌గా ఉన్న టీజీటీ సుధారాణిని కూడా సస్పెండ్ చేశారు. అంతేకాకుండా ప్రశ్నాపత్రం ఇచ్చిన విద్యార్థిని కూడా డీబార్ చేశారు. ఇప్పటికే ప్రశ్నపత్రం లీక్ కేసులో ఆరుగురు నిందితులను అరెస్టు చేశారు. నిందితుల్లో ఓ బాలుడు, జిరాక్స్ కేంద్రం నిర్వాహకుడు ఉన్నారు. పరీక్ష జరుగుతున్న గది వద్దకు బాలుడు గోడ దూకి వచ్చినట్లు తెలుస్తుంది. అనంతరం విద్యార్థి పరీక్ష రాస్తుండగా కిటికీలో నుంచి ప్రశ్నపత్రం ఫొటో తీసి, అనంతరం ఈ ప్రశ్నపత్రం కాపీని ఆ బాలుడు జిరాక్స్ కేంద్రంలో ఇచ్చినట్లు సమాచారం. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుల నుంచి 5 సెల్‌ఫోన్లు, జిరాక్స్ యంత్రం, కంప్యూటర్ స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు తన ప్రమేయం లేకపోయినా డిబార్ చేశారని బాధిత విద్యార్థి ఆవేదన వ్యక్తం చేశాడు. తనకు పరీక్షలు రాసే అవకాశం ఇవ్వాలని, తానేం తప్పుచేశానని లబోదిబోమని విలపిస్తున్నాడు.

# జగదీశ్‌రెడ్డి సస్పెండ్ ఎత్తేయాలని బీఆర్ఎస్ స్పీకర్‌కు వినతి

హైదరాబాద్,మార్చి24( సమయజ్యోతి):

సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిపై ఉన్న సస్పెన్షన్ ఎత్తివేయాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలిసి విజ్ఞప్తి చేశారు. స్పీకర్‌ను కలిసిన వారిలో జగదీశ్ రెడ్డి, హరీశ్‌రావు, కేటీఆర్, గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, కల్వకుంట్ల డాక్టర్ సంజయ్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, కేపీ వివేకానంద, అనిల్ జాదవ్, చింతా ప్రభాకర్, మాణిక్ రావు ఉన్నారు. శాననసభ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ మార్చి 13న అసెంబ్లీలో ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సెషన్ పూర్తయ్యే వరకు సభ నుంచి జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు పేర్కొన్నారు. దీంతో ఈ బడ్జెట్ సమావేశాలు పూర్తయ్యే వరకు జగదీశ్‌రెడ్డి సభకు హాజరయ్యే అవకాశం లేదు. జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ తీర్మానాన్ని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సభలో ప్రవేశపెట్టగా, జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు స్పీకర్ ప్రకటించారు.



# బెట్టింగ్ యాప్ ఓనర్లపై కేసునమోదు

హైదరాబాద్,మార్చి24( సమయజ్యోతి):

సంచలనం సృష్టిస్తోన్న బెట్టింగ్ యాప్స్ కేసులో కీలక మలుపు చోటు చేసుకుంది. యాప్ యజమానులే టార్గెట్‌గా పోలీసుల చర్యలు చేపట్టారు. ఇప్పటికే 19మంది యాప్ ఓనర్లపై కేసులు నమోదు చేశారు. జంగిల్ రమ్మి డాట్ కామ్, ఏ 23, యోలో 247 ఫెయిర్ ప్లే, జీత్‌విన్, విబుక్, తాజ్ 77, వివి బుక్, ధనిబుక్ 365, మామ247, తెలుగు365, ఎస్365 జై365, జెట్‌ఎక్స్, పరిమ్యాచ్, తాజ్777బుక్, ఆంధ్రా365 యజమానులపై కేసులు ఫైల్ అయ్యాయి. ఇల్లీగల్ బెట్టింగ్‌కు నిర్వాహకులే బాధ్యులని ప్రాథమిక ఆధారాలు సేకరించారు. వారందరిని నిందితులుగా చేర్చి మియాపూర్ కోర్టులో మెమో దాఖలు చేశారు. యాప్‌ల యజమానులకు నోటీసులు ఇచ్చి విచారించనున్నారు.

# బోగీలో ఒంటరి యువతిపై అత్యాచారానికి యత్నం

## తప్పించుకునే క్రమంలో రైలునుంచి దూకిన యువతి

**హైదరాబాద్,మార్చి24( సమయజ్యోతి):** ఎంఎంటిఎస్ రైలులో ఓ యువతిపై కామాంధుడు అత్యాచారం చేయడానికి ప్రయత్నించడంతో ఆమె రైలులో నుంచి బయటకు దూకడంతో తీవ్రంగా గాయపడింది. ఈ సంఘటన మేడ్చల్ జిల్లా అల్వాల్ రైల్వే స్టేషన్ సమీపంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... అనంతపురం జిల్లాకు చెందిన ఓ యువతి(23) మేడ్చల్‌లోని ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తోంది. గత కొన్ని రోజుల నుంచి సెల్‌ఫోన్ పని చేయకపోవడంతో మరమ్మతు కోసం సికింద్రాబాద్‌కు వచ్చింది. సెల్‌ఫోన్ మరమ్మతు చేసుకొని సికింద్రాబాద్‌లో ఎంఎంటిఎస్‌లో మేడ్చల్‌కు బయలుదేరింది.మహిళల కోచ్‌లో ఆమె ఎక్కింది. బోగీలో ఉన్న ఇద్దరు మహిళలు అల్వాల్ దిగిపోవడంతో యువతి ఒంటరిగా ఉంది. ఇదు అదునుగా భావించిన ఓ యువకుడు ఆమెపై అత్యాచారం చేయడానికి ప్రయత్నించాడు. అతడి నుంచి తప్పించుకొనేందుకు ఆమె రైలు నుంచి కిందకు దూకింది. కొంపల్లి శివారులో రైల్వే బ్రిడ్జి సమీపంలో ఆమె త్రీవంగా గాయపడడం గమనించిన స్థానికులు రైల్వే పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఆమెను గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జడ్జి యశ్వంత్ అవినీతిపై చర్చకు రాకుండా బిజెపి కుట్ర

## మండిపడ్డ కాంగ్రెస్ నేతలు

**న్యూఢిల్లీ,మార్చి24( సమయజ్యోతి):** ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్ వర్మకు సంబంధించిన తీవ్రమైన అంశం చర్చకు రాకుండా సోమవారం పార్లమెంటును బిజెపి అడ్డుకుందని కాంగ్రెస్ మండిపడింది. పార్లమెంటును వాయిదా వేసేందుకు బిజెపి పూర్తిగా తప్పుడు అంశాన్నీ ముందుకు తెచ్చిందని కాంగ్రెస్ కమ్యూనికేషన్ ప్రతినిధి జైరాం రమేష్ దుయ్యబట్టారు. బిజెపి సభ్యులు సభను నడపకూడదని నిర్ణయించుకున్నట్లు కనిపిస్తోంది. చాలా రోజులుగా ఏదో ఒక సాకును వెతుక్కుంటూ తిరుగుతున్నారని వయనాడ్ ఎంపి ప్రియాంక గాంధీ వ్యాఖ్యానించారు. సభ వాయిదా పడిన అనంతరం ఆమె పార్లమెంట్ ఎదుట మీడియాతో మాట్లాడారు. కర్ణాటకలోని ప్రభుత్వ కాంట్రాక్టుల్లో ముస్లింలకు రిజర్వేషన్ల అంశాన్ని లోక్‌సభలో బిజెపి సభ్యులు లేవనెత్తిన సంగతి తెలిసిందే. ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించేలా రాజ్యాంగాన్ని మార్చాలని ఉప ముఖ్యమంత్రి డి.కె.శివకుమార్ సూచించారని బిజెపి ఆరోపించింది. అయితే ఈ ఆరోపణలను శివకుమార్ తోసిపుచ్చారు. మతం ఆధారంగా రిజర్వేషన్లు ఇచ్చేందుకు రాజ్యాంగాన్ని సవరించాలని తాను ఎప్పుడూ చెప్పలేదని అన్నారు. కర్ణాటక ప్రభుత్వ కాంట్రాక్టుల్లో ముస్లింలకు రిజర్వేషన్ల అంశంపై అధికార, ప్రతిపక్షాల మధ్య వాగ్వివాదం జరగడంతో .. సోమవారం మధ్యాహ్నం లంచ్ సెషన్‌కు ముందు ఎటువంటి కార్యకలాపాలు నిర్వహించకుండానే రాజ్యసభ వాయిదా పడిన సంగతి తెలిసిందే.

# హైదరాబాద్ నగరాభివృద్ధిపై శ్రద్ధ లేని ప్రభుత్వం

## బడ్జెట్ కేటాయింపులు ఘనం..నిధుల విడుదలలో నిర్లక్ష్యం

## బడ్జెట్ పద్దులపై చర్చలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద

**హైదరాబాద్,మార్చి24( సమయజ్యోతి):** హైదరాబాద్ మహానగర అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయింపులు ఘనంగా జరిగిన ప్పటికీ..నిధులు విడుదల చేయడంలో మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని బీఆర్ఎస్ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద విమర్శించారు. అసెంబ్లీ సమావేశాల్లో సోమవారం పద్దులపై జరిగిన చర్చలో హైదరాబాద్ నగరా భివృద్ధిపై, నిధుల విడుదలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సంద ర్భంగా కేపీ వివేకానంద మాట్లాడుతూ.. గతంలో హైదరాబాద్ నగరానికి ప్రతి సంవత్సరం రూ.10 వేల కోట్లు- కేటాయిస్తామని గతంలో కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. జీహెచ్ఎంసీకి రూ.2654 కోట్లు- కేటాయించి రూ.1200 కోట్లను మాత్రమే విడుదల చేశారని తెలిపారు. హెచ్ఎండీఏకు రూ.2,500 కోట్లు కేటాయించి పైసా కూడా ఇవ్వలేదని విమర్శిం చారు. జలమండలికి రూ.3385 కోట్లు కేటాయిస్తే.. రుణాలకే రూ.800 కోట్లు- ఇచ్చారని, ఇప్పటికే ప్రతిపాదించిన మెట్రో రూట్లను రద్దు చేశారని అన్నారు. మెట్రోకు రూ.1100 కోట్లు- కేటాయిస్తే.. రూ.300 కోట్లు- మాత్రమే ఇచ్చారని పేర్కొన్నారు. మూసీ ప్రాజెక్టుకు రూ.1500 కోట్లు- కేటాయిస్తే .. కేవలం రూ.80 కోట్లు మాత్రమే ఇచ్చారని చెప్పారు. ఫోర్త్ సిటీ-, ఫ్యూచర్ సిటీ- పేరుతో హంగామా చేస్తు న్నారని మండిపడ్డారు. జీహెచ్ఎంసీకి రూ.7582 కోట్లు- అడిగితే..రూ.3100 కోట్లే కేటాయిం చారని సభలో లేవనెత్తారు. ఈ విధంగా గతేడాది కేటాయించిన నిధుల్లో కేవలం 25 శాతమే విడుదల చేయడంపై నగరాభివృద్ధిపై ప్రభుత్వ చిత్తశుద్ధి కనిపిస్తుందని విమర్శి ంచారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వం వెంటనే పారిశుద్ధ కార్మికుల వేతనాలు 18 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కార్మిక పక్షపాతిగా కేసీఆర్ ఎంతో దాతృత్వంతో నాడు పారిశుద్ధ కార్మికుల జీతాలను 7 వేల నుంచి 12 వేలకు పెంచారని కేపీ వివేకానంద తెలిపారు. 2023 ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నూతన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 18 వేల రూపాయలు ఇస్తామని కార్మి కులకు హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ప్రభుత్వం వెంటనే పారిశుద్ధ కార్మికుల జీతాలను 18 వేల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. రోడ్లను యంత్రాల ద్వారా ఊడ్చేందుకు రాంకీ సంస్థకు పనులను అప్పజెప్పినా, అది ఆచరణలో సాధ్యం కాలేదని అన్నారు. ప్రస్తుతం రోడ్లను కార్మికులే ఊడుస్తున్నా బిల్లులు మాత్రం రాంకీకి చెల్లిస్తున్నారని సభ దృష్టికి తీసుకెళ్లారు.

# ఎంపిలకు భారీగా పెరిగిన వేతనాలు

## కనీసం నెలకు లక్ష పెంచిన కేంద్రం

## ఎంపిల పెన్షన్ కూడా భారీగా పెంపు

**న్యూఢిల్లీ,మార్చి24( సమయజ్యోతి):** పార్లమెంటు సభ్యుల వేతనాలను భారీగా పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. అలాగే రోజువారీ భత్యాలను, ఎంపిల పెన్షన్లు కూడా భారీగానే పెంచారు. ఈ మేరకు నోటిపికేసన్ విడుదలయ్యింది. ఇప్పటికే ఎంపిల జీతభత్యాలపై విమర్శలు వస్తున్నా మరోమారు జీతాలను పెంచడం విశేషం. ద్రవ్యోల్బణ సూచీ ఆధారంగా ఎంపీల జీతాన్ని దాదాపు 24శాతం మేర పెంచారు. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సోమవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. అలాగే ప్రతి నెలా అందే వేతనాలు, పెన్షన్లును కూడా కేంద్రం పెంచింది. దీంతో ఒక్కో ఎంపీ వేతనం నెలకు రూ.లక్ష నుంచి రూ.1.24లక్షలకు పెరగనుంది. సిట్టింగ్ సభ్యుల రోజువారీ భత్యాన్ని రూ.2వేల నుంచి 2,500కు పెంచుతున్నట్లు అందులో పేర్కొంది. మాజీ పార్లమెంటు- సభ్యులకు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్‌ను రూ.25వేల నుంచి రూ.31వేలకు పెంచుతున్నట్లు నోటిఫికేషన్‌లో వెల్లడించింది. పెంచిన ఈ వేతనాలను 2023 ఏప్రిల్ 1 నుంచి వర్తింపజేస్తున్నట్లు తెలిపింది. పెరుగుతున్న ఖర్చులను దృష్టిలో పెట్టుకని ఈ పెంపును వర్తింప చేశారు. దీంతో ఖజానాపై భారీగానే భారం పడనుంది.

# విరిగిపడ్డ స్టీరింగ్ రాడ్

## పొలాల్లోకి దూసుకెళ్లిన బస్సు

**సిద్ధిపేట,మార్చి24( సమయజ్యోతి):** జిల్లాలో పెద్ద ప్రమాదం తప్పింది. బస్సు స్టీరింగ్ రాడ్డు విరగడంతో పంటపొలాల్లోకి దూసుకెళ్లింది ఆర్టీసీ బస్సు. దీంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించి ప్రయాణికుల ప్రాణాలు కాపాడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.
సిద్ధిపేట జిల్లా బెజ్జంకి మండల పరిధిలోని ముత్తన్నపేట స్టేజి సమీపంలో బస్సు స్టీరింగి విరిగింది. సరిగ్గా కల్వర్టు వద్దకు వచ్చే సరికి స్టీరింగ్ రాడ్డు విరిగి పల్లెవెలుగు బస్ పంట పొలంలోకి దూసుకెళ్లింది. దీంతో ప్రయాణికులు భయాందోళనతో కేకలు వేశారు. ప్రమాద సమయంలో బస్సులో 41 మంది ప్రయాణికులు ఉన్నారు. స్టీరింగ్ రాడ్డు విరగడంతో వెంటనే రోడ్డు దింపడం జరిగిందని డ్రైవర్ తెలిపాడు. ప్రమాదాన్ని ఊహించి రోడ్డు దింపడంతో బస్సు పొలాల్లోకి దూసుకువెళ్లిందని, ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగలేదని చెప్పడు. ఏ ప్రమాదం జరగక పోవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

# హైడ్రాపేరుతో దందాలు చేస్తే కఠిన చర్యలు

## హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరిక

**హైదరాబాద్,మార్చి24( సమయజ్యోతి):** హైడ్రా పేరుతో లావాదేవీలు, సెటిల్‌మెంట్లు చేస్తే కఠినంగా వ్యవహరిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. ఇలాంటి దందాలను చూస్తూ ఊరుకునేది లేదని సోమవారం ఆయన స్పష్టం చేశారు. వంశీరామ్ బిల్డర్స్‌పై ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చేసిన ఫిర్యాదు అందిందని తెలిపారు. ఈ విషయంపై చర్యలు ప్రారంభించినట్లు చెప్పారు. ఒక్క వంశీరామ్ బిల్డర్స్ మాత్రమే గాకుండా, రాజ్‌పుష్ప వంటి బిల్డర్స్‌కు కూడా బఫర్ జోన్లలో డంపింగ్ చేశారని రంగనాథ్ తెలిపారు. వారందరికి ఆదేశాలు జారీ చేశామని చెప్పారు. హైడ్రా పేరుతో సెటిల్ మెంట్లు- చేసిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే చాలా కేసులు నమోదయ్యాయని అలాంటి అధికారులు ఉంటే ఉద్యోగం నుంచి తొలగిస్తామని రంగనాథ్ వార్నింగ్ ఇచ్చారు.



# అధికార విధులకు దూరంగా జస్టిస్ వర్మ

## సుప్రీం కొలీజియం కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ,మార్చి24( సమయజ్యోతి):** అధికార విధులకు దూరంగా జస్టిస్ వర్మను ఉంచుతూ..సుప్రీం కొలీజియం కీలక నిర్ణయం తీసుకుంది. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో భారీ ఎత్తున నోట్లకట్టలు బయటపడిన వ్యవహారంలో సుప్రీంకోర్టు కొలీజియం సోమవారం నాడు కీలక నిర్ణయం తీసుకుంది. జస్టిస్ యశ్వంత్ వర్మను తిరిగి అలహాబాద్ హైకోర్టుకు పంపాలని అధికారికంగా సిఫారసు చేసింది. ఈ మేరకు సీజేఐ సంజయ్ ఖన్నా, న్యాయమూర్తులు బీఆర్ గవాయ్, సూర్య కాంత్, ఓసీ ఓకాతో కూడిన కొలీజియం అధికారిక ప్రకటన జారీ చేసింది. దీనికి మందు, జస్టిస్ యశ్వంత్ వర్మను న్యాయపరమైన విధులకు దూరంగా ఉంచుతూ ఢిల్లీ హైకోర్టు రిజిస్ట్రీ సోమవారం ఉదయం నిర్ణయం తీసుకుంది. తదుపరి ఉత్తర్వులు వచ్చేంత వరకూ ఈ నిర్ణయం అమల్లో ఉంటుందని తెలిపింది. ఈనెల 14న తుగ్లక్ రోడ్డులోని జస్టిస్ వర్మ అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం చెల రేగడంతో పెద్దఎత్తున నోట్ల కట్టలు బయటపడటం సంచలన మైంది. అగ్నిప్రమాదం జరిగి సమయంలో వర్మ, ఆయన భార్య భోపాల్‌లో ఉన్నారు. అగ్నిప్రమాదం సందర్భంగా స్టోర్ రూమ్‌లో కాలిన నోట్ల కట్టలు కనిపించిన వీడియోను ఢిల్లీ పోలీసు కమిషనర్ ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయకు సమర్పించారు. ఆయన ఈ వీడియోతో సహా తన నివేదికను సీజేఐ సంజీవ్ ఖన్నాను అందజేశారు. సుప్రీంకోర్టు తన వెబ్‌సైట్‌లో ఈ సమాచారం ఉంచింది. ఈ మొత్తం వ్యవహారంపై విచారణకు మూడు రాష్ట్రాల న్యాయమూర్తులతో కమిటీ-ని సీజేఐ నియమించారు. కాగా, తనకు కానీ, తన కుటు-ంబ సభ్యులకు కానీ ఈ నోట్ల కట్టలతో ఎలాంటి సంబంధం లేదని, తన ప్రతిష్టను దెబ్బతీసేందుకు జరిగిన కుట్ర ఇదని జస్టిస్ వర్మ హైకోర్టు చీఫ్ జస్టిస్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు. తన ఆర్థిక లావాదేవీలన్నీ బ్యాంకులు, యూపీఐ, కార్డులతోనే జరిపానని, తన స్టోర్‌రూమ్‌ను కేవలం చెత్తను ఉంచేందుకే వాడతామని తెలిపారు.

# సలాబత్పూర్ ఆలయ కమిటీ ఏర్పాటు

**కామారెడ్డి,మార్చి 24( సమయజ్యోతి):** కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలంలో ప్రసిద్ధిగాంచిన పవిత్ర పుణ్యక్షేత్రం సలాబత్పూర్ ఆంజనేయస్వామి ఆలయానికి నూతన కమిటీని ఏర్పాటు- చేస్తూ సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మండలంలోని పెద్ద శక్కర్గ గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ లింగప్ప పటేల్, మాజీ ఎంపీపీ అనుసుయబాయి కుమారుడు రామ్‌పటేల్ ను చైర్మన్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆలయ ధర్మకర్తల సభ్యులుగా శ్రీనివాస్, -కై-లాష్, నాగనాథ్, కుశాల్ రావు, పండరి, లక్ష్మీబాయిని నియమించారు. తనకు ఆలయ చైర్మన్ గా నియమించినందుకు ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావుకు నూతన చైర్మన్ ధన్యవాదాలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని, తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన భక్తుల ఆరాధ్య దైవం ఆంజనేయ స్వామి సేవలో ఉంటూ, భక్తులకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. రాబోయే హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహిస్తామని నూతన చైర్మన్ రాంపటేల్ వెల్లడించారు.

# అవినీతిలో తేలియాడి నీతి వాక్యాలా

## మాజీమంత్రి విడుదల రజనిపై ప్రత్తిపాటి ఆగ్రహం

**పల్నాడు,మార్చి24( సమయజ్యోతి):** అవినీతి మంత్రిగా ముద్ర వేయించుకున్న మాజీమంత్రివిడుదల రజనీ, ఈ రోజు నీతులు చెబితే ప్రజలు నమ్ముతారా అని తెలుగుదేశం చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ప్రశ్నించారు. తప్పు చేయనప్పుడు ఉలికిపాటు ఎందుకని ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు.కేసులు పెట్టిన వారిని తిరిగి డబ్బులిస్తామని ఎందుకు బతిమాలుకుంటున్నారని ప్రత్తిపాటి పుల్లారావు ప్రశ్నించారు. చేసిన తప్పులు కడుక్కోవడానికి జీవితం సరిపోదు, సొంతపార్టీ వారే ఇంకా క్యూలో ఉన్నారని తెలిపారు. ఆమె నీతి వాక్యాలను నమ్మడానికి ప్రజలు సిద్దంగా లేరని విడదల రజనీకి ప్రత్తిపాటి పుల్లారావు కౌంటర్ ఇచ్చారు. సోమవారం ప్రత్తిపాటి పుల్లారావు మీడియాతో మాట్లాడారు. అధికార గర్వంతో చేయాల్సిన అరాచకాలు, దుర్మార్గాలు చేసి, ఇప్పుడు సానుభూతి పొందే ప్రయత్నాలు చేస్తే ఎలా అని నిలదీశారు. నిజాయితీ పరుడైన ఎంపీపై మైకుల ముందు ప్రేలాపనలు పేలితే సరిపోతుందా అని ప్రశ్నించారు. అవినీతి చేయకుంటే రాయబారాలు ఎందుకు చేస్తున్నారని అన్నారు. తనవద్దకు మనుషులను పంపారని ఎంపీ చెప్పలేదా అని ప్రశ్నించారు. వారు చేసిన దోపిడీని సహించలేక సొంతపార్టీ నేతలు ఏపీ హైకోర్టును ఆశ్రయించింది నిజం కాదా అని నిలదీశారు. చిలకలూరిపేటకు అసభ్యపోస్టులు, విషప్రచార సంస్కృతి తీసుకొచ్చిన ఘనత వైసీపీదేనని విమర్శించారు. పిల్లికోటి వ్యవహారంలో చట్టబద్ధమైన చర్యలుం ఉంటాయని చంద్రబాబు ఎప్పుడో చెప్పారని అన్నారు. వైసీపీ నేతలు తప్పు చేసి రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని అంటే సరిపోతుందా అని ప్రశ్నించారు. విడదల రజనీ చేసిన తప్పులు ఎక్కడికి పోతాయని నిలదీశారు. చట్టప్రకారం అందరూ శిక్షార్హులేనని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు.

# కెసిఆర్‌పై అసత్య ఆరోపణలు

## బండి సంజయ్‌పై పోలీసులకు బిఆర్ఎస్ ఫిర్యాదు

**హైదరాబాద్,మార్చి24( సమయజ్యోతి):** బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణమాజీ సీఎం కేసీఆర్ దొంగ నోట్లు ముద్రించి ఎన్నికల్లో పంచాడంటూ కేంద్రం మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై బిఆర్ఎస్ మండిపడింది. ఈ మూరకు బండి సంజయ్‌పై కేసు నమోదు చేయాలని బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రావణ్‌తో పాటు పలువురు నేతలు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సోమవారం బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌కు వచ్చిన బీఆర్ఎస్ నాయకులు దాసోజు శ్రవణ్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, కిషోర్ గౌడ్, మన్నె గోవర్ధన్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ.. కేంద్ర మంత్రిగా బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న బండి సంజయ్ తెలంగాణ ఉద్యమ సారథి కేసీఆర్‌ను ఉద్దేశించి బీదర్‌లో దొంగ నోట్లు ప్రింటింగ్ చేసే మిషన్ ఉందంటూ చేసిన ఆరోపణలు ప్రజల మధ్య వైషమ్యాలు పెంచేలా ఉన్నాయన్నారు. బండి సంజయ్ వ్యాఖ్యలపై వెంటనే క్రిమినల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాలని కోరారు. తాను కేంద్రమంత్రి అనే విషయం మర్చిపోయి ఎలాంటి అవగాహన లేకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్న బండి సంజయ్ తీరు సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు డా. కుర్వ విజయ్ కుమార్, అశ్విన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# కోర్టుకెక్కిన గ్రూప్-1 అభ్యర్థులు

## మూల్యాంకనంలో నాణ్యత లేదని పిటిషన్

## పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు హైకోర్టు నోటీసులు

**హైదరాబాద్,మార్చి 24( సమయజ్యోతి):** గ్రూప్-1 అభ్యర్థులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష పేపర్లను రీవాల్యుయేషన్ జరిపించాలంటూ హైకోర్టులో అభ్యర్థులు పిటిషన్ వేశారు. మూల్యాంకనం లోపభూయిష్టంగా జరిగిందని పిటిషనర్లు తెలిపారు. 18 రకాల సబ్జక్టులుంటే 12 సబ్జక్టుల నిపుణులతోనే దిద్దించారన్నారు. 3 భాషల్లో పరీక్ష జరిగినా తగిన నిపుణులతో దిద్దించలేదని వెల్లడించారు. ఒకే మాధ్యమంలో నిపుణులైన వారితో రెండు భాషల పేపర్లు దిద్దించచారని.. దీంతో మూల్యాంకణంలో నాణ్యత కొరవడిందన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో 563 పోస్టుల భర్తీకి గాను.. గత ఏడాది అక్టోబరు 21 నుంచి 27 వరకు గ్రూప్-1 పరీక్షలు జరిగాయి. ఈ మెయిన్స్‌కు 21,093 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ క్రమంలో తెలుగు మీడియం అభ్యర్థులకు అన్యాయం జరిగిందని పిటిషనర్లు తెలిపారు. పిటిషనర్ల వాదనలు విన్న హైకోర్టు.. టీ-జీపీఎస్సీకి నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లో కౌంటర్ వేయాలని టీజీపీఎస్సీని హైకోర్టు ఆదేశించింది. గ్రూప్-1 మెయిన్స్‌పై తదుపరి విచారణను హైకోర్టు ధర్మాసనం నాలుగు వారాలకు వాయిదా వేసింది. ఈనెలలోనే గ్రూప్-1 మెయిన్స్ ఫలితాలతో పాటు- గ్రూప్-2, గ్రూప్-3 ఫలితాలను కూడా టీజీపీఎస్సీ విడుదల చేసిన విషయం తెలిసిందే. మార్చి 10, 11 తేదీల్లో గ్రూప్ 1 మెయిన్స్, గ్రూప్-2 రాత పరీక్షల మార్కులు విడుదలయ్యాయి. అలాగే మార్చి 14న గ్రూప్-3 ఫలితాలను కూడా విడుదల చేసింది. అలాగే గతేడాది డిసెంబర్ 15, 16 తేదీల్లో 783 గ్రూప్-2 పోస్టుల భర్తీకి పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షకు మొత్తం 2.36 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఇక 1,365 గ్రూప్-3 సర్వీస్‌ల పోస్టుల భర్తీ కోసం రాత పరీక్షలు నిర్వహించింది. గత ఏడాది నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్-3 రాత పరీక్షలు జరిగాయి. ఈనెల 14న గ్రూప్-3 ఫలితాలను టీ-జీపీఎస్సీ విడుదల చేసింది.

# క్యాన్సర్ విజృంభణపై ప్రభుత్వం అప్రమత్తం

## స్క్రీనింగి టెస్టులు నిర్వహించాలని ఆదేశం

## తాజాపరిస్తితులపై మంత్రి సత్యకుమార్ సమీక్ష

**అమరావతి,మార్చి24( సమయజ్యోతి):** గతకొద్ది రోజులుగా ఆంధ్రప్రదేశ్ లోని బలభద్రపురం గ్రామం హాట్ టాపిక్ గా మారింది. పదుల సంఖ్యలో అక్కడి ప్రజలు క్యాన్సర్ భారిన పడడంతో తీవ్రకలకలం రేగింది. అప్రమత్తమైన ఏపీ ప్రభుత్వం ఇంటింటి సర్వే చేస్తూ వైద్య సేవలను యుద్ధప్రాతిపదికన ప్రారంభించింది. తాజాగా వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ కీలక విషయాలు వెల్లడించారు. రాష్ట్రంలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు కొంత కాలంగా జరుతున్నాయన్నారు. ఇప్పటికే నాలుగు లక్షల మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించామని తెలిపారు.అనపర్తి ఎమ్మెల్యే బలభద్రపురం క్యాన్సర్ బాధితులకు సంబంధించి ప్రస్తావించారు. 30కి పైగా టీంలను బలభద్రపురం పంపడం జరిగిందని అన్నారు. గత మూడేళ్ళలో బలభద్రపురంలో క్యాన్సర్ కారణంగా 19 మంది మరణించారు.

# నేటినుంచి రెండురోజులు కలెక్టర్ల సదస్సు

## ప్రభుత్వం పథకాలు...వివిధ అంశాలపై చర్చ

## ప్రారంభ ఉపన్యాసం చేయనున్న సిఎం చంద్రబాబు

**అమరావతి,మార్చి24( సమయజ్యోతి):**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న పథకాలు, కార్యక్రమాలు ప్రజలకు చేరవేసేందుకు మరింత పకడ్బందీగా ముందుకు తీసుకుని వెళ్లాలని ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ క్రమంలో రెండురోజుల పాటు అమరావతిలో కలెక్టర్ల సదస్సు నిర్వహించనుంది. ప్రతి మూడు నెలలకు ఒకసారి కలెక్టర్ల సదస్సు నిర్వహించాలని ఏపీ ప్రభుత్వం భావించింది.. దీనిలో భాగంగా ఇప్పటికే కుటమి సర్కార్ అధికారంలోకి వచ్చాక రెండు సార్లు కలెక్టర్ల సదస్సు నిర్వహించిన ప్రభుత్వం.. రెండు రోజులు పాటు మరోసారి సదస్సు నిర్వహిస్తోంది.. వచ్చే ఏడాది నాటికి 15 శాతం వృద్ధి సాధనే లక్ష్యంగా మంగళ, బుధవారాల్లో రెండు రోజుల పాటుకలెక్టర్ల సదస్సు నిర్వహించనుంది. ఇందులో వివిధ పథకాల అమలు, శాంతిభద్రతలు, వేసవి తాగునీటి సమస్య మొదలు అనేక అంశాలను చర్చించనున్నారు. సచివాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఈ సదస్సు జరగనుంది.. గతానికి భిన్నంగా కలెక్టర్ల సదస్సు నిర్వహించడానికి ప్రభుత్వం నిర్ణయించింది. వచ్చే వేసవి కాలంలో తాగునీటి సమస్య, పశుగ్రాసం, పశు వులకు తాగునీటి లభ్యత, సీజనల్ వ్యాధుల నివారణ, ఉపాధి హామీ పథకం పనులు వంటి అంశాలు ప్రధానంగా చర్చకు రానున్నాయి. పి.ఫోర్ కార్యక్రమంపై ప్రత్యేక చర్చ జరగనుంది.. రాష్ట్రంలో రాబోయే ఆరు నెలల్లో తీసుకోవాల్సిన చర్యలు.. పాలనలో మార్పులు.. పీ 4 సంక్షేమ పథకాలు ప్రధాన అజెండాగా రెండు రోజుల పాటు- కలెక్టర్ల సమావేశం జరగనుంది. పీఎం సూర్య ఘర్ పేరుతో ప్రతి నియోజకవర్గంలో 10 వేల ఇళ్లపై రూఫ్ టాఫ్ లు ఏర్పాటు- చేయడంపై కూడా ప్రభుత్వం ఈ సదస్సులో ఫోకస్ పెట్టింది.. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు కార్యాచరణ పై నివేదికలు సిద్ధం అయ్యాయి.15 శాతం వృద్ధే లక్ష్యంగా రానున్న ఏడాది కాలానికి రాష్ట్రంలోని 26 జిల్లాల కార్యాచరణ ప్రణాళికలను రెండు రోజుల పాటు- అమరావతిలో జరిగే కలెక్టర్ల సమావేశంలో ఆవిష్కరించనున్నారు.. రెండు రోజుల ఈ సమావేశంలో మొదటి రోజు 9,రెండో రోజు 17 జిల్లాల కార్యాచరణ ప్రణాళికలు రూపొందిస్తారు.. ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రజెం-టె-షన్ ఇవ్వనున్నారు.. ప్రతి జిల్లాకు 20 నిమిషాలు కేటాయించారు.. ఇందులో 10 నిమిషాలు కార్యాచరణ ప్రెజెంటేషన్, ఐదు నిమిషాలు సమస్యల వివరణ, ఇంకో ఐదు నిమిషాలు వాటిపై చర్చించనున్నారు.. తమ జిల్లాల్లో వివిధ సమస్యలను కలెక్టర్లు ప్రభుత్వ దృష్టికి తీసుకురానున్నారు. మొదటి రోజు భూముల వ్యవహారాలు, భూ సర్వేపై సీపీఎల్ఏ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు.. ఇప్పటికే రాష్ట్రంలో గత 5ఏళ్ల అనేక అక్రమాలు జరిగాయని భావించిన ప్రభుత్వం.. భూ అక్రమాలు చోటు- చేసుకున్న జిల్లాలలో జిల్లా ఇంచార్జ్ మంత్రులు నుండి నివేదికలను గత సమావేశంలో కోరారు.. ఈ సమావేశంలో వాటిపైన చర్చిం చనున్నారు.. వీటితో పాటు- నగర వనాలు, పచ్చదనం, ఎకో



టూరిజంవంటి అంశాలపై అటవీ, పర్యావరణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు.. సంక్షేమ పథకాల అమలుపై ఆయా శాఖల కార్యదర్శుల ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు.. పీ4 కార్యక్రమంపై ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి వివరించనున్నారు..ఇక, వేసవి కాలంలో తాగునీటి సమస్య, పశుగ్రాసం, పశు వులకు తాగునీటి లభ్యత, సీజనల్ వ్యాధుల నివారణ, ఉపాధి హామీ పథకం పనులు వంటి అంశాలు ప్రధానంగా చర్చకు రానున్నాయి. మరోవైపు, సీఎం చంద్రబాబు కీలకంగా భావిస్తున్న పీఎం. సూర్య ఘర్ పథకం కింద ప్రతి నియోజకవర్గంలో పది వేల రూఫ్-టాప్ సోలార్ ప్యానళ్ల ఏర్పాటు- ప్రణాళిక పై ఇంధన శాఖను కూడా నిర్వహిస్తున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికే విజయానంద్ ప్రజెంటేషణ్ ఇవ్వనున్నారు. తన తొమ్మిది నెలల పరిపాలన తీరుతెన్నులపై ప్రజా భిప్రాయాన్ని ఈ సమావేశంలో ముఖ్యమంత్రి వివరించనున్నారు. రెండో రోజు సాయంత్రం 5 గంటల తరువాత గంట సేపు శాంతిభద్రతల పై చర్చించనున్నారు. సీఎం ముగింపు ఉపన్యాసం చేయనున్నారు.. రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో ప్రభుత్వం సీరియస్ గా దృష్టి పెడుతోంది.. గంజాయి.. మాదక ద్రవ్యాలు.. డ్రగ్స్ ఇలాంటి వాటి విషయంలో సీరియస్ యాక్షన్ ఉండాలని ఎస్పీలకి సీఎం దిశా నిర్దేశర చేయనున్నారు...

# రూ.5258.68 కోట్లతో టిటిడి వార్షిక బడ్జెట్

**ఇతరదేశాల్లోనూ శ్రీవారి ఆలయాల నిర్మాణం**

**ఇందుకోసం టిటిడి కొత్తగా ట్రస్ట్ ఏర్పాటు**

**టిటిడిలో అన్యమత ఉద్యోగుల తొలగింపు**

**టిటిడి పాలకమండలి సమావేశంలో పలు కీలక నిర్ణయాలు**

**తిరుమల,మార్చి24( సమయజ్యోతి):**

2025-26వ సంవత్సరం వార్షిక బడ్జెట్‌ను రూ.5258.68 కోట్లతో టిటిడి పాలకమండలి ఆమోదించింది. పాలకమండలిలో తీసుకున్న నిర్ణయాలనుటీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు మీడియాకు వెల్లడించారు. ముంతాజ్ హోటల్ నిర్మాణానికి వేరేచోట భూమి కేటాయించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని తెలిపారు. అలిపిరి వద్ద ఉన్న 35.24 ఎకరాలతో పాటు- 15ఎకరాల టూరిజం భూమిని టీటీడీ స్వాధీనం చేసుకొని.. ప్రత్యామ్నాయంగా 50ఎకరాల భూమిని మరో ప్రదేశంలో ప్రభుత్వానికి కేటాయిస్తామని బీఆర్ నాయుడు స్పష్టం చేశారు. మన దేశంలోనే కాక ఇతర దేశాల్లో కూడా శ్రీవారి ఆలయాలను నిర్మిస్తామని నాయుడు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సోమవారం చైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన సమావేశం అయింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. శ్రీవాణి ట్రస్టుతో పాటు నూతనంగా ఏర్పాటు చేయబోయే మరో ట్రస్టు ద్వారా వచ్చే విరాళాలతో ఈ ఆలయాలను నిర్మిస్తామని అన్నారు. శ్రీవారి ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా ప్రత్యేకంగా కమిటీని నియమిస్తున్నామని చెప్పారు. శ్రీవారి ఆస్తులకు సంబంధించి న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. టీటీడీలో అన్యమత ఉద్యోగస్తులను తొలగిస్తామని ప్రకటించారు. దేశంలోని అన్ని రాష్ట్రాలరాజధానుల్లో శ్రీవారి ఆలయాలు నిర్మిస్తామని, ఇందుకు ఇప్పటికే పలువురు సీఎంలు ఆలయ నిర్మాణాలకు ఆమోదం తెలిపారని గుర్తుచేశారు. ఏపీలో పలు చోట్ల నిలిచిపోయిన దేవాలయాలను పునర్ నిర్మించాలని ఈ సమావేశంలో నిర్ణయించామని నాయుడు వెల్లడించారు. పోటు కార్మికులకు జీఎస్టీ భారం లేకుండా జీతం రూ.43 వేలు చెల్లించేలా నిర్ణయం తీసుకున్నామని అన్నారు. సైన్స్ సిటీకి కేటాయించిన 20 ఏకరాల స్థలాలను రద్దు చేశామన్నారు. ఉద్యోగులకు మూడు నెలలకు ఒక్కసారి సుపథం ద్వారా దర్శనం కల్పిస్తామని ప్రకటించారు. లైసెన్స్ లేని హ్యాకర్ల నిర్మూలనకు రెవెన్యూ, విజిలెన్స్ శాఖ



ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఉద్యోగుల నేమ్ బ్యాడ్జ్‌లు ఏర్పాటుపై అధ్యయనం చేశామని తెలిపారు. వీఐపీ బ్రేక్ దర్శనాలు గతంలో మాదిరిగానే ఉదయం 6 గంటలకు ప్రారంభించాలని సూచించామని చెప్పారు. తిరుపతి గంగమ్మ, తలకోన, కర్నూల్ జిల్లాలో బుగ్గ, అనకాపల్లిలోని ఉపమాక, ధర్మవరం, తెలంగాణలోని కొడంగల్, సికింద్రాబాద్, కరీంనగర్‌లలో నూతనంగా ఆలయాలు నిర్మిస్తున్నామని ప్రకటించారు. 180 మంది కాంట్రాక్టు లెక్చరర్‌లకు జీత భత్యాల పెంపుపై కమిటీ వేశామని చెప్పారు. వికలాంగులు, వృద్ధులకు అఫ్‌లైన్‌లో టికెట్స్ జారీపై కమిటీ వేశామని అన్నారు. పాత ఆగమ సలహా మండలిని రద్దు చేశామని.. త్వరలోనే నూతన కమిటీని నియమిస్తామని స్పష్టం చేశారు. శ్రీనివాసం స్పోర్ట్స్ కాంప్లెక్స్ అభివృద్ధికి కోటి రూపాయలు నిధులు మంజూరు చేశామని అన్నారు. గూగుల్ సంస్థ ద్వారా తిరుమల కార్యకలాపాల్లో అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగిస్తున్నట్లు బీఆర్ నాయుడు పేర్కొన్నారు.సమావేశంలో ఇవో, జెఇవో తదితరులతో పాటు పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 6 నుండి కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలు

## బుక్‌లెట్‌ను విడుదల చేసిన టిటిడి చైర్మన్

**తిరుమల,మార్చి24( సమయజ్యోతి):**

ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల బుక్‌లెట్‌ను టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడు ఆవిష్కరించారు. తిరుమల అన్నమయ్య భవనంలో సోమవారం బోర్డు సమావేశం అనంతరం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ఏప్రిల్ 6 నుండి 14వ తేదీ వరకు శ్రీ కోదండరాముని బ్రహ్మోత్సవాలు వైభవంగా జరగనున్నాయని తెలిపారు. ఏప్రిల్ 5వ తేదీన అంకురార్పణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. ఇందులో భాగంగా ఏప్రిల్ 9న హనుమంత వాహనం, ఏప్రిల్ 10న గరుడవాహనం, ఏప్రిల్ 11న సాయంత్రం 6.30 నుండి రాత్రి 8.30 గంటల వరకు శ్రీ సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించనున్నట్లు- తెలిపారు. ఇందుకోసం టీ-టీ-డీ విస్తృత ఏర్పాట్లు- చేస్తున్నట్లు- చెప్పారు. అదేవిధంగా ఏప్రిల్ 12న రథోత్సవం, ఏప్రిల్ 14న చక్రస్నానంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జెఈవో వీరబ్రహ్మం, బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

# అమెరికాలో తెలుగు యువకుడి దారుణం

## ఉద్యోగం పోవడంతో యువకుడి ఆత్మహత్య

**విజయవాడ,మార్చి24( సమయజ్యోతి):**

ఆమెరికాలో ఉంటూ ఉద్యోగం పోయిందనే బాధతో, ఆర్థిక ఇబ్బందులతో ఓ తెలుగు యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అతని మృతదేహాన్ని స్వదేశంకు తీసుకువచ్చేందుకు విరాళాలు కావాలని అతని సోదరుడు పెట్టిన పోస్టుతో ఈ విషయం బయటకు వచ్చింది. కృష్ణ జిల్లా గుడివాడ రూరల్ దొండపాడుకు చెందిన అభిషేక్ కొల్లి, అతని సొందరుడు అరవింద్‌తో కలిసి పదేళ్ల క్రితం అమెరికా వెళ్లి అక్కడ ఉద్యోగం చేస్తున్నారు. ఏడాది కిందట అతనికి వివాహం జరిగింది. భార్యతో కలిసి అరిజోనా రాష్ట్రం ఫీనిక్స్‌లో ఉంటున్నాడు. అయితే ఇటీవల కాలంలో అభిషేక్ ఉద్యోగం పోయింది. దీంతో ఆర్థిక ఇబ్బందులు వచ్చాయి. ఆ ఇబ్బందులు తట్టుకోలేక.. డిప్రెషన్‌లోకి వెళ్లిన అతను శనివారం ఇంటి నుంచి వెళ్లి మళ్లీ తిరిగి రాలేదు. దీంతో అభిషేక్ భార్య ఆందోళన చెంది.. చుట్టుపక్కల వాళ్లకు సమాచారం ఇచ్చింది. దీంతో అంతా కలిసి గాలించారు. ఈ క్రమంలో పోలీసులు ఫిర్యాదు చేయడంతో వాళ్లు, వాలంటీర్లతో చుట్టుపక్కల అంతా గాలించారు. చివరకు అభిషేక్ మరణాన్ని అతని సోదరుడు అరవింద్ ధృవీకరించాడు. తన సోదరుడు అభిషేక్ మృతదేహాన్ని ఇండియా తీసుకుపోయేందుకు అరవింద్ గో ఫండ్ మీలో విరాళాలు సేకరిస్తున్నాడు.

# తప్పుడు బెయిల్‌పై విచారించిన కోర్టు

**అమరావతి, మార్చి24( సమయజ్యోతి):**

బోరుగడ్డ అనిల్‌పై సోమవారం అనుబంధ పిటిషన్‌పై కోర్టులో విచారణ జరిగింది. కోర్టు నిర్దేశించిన సమయంలోపు జైలు అధికారుల ముందు ఎందుకు హాజరుకాలేదో వివరణ ఇవ్వాలని బోరుగడ్డను హైకోర్టు ఆదేశించారు. అలాగే తప్పుడు ధృవపత్రం సమర్పించి మధ్యంతర బెయిల్ పొందిన వైనంపై విచారణ నివేదికలను సీల్డ్ కవర్లో కోర్టు ముందు ఉంచాలని పోలీసులకు న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను ఏపీ హైకోర్టు వారం రోజులకు వాయిదా వేసింది. తన తల్లి ఆరోగ్య సమస్యలతో చెన్నై ఆస్పత్రిలో ఉన్నారని.. తనకు బెయిల్ ఇవ్వాలంటూ గతంలో హైకోర్టులో బోరుగడ్డ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీంతో కోర్టు బోరుగడ్డకు మధ్యంతర బెయిల్ ఇచ్చింది. అయితే ఈ పిటిషన్ దాఖలు చేసిన సమయంలో గుంటూరుకు చెందిన ఓ డాక్టర్ ఇచ్చిన రిపోర్టును కోర్టుకు సమర్పించారు బోరుగడ్డ. తరువాత ఆ సర్టిఫికెట్‌పై పోలీసులు విచారణ చేయగా, అది ఫేక్ డాక్యుమెంట్‌గా తేలింది. దీంతో బోరుగడ్డ వెంటనే లొంగిపోవాలని, జైలు వద్దకు రావాలని పోలీసులు చెప్పగా అతడు ఆలస్యంగా అక్కడకు చేరుకున్నారు. దీనిపై పోలీసులు ప్రశ్నించగా.. వేర్వేరు కారణాలు చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో బోరుగడ్డపై కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకోవాలని పోలీసులు పిటిషన్ దాఖలు చేయగా. అనుబంధ పిటిషన్‌పై ఈరోజు న్యాయస్థానం విచారించింది. నిర్దేశించిన సమయంలోపు ఎందుకు హాజరుకాలేదో వివరణ ఇవ్వాలని అటు బోరుగడ్డ అనిల్‌కు ఆదేశం ఇవ్వడంతో పాటు.. తప్పుడు ధృవపత్రాలు సమర్పించి మధ్యంతర బెయిల్ పొందిన వైనంపై కూడా పూర్తి స్థాయి నివేదికను సీల్డ్ కవర్‌లో అందించాలని పోలీసులను కోర్టు ఆదేశించింది.

# ఏపీ ఉద్యోగులకు శుభవార్త

**అమరావతి, మార్చి24( సమయజ్యోతి):**

ఏపీ కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు తీపి కబురు అందించింది. ఉద్యోగుల బకాయిలను వారి ఖాతాల్లో జమ చేస్తున్నట్టు ప్రభుత్వం విడుదల చేసింది. మొత్తం రూ. 6,200 కోట్లు విడుదల చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నిధులు విడుదల అవుతున్నాయి. నేరుగా ఉద్యోగుల ఖాతాల్లో నిధులు జమ అవుతున్నాయి మంగళవారం లేదా బుధవారం సాయంత్రానికి పూర్తి స్థాయిలో నిధులు విడుదల అవుతాయని ఆర్థిక శాఖ అధికారులు చెబుతున్నారు. బకాయిలు జమ అవుతున్నాయని ఏపీ ఎన్జీవో అసోసియేషన్ నేతలు ఈ మేరకు ధృవీకరించారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిల విడుదలకు సీఎం నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు సుమారు రూ. 6,200 కోట్లు చెల్లించాలని సీఎం నిర్ణయించారు. ఈ మేరకు ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించారు. సీపీఎస్, జీపీఎఫ్, ఏపీజీఏఐ కింద ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖ రూ.6,200 కోట్లు విడుదల చేసింది. కాగా జనవరిలోనూ రూ.1,033 కోట్ల బకాయిలను ప్రభుత్వ ఉద్యోగులకు ఏపీ ప్రభుత్వం చెల్లించిన సంగతి తెలిసిందే. కాగా దీనిపై ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనర్ల పెండింగ్ బకాయిలకు సంబంధించి నిధులు విడుదల చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలివ్వడంపై ఏపీ జేఏసీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగ సంఘాల నాయకులు ముఖ్యమంత్రి నిర్ణయాన్ని స్వాగతిస్తూ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.

# స్వార్థం కోసమే నా తప్పుడు ఆరోపణలు : ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు

**అమరావతి, మార్చి24( సమయజ్యోతి):**

మాజీ మంత్రి విడదల రజిని చేసిన వ్యాఖ్యలపై టీడీపీ ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు స్పందించారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ తమ ఇంట్లోనూ మహిళలు ఉన్నారని, మావాళ్ళకు ఒక న్యాయం, బయటివారికి ఒక న్యాయం ఉండదని అన్నారు. ఫోన్ డేటా, భూముల విషయాలపై ఆరోపణలు చేశారని, 40 ఏళ్లుగా విజ్ఞాన్ విద్యాసంస్థలు నడుపుతున్నామని, ఆంధ్రప్రదేశ్‌లో ఏ ఒక్క ప్రాంతంలో తమకు భూమి కావాలని ప్రభుత్వాన్ని అడగలేదన్నారు. అమరావతిలో అనేక విద్యాసంస్థలు భూమికోసం దరఖాస్తు చేసుకున్నాయని, తమ వైపు నుంచి ఇప్పటి వరకు ఎలాంటి దరఖాస్తు చేయలేదని శ్రీకృష్ణదేవరాయలు స్పష్టం చేశారు. 2009లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు వేలం వేస్తే మిగతా వారితో పాటు పాల్గొని అధిక ధర చెల్లించి భూమిని పొందామని తెలిపారు. ఇదంతా రజినీతో ఎవరు మాట్లాడించారో తనకు బాగా తెలుసునని అన్నారు. ఒకరిని విమర్శించే ముందు వివరాలు తెలుసుకోవాలని నిజాలు తెలుసుకోకుండా మాట్లాడితే నవ్వులపాలవుతారని అన్నారు. విడదల రజిని మాదిరిగా అబద్ధాలు చెప్పలేనన్నారు. రజినీ తన స్వార్థం కోసం అధికారులను బెదిరించి డబ్బులు లాక్కున్నారని ఆమెపై ఫిర్యాదులు ఉన్నాయన్నారు. పోతారం భాషా, ఎంపీపీ శంకర్ రావు, ముత్తా వాసు, గోల్డ్ శ్రీను, మున్నంగి, అబ్బాస్ ఖాన్, నాగయ్య, ఇలా చాలా మంది దగ్గర రజనీ డబ్బులు తీసుకుని తిరిగి ఇవ్వలేదన్నారు. పది రోజుల క్రితం ఒక మధ్యవర్తిని తన దగ్గరికి పంపించి ఈ కేసును ఆపమని రాయబారం నడిపిన మాట నిజం కాదా అని ప్రశ్నించారు. ఆ స్టోన్ క్రషర్స్‌కు డబ్బులు తిరిగి ఇచ్చేస్తానని చెప్పిన మాట నిజం కాదా.. తప్పులు చేసి, ఇప్పుడు రెడ్ బుక్ రాజ్యాంగం అంటే ఎలా అని ప్రశ్నించారు.

# తానా సదస్సుకు సిఎం రేవంత్‌కు ఆహ్వానం

**హైదరాబాద్,మార్చి24( సమయజ్యోతి):**

ఉత్తర అమెరికా తెలుగు సంఘం తానా కాన్ఫరెన్స్ అమెరికాలో జూలై 3 నుంచి 5 వరకు జరగనున్నది. ఇందుకోసం ప్రముఖులను ఆహ్వానిస్తున్నారు. ఈ మేరకు సిఎం రేవంత్‌ను కూడా తానా ప్రతినిధులు ఆహ్వానించారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి 24 వ తానా సదస్సుకు ఆహ్వానించారు.

# స్థానిక సంస్థ ఎమ్మెల్సీ ఉన్నిక షెడ్యూల్ విడుదల

**హైదరాబాద్,మార్చి24( సమయజ్యోతి):**

హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు షెడ్యూల్ విడుదలైంది. ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్ పదవీ కాలం మే 1తో ముగియనున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. మార్చి 28న నోటిఫికేషన్ విడుదలకానుంది. ఏప్రిల్ 4 వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. అదే నెల 7న నామినేషన్లను పరిశీలించనున్నారు. నామినేషన్ల ఉపసంహరణకు ఏప్రిల్ 9 వరకు గడువు ఉంటుంది. అదే నెల 23న పోలింగ్ నిర్వహించనున్నారు. 25న ఫలితాలు ప్రకటిస్తారు.

# అక్రిడేషన్లు మరో 3నెలలు పొడిగింపు

**హైదరాబాద్,మార్చి24( సమయజ్యోతి):**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువును మరో మూడు నెలల పాటు పొడిగించారు. ఈ మేరకు సమాచారశ్శాఖ కమిషనర్ హరీశ్ ఉత్తర్వులు జారీ చేశారు. మార్చి 30వ తేదీతో ముగియనున్న అక్రిడేషన్ కార్డుల కాల పరిమితిని జూన్ 30వ తేదీ వరకు పొడిగించారు. అక్రిడేషన్ కార్డుల గడువును పొడిగించడం ఇది నాలుగోసారి. ఇప్పటికే అక్రిడేషన్ల పరిమితి, విధివిధానాలపై ప్రెస్ అకాడమీ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి ఓ నివేదిక సమర్పించారు.



## మన అవార్డులను లాగేసుకుంటున్నారు : దీపికా పదుకొణె

మన దేశంలో ఎంతోమంది ప్రతిభ ఉన్న నటీనటులున్నారనీ, అయితే చాలాసార్లు మనకు రావలసిన అవార్డులను లాగేసుకున్నారని దీపికా పదుకొణె కామెంట్స్ చేశారు. ఈ మేరకు ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ వీడియో షేర్ చేశారు. అందులో ఆస్కార్ గురించి తన వ్యక్తిగత అభిప్రాయాన్ని పంచుకున్నారు. "భారతదేశం సినీ చరిత్రలో ఎన్నో గొప్ప కథలు తెరకెక్కాయి. కానీ ఆ సినిమాలకు, ఆ కథలకు, నటీనటుల ప్రతిభకు ఏమాత్రం గుర్తింపు రాలేదు. 'చాలాసార్లు మనకు రావాల్సిన ఆస్కార్‌లను లాగేసుకున్నారు. 'ఆర్‌ఆర్‌ఆర్'లోని పాటకు ఆస్కార్ ప్రకటించినప్పుడు నేను ప్రేక్షకుల్లో కూర్చొని ఉన్నాను. ఆ సమయంలో ఎంతో భావోద్వేగానికి గురయ్యాను. నిజానికి ఆ సినిమాతో నాకు ఎలాంటి సంబంధం లేదు. నేను ఆ సినిమాలో భాగం కూడా కాదు. కేవలం ఒక భారతీయురాలిగా ఇది మన సినిమా అని ఆ క్షణంలో వ్యక్తిగతంగా ఎంతో ఆనందం కలిగింది. ఆ క్షణాలను ఎప్పటికీ మర్చిపోలేను. 'ది బ్రూటలిస్ట్' చిత్రానికి గాను ఈ ఏడాది అడ్రియన్ బ్రాడీ ఉత్తమ నటుడిగా ఆస్కార్ గెలిచినందుకు నేను సంతోషించాను" అని అన్నారు. 2023 ఆస్కార్ వేడుకలో 'ఆర్‌ఆర్‌ఆర్' చిత్రంలోని నాటునాటుని పాటనుఉ దీపిక ప్రేక్షకులకు పరిచయం చేశారు. 'డు యూ నో నాటు?' తెలియకపోతే ఇప్పుడు తెలుసుకుంటారు. 'ఆర్‌ఆర్‌ఆర్' చిత్రం నుంచి 'నాటు నాటు' ఇదే..' అంటూ దీపిక ఈ పాటను పరిచయం చేయడం విశేషం.

## మీడియాపై దియా చక్రవర్తి ఆగ్రహం


### రియాకు మీడియా క్షమాపణలు చెప్పాలని డిమాండ్

బాలీవుడ్ నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ మరణం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ కేసులో బాలీవుడ్ నటి రియా చక్రవర్తి తీవ్ర ఆరోపణలు ఎదుర్కొన్నారు. సుశాంత్ మరణం వెనుక రియా, ఆమె కుటుంబ సభ్యుల పాత్ర ఉందని మీడియాలో సైతం వరుస కథనాలు వచ్చాయి. అయితే, తాజాగా ఈ కేసులో రియా ప్రమేయం లేదని సీబీఐ తేల్చింది. ఈ మేరకు రియా చక్రవర్తి, ఆమె కుటుంబానికి క్లీన్ చిట్ ఇచ్చింది. తీర్పు అనంతరం రియా చక్రవర్తికి సోషల్ మీడియాలో మద్దతు లభిస్తోంది. పలువురు నెటిజన్లు, ప్రముఖులు రియాకు క్షమాపణలు చెప్పాలంటూ డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో నటి దియా మీర్జా సైతం మీడియాపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సుశాంత్ సింగ్ అనుమానాస్పద మరణంపై అప్పట్లో రియా చక్రవర్తిని దోషిగా చూసే ప్రయత్నం జరిగిందన్నారు. రియా, ఆమె కుటుంబ సభ్యుల పాత్ర ఉందనే కోణంలో మీడియా సైతం వరుస కథనాలు ప్రచురించిందని మండిపడ్డారు. ఆ ప్రచారంతో రియా కుటుంబం అవమానాల పాలైందన్నారు. అయితే, రాజ్‌పుత్ మరణం వెను కెలాంటి కుట్ర లేదని సీబీఐ తేల్చిందని గుర్తు చేశారు. అప్పట్లో ఆమెను నిందితురాలిగా చూపించే ప్రయత్నం చేసినందుకు రియా, ఆమె కుటుంబానికి మీడియా క్షమాపణలు చెప్పాలని దియా మీర్జా డిమాండ్ చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టారు. మీడియా కథనాలే కాక, కొన్ని రాజకీయ ప్రయోజనాలు కూడా రియాను బలికొన్నాయని విమర్శించారు. సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ ఊహించని విధంగా ముంబైలోని తన నివాసంలో ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. 14 జూన్ 2020న బాంద్రాలోని తన ఇంట్లో చనిపోయాడు. అయితే మొదట్లో ఈ కేసు ఆత్మహత్యగా భావించి, ఆ తరువాత వచ్చిన ఆరోపణలతో దీనిపై ప్రభుత్వం కూడా సీబీఐతో దర్యాప్తు చేయించింది. ముంబైలోని తన నివాసంలో మృతి చెందిన కేసులో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) కోర్టుకు క్లోజర్ నివేదిక సమర్పించడంతో వారు ఫైనల్‌గా దీనిని ఆత్మహత్య అని తేల్చారు. ఆత్మహత్యకు ప్రేరేపించడం, దొంగతనం వంటి ఆరోపణలపై ఈ కేసు దర్యాప్తు సాగించారు. కేంద్ర ప్రభుత్వం సీబీఐ దర్యాప్తుకి ఆమోదం తెలపడంతో సుప్రీంకోర్టు కూడా ఈ కేసును సిబిఐతో దర్యాప్తు చేయాలని 19 ఆగస్టు 2020న ఆదేశించింది.



## ఆమె అందానికి హద్దులు లేవు

అందాల ముద్దుగుమ్మ బాలీవుడ్ నటి దిశా పటానీ గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. లోఫర్ సినిమాతో తెలుగు వెండితెరకు పరిచయం అయ్యింది ఈ చిన్నది.ఈ మూవీ తర్వాత ఈ ముద్దుగుమ్మకు అంతగా అవకాశాలు రాలేదు. కానీ బాలీవుడ్‌లో మాత్రం ఈ బ్యూటీ వరస సినమాలతో మంచి ఫేమ్ సంపాదించుకుంది. గ్లామర్ పాత్రలతో కుర్రకారును మాయ చేస్తుంది. అయితే తాజాగా ఈ అమ్మడు తన ఇన్ స్టాలో పలు ఫోటోలు పోస్టు చేసింది. అందులో ఐపీఎల్ ఓపెనింగ్ అంటూ షేర్ చేసిన ఈ ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. దిశా తాజాగా ఐపీఎల్ 2025 ఓపెనింగ్ సెరోమణిలో కనిపించి అందరినీ ఆకట్టుకుంది. క్రిస్టల్స్‌తో తయారు చేయించిన డ్రెస్‌లో తన అందాలను ఆరబోతస్తూ, డ్యాన్స్ పుర్ఫామెన్స్‌తో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతుండటంతో, దిశా పటాని అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. బ్యూటిఫుల్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు ఈ అమ్మడు అభిమానులు.



## లుక్స్‌పై కాకుండా.. పనితనంపై దృష్టిపెట్టండి..

### మిల్కీబ్యుటీ కామెంట్‌పై తమన్నా రియాక్షన్

తమన్నా తెలుగులో దాదాపు స్టార్ హీరోలందరి సరసన సినిమాలు చేసింది. శ్రీ సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన ఈ చిన్నది.. హ్యాపీడేస్ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ సినిమా తర్వాత తెలుగులో బిజీగా మారిపోయింది. ఇటీవల స్పెషల్ సాంగ్స్ లోనూ నటిస్తూ ఆకట్టుకుంటుందో. రీసెంట్ గా విడుదలైన 'స్త్రీ 2' చిత్రంలో స్పెషల్ సాంగ్ చేసింది. ఈ అమ్మడు విజయ్ వర్మతో డేటింగ్ చేస్తోంది. అయితే గతంలో తమన్నా తనను మిల్కీ బ్యూటీ అనే ట్యాగ్ తో పిలవొద్దు అని చెప్పింది. తనకు మిల్కీ బ్యూటీ అనే ట్యాగ్ ఇవ్వొద్దు అని తెలిపింది. తాజాగా మరోసారి మిల్కీ బ్యూటీ ట్యాగ్ గురించి ప్రస్తావించింది. తమన్నా భాటియాను "మిల్కీ బ్యూటీ" అని పిలవడం గురించి ఆమె ఇటీవల ఒక ఇంటర్వ్యూలో తన అభిప్రాయాన్ని వెల్లడించింది. ఓదెల 2' సినిమా ప్రమోషన్ సందర్భంగా తమన్నాను ఓ రిపోర్టర్ ఇలా అడిగారు: "ఒక మిల్కీ బ్యూటీలో శివశక్తి ని చూడాలని ఎలా అనిపించింది.?" దీనికి తమన్నా స్పందిస్తూ, తనను "మిల్కీ బ్యూటీ" అని పిలవడం తనకు సమస్య కాదని, అయితే తన పాత్రల ద్వారా తన సామర్థ్యాన్ని చూపించడంపైనే ఎక్కువ దృష్టి పెడతానని చెప్పింది. ఆమె మాటల్లో, "నన్ను మిల్కీ బ్యూటీ అని పిలవడం గురించి నాకు ఎలాంటి అభ్యంతరం లేదు. కానీ నేను ఈ సినిమాలో శివశక్తి పాత్రను పోషిస్తున్నాను, ఇది ఒక ఆధ్యాత్మిక శక్తితో కూడిన పాత్ర. నా పాత్రల ద్వారా నా నటనా సామర్థ్యాన్ని, వైవిధ్యాన్ని చూపించడమే నా లక్ష్యం." అని తెలిపింది. ఆమె తన లుక్స్‌పై కాకుండా తన పనితనంపై దృష్టి పెట్టాలని కోరుకుంటున్నట్లు స్పష్టం చేసింది తమన్నా.

## కుర్రాళ్ల మతిపోగుడుతున్న బాంధవి శ్రీధర్



బాంధవి శ్రీధర్ .. ఈ ముద్దుగుమ్మ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ఈ చిన్నది 2022లో విడు దలైన "మసూద" అనే తెలుగు సినిమాలో నటించి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ఈ చిత్రంలో ఆమె దెయ్యం పట్టిన అమ్మాయి పాత్రలో నటించి, తన నటనా ప్రతిభతో అందరినీ ఆకట్టుకుంది. ఈ సినిమా బాంధవి శ్రీధర్ మంచి గుర్తింపును తెచ్చిపెట్టింది. దాంతో ఆఫర్స్ కూడా క్యూ కట్టాయి. బాంధవి శ్రీధర్ హీరోయిన్‌గా అడుగుపెట్టడానికి ముందు చైల్డ్ ఆర్టిస్ట్‌గా కూడా పనిచేసింది. ఆమె "మిస్టర్ పర్ఫెక్ట్", "రభస", "మొగుడు", "రామయ్య వస్తావయ్య", "మజ్ను" వంటి తెలుగు సినిమాల్లో చిన్న పాత్రల్లో కని పించింది. అయితే, "మసూద" సినిమాతోనే ఆమెకు హీరోయిన్‌గా పెద్ద బ్రేక్ లభించింది. అంతేకాకుండా, బాంధవి శ్రీధర్ అందాల పోటీల్లో కూడా విజయం సాధించింది. ఆమె 2019లో "మిస్ ఇండియా రన్నరప్"గా నిలిచింది, అలాగే "మిస్ ఇండియా ఫ్యాషన్ ఐకాన్ 2019" మరియు "మిస్ ఇండియా మిస్ ఆంధ్రప్రదేశ్ 2019" టైటిల్స్‌ను గెలుచుకుంది.



EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685